సూర్య 18 వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 15 అక్టోబర్ 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 353
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, ఆశ్వయుజ మాసం బహుళ పక్షం నవమి మ.2.40 వరకు, పుష్యమి సా.4.47 వరకు, వర్జ్యం తె.5.26 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.31 నుంచి 12.20 వరకు

## నాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్

# నేడు విశాఖకు గూగుల్



ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతోందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గతంలో హైదరాబాద్లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని, ప్రస్తుతం విశాఖను కూడా ఐటీ హబ్గా తీర్చిదిద్దబోతున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఢిల్లీలో ఆ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం సందర్భంగా 'భారత్ ఏఐ శక్తి' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు.






- విశాఖలో డేటాసెంటర్ గూగుల్‌తో ఏపీ చారిత్రక ఒప్పందం
- టెక్ ప్రపంచంలో ఏపీకి ఇదో చరిత్రాత్మక రోజు
- విశాఖను కూడా ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు మరో ముందడుగు
- న్యూఢిల్లీలో భారత్ ఏఐ శక్తి కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- భారతదేశంలో మేం నిర్మించే అతి పెద్ద ఏఐ కేంద్రం ఇదే గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈవో థామస్ కురియన్

వివరాలు-3లో

## వరుసగా రెండో రోజూ నష్టాల్లో మార్కెట్లు




- సెన్సెక్స్ 360 పాయింట్లు నిఫ్టీ 104 పాయింట్లు నష్టం
- సెన్సెక్స్ 360 పాయింట్ల మేర తగ్గగా.. నిఫ్టీ 104 పాయింట్లు
- చివరకు 368.07 పాయింట్లు తగ్గి 81,958.98 వద్ద స్థిరపడింది

వివరాలు-5లో

## ప్రచార ప్రకటనలపై జర జాగ్రత్త

- బిహార్ ఎన్నికల వేళ ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు
- సోషల్ మీడియాతో సహా ఎలక్ట్రానిక్ లేదా డిజిటల్ ప్లాట్‌ఫామ్ లపైనా నిఘా
- రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతులు తప్పనిసరి
- నిబంధనలు ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు

వివరాలు-6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కాకినాడ సెజ్ అవార్డు భూములు మళ్లీ రైతులకే



కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) పరిధిలోని భూములను తిరిగి రైతులకు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిలబెట్టుకున్నారు.

- రిజిస్ట్రేషన్ రుసుములు, స్టాంప్ డ్యూటీ మినహాయింపు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీకి కార్యరూపం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ప్రత్యేకంగా చర్చించిన పవన్ కళ్యాణ్

2లో

## ఎస్సీ వర్గీకరణతో

# సామాజిక న్యాయం



వివరాలు-2లో

- అన్ని వర్గాలకు సముచితంగా విద్యావకాశాలు
- వర్గీకరణ ఫలితాలు కండ్లముందు కనిపిస్తున్నాయి
- విద్యాశాఖ అధికారుల సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహా
- డ్రాప్ అవుట్స్ అవకుండా చర్యలు తీసుకోవాలని సూచించిన మంత్రి
- ప్యాకల్టీ సీనియర్లతో మెంటార్‌షిప్ ప్రోగ్రామ్ నిర్వహించాలని ఆదేశం

## ప్రజా ప్రభుత్వంలో

# విద్యారంగం ప్రతిష్టాత్మకం

- ప్రతి విద్యార్థి స్కూల్లో ఉండాలి
- జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2లో

ప్రజా ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిష్టాత్మంగా తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## అంతా ఇంతే!




పోలీసు అధికారి అవుదామనుంటున్నాడట!

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఈవారం

# రూ.252.87 కోట్ల విడుదల

- తొలి ఆరు నెలల్లో మొత్తం రూ. 2233.21 కోట్లకు చేరిన చెల్లింపులు
- జోరుగా సాగుతున్న ఇండ్ల నిర్మాణాలు

2లో

## హంద్రీనీవాతో రాయలసీమకు జలసిరి



2లో

- హంద్రీనీవా పరిధిలో 517 ట్యాంకులకు, 299 కృష్ణాజలాలతో నింపాము
- వైకాపా 5 ఏళ్లలో చేయలేనిది సంవత్సరంలోనే చేసి చూపించాం
- సకాలంలో హంద్రీనీవా పనులు పూర్తి చేసిన అధికారులకు అభినందనలు
- జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

## స్టే ఇవ్వడం అన్యాయం



2లో

- బీసీలు ఎదిగితే ఓరుస్తాలేరు
- రాజ్యాధికారంలో వాటా మా హక్కు
- స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై బైక్ ర్యాలీ
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఎంపీ ఆర్ కృష్ణయ్య

42 శాతం బీసీ రిజర్వేషన్ లకు హైకోర్టు స్టే ఇవ్వడాని నిరసిస్తూ రాష్ట్రం లోని బీసీ ప్రజలందరూ స్టే ను వ్యతిరేకిస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 18 న తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయాలని బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కోరారు.

## గ్రూప్-2 అభ్యర్థులకు

# 18న నియామక పత్రాలు

- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి
- సమీక్షా సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు వెల్లడి



2లో

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్-2 అభ్యర్థులకు ఈనెల 18 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చే నియామక పత్రాలు అందించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. 18 తేదీ సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సి.ఎస్. సమీక్షా సమావేశం నిర్వహించారు.



"మీరు స్నేహితులను మార్చుకోవచ్చు కానీ పొరుగువారిని కాదు."
-అటల్ బిహారీ వాజ్‌పేయి



"నేను వీధి పోరాట యోధుడిని. నేను ప్రజల కోసం పోరాడుతాను."
-మమతా బెనర్జీ



"రాజకీయాలు ఒక మురికి ఆట కాదు. ఇది ఒక గొప్ప లక్ష్యం."
-అరవింద్ కేజ్రీవాల్

సూర్య
విజయవాడ
బుధవారం
15 అక్టోబర్ 2025


# కాకినాడ సెజ్ అవార్డు భూములు మళ్లీ రైతులకే

● రిజిస్ట్రేషన్ రుసుములు, స్టాంప్ డ్యూటీ మినహాయింపు ● ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీకి కార్యరూపం
● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ప్రత్యేకంగా చర్చించిన పవన్ కళ్యాణ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) పరిధిలోని భూములను తిరిగి రైతులకు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిలబెట్టుకున్నారు. సెజ్ పరిధిలోని 2,180 ఎకరాల భూములకు స్టాంప్, రిజిస్ట్రేషన్ డ్యూటీలను మినహాయించి తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్ చేసేలా పవన్ కళ్యాణ్ చొరవ తీసుకొని ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించారు. దీంతో కాకినాడ తీరంలోని తొండంగి, ఉప్పాడ కొత్తపల్లి మండలాల పరిధిలో సుమారు 1,551 మంది రైతులకు మేలు జరగనుంది. కాకినాడ సెజ్ రైతుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకంగా తీసుకువెళ్లారు. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ కాకినాడ సెజ్ రైతులకు ఊరట కలిగించిన కూటమి ప్రభుత్వం. కాకినాడ సెజ్ కు భూములు ఇచ్చిన భూముల్లో 2,180 ఎకరాలను తిరిగి రైతులకు ఇచ్చివేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు కాకినాడ సెజ్ లో అవార్డు భూములను తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాలిచ్చారు. ఈ రిజిస్ట్రేషన్ లకు రిజిస్ట్రేషన్ రుసుములు, స్టాంప్ డ్యూటీలు వసూలు చేయకూడదని ఆదేశాలలో పేర్కొన్నారు. ఉప్పాడ కొత్తపల్లి, తొండంగి మండలాల పరిధిలో ఈ భూములు ఉన్నాయి. కాకినాడ సెజ్ పరిధిలో రైతులకు వెనక్కి ఇచ్చిన భూమి, తిరిగి వారి పేరు మీద రిజిస్ట్రేషన్ కాక సతమతం అవుతున్న విషయంపై దృష్టి సారించిన పవన్ గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సరిచేసి రైతులకు న్యాయం చేశారు. గత ప్రభుత్వంలో కాకినాడ సెజ్ భూములపై జీవో నెం.12 విడుదల అయినా క్షేత్రస్థాయిలో మాత్రం రైతులకు మేలు జరగలేదు. వారి పేరున రిజిస్ట్రేషన్లు జరగలేదు. దీంతో పిల్లలకు పెళ్లిళ్లు, చదువుల నిమిత్తం భూములు ఉపయోగపడటం లేదని రైతులు పవన్ కళ్యాణ్ కి గతంలో నివేదించారు. దీనిపై పూర్తి వివరాలు పరిశీలించి, రైతులకు మేలు జరిగేలా చూస్తానని పవన్ కళ్యాణ్ అప్పట్లో హామీ ఇచ్చారు. ఈ సమస్యను ఇటీవల శాసన మండలిలో సమావేశాల్లో ప్రభుత్వ విప్ శ్రీ పిడుగు హరిప్రసాద్ గారు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. రైతుల పడుతున్న ఇబ్బందులను సభలో ప్రస్తావించారు. భూములు రైతుల పేరిట రిజిస్ట్రేషన్ కాకపోవడంతో రైతు భరోసా వంటి పథకాల లబ్ధి అందడం లేదని, బ్యాంకుల నుంచి రుణాలు పొందడానికీ వీలు లేకుండా పోయిందని రైతుల వ్యధను సభ ముందుంచారు. దీంతో ఈ సమస్య మరోసారి చర్చనీయాంశం అయ్యింది. మంగళవారం మధ్యాహ్నం ప్రభుత్వం కాకినాడ సెజ్ రైతులకు స్టాంప్, రిజిస్ట్రేషన్ డ్యూటీలను మినహాయించి తిరిగి రైతుల భూములు రైతులకు తిరిగి రిజిస్ట్రేషన్ చేసేలా ఆదేశాలు విడుదలయ్యాయి. కాకినాడ సెజ్ రైతులకు ఊరట కలిగించేలా నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కి ఉప ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా విశాఖ

కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు మంత్రి దుర్గేష్ వినతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉదయ్ పూర్ దేశ పర్యాటక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు మరింత కేంద్ర సహకారం అందించాలని, కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారం ఏపీలోని తిరుపతి, విశాఖపట్నంలను ప్రపంచ పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దాలని కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు మంత్రి కందుల దుర్గేష్ విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 14, 15 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ మారియట్ హోటల్లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో జరుగుతున్న సమావేశంలో ఏపీ ప్రభుత్వం తరపున మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడిచిన 15 నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధికి తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ మిషన్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ తరపున విశాఖపట్నం, తిరుపతి లను ప్రధాన గమ్యస్థానాలుగా ప్రతిపాదిస్తున్నామని, ఈ ప్రాంతాలు తమ రాష్ట్ర వైవిధ్యాన్ని, సంసిద్ధతను, అంతర్జాతీయ ప్రమాణాలను ప్రతిబింబింపజేస్తాయని వెల్లడించారు. కేంద్ర బడ్జెట్ 2025-26 పేరా సముద్రతీర, మెరైన్ గమ్యస్థానం గా విశాఖ, అధ్యాత్మిక, సాంస్కృతిక గమ్యస్థానంగా తిరుపతిని తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. జాతీయ మిషన్ లక్ష్యాలను సాధించడంలో ఏపీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యారంగం ప్రతిష్టాత్మకం

● ప్రతి విద్యార్థి స్కూల్లో ఉండాలి ● జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రజా ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిష్టాత్మంగా తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బెస్ట్ అవైలబుల్ స్కీం ప్రగతిని సమీక్షించారు.బెస్ట్ అవైలబుల్ స్కీం కింద నిధులకు సంబంధించిన ఒప్పందం పాఠశాల యాజమాన్యాలు, జిల్లా యంత్రాంగం మధ్యన జరిగింది. ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే పాఠశాల యాజమాన్యాలు జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలి తప్ప విద్యార్థులను బయటికి పంపడానికి వీలులేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు, డీఈవోలు, సంక్షేమ శాఖల అధికారులు ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకొని బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండేలా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యా హక్కు చట్టం, బెస్ట్ అవైలబుల్ స్కీం ఏం చెబుతుంది, పాఠశాల యాజమాన్యాలు, ప్రభుత్వ యంత్రాంగం మధ్య జరిగిన ఒప్పందం లో ఏ ఏ అంశాలు ఉన్నాయో పాఠశాలల యాజమాన్యాలను పిలిచి వివరించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పాఠశాలల వారీగా ఉన్న బకాయిల వివరాలను వెంటనే పంపాలని కలెక్టర్లకు సూచించారు. బకాయిల్లో కొంత మొత్తాన్ని వెంటనే విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యా, వైద్య రంగాలపై జిల్లా కలెక్టర్లు సీరియస్ గా దృష్టి సారించాలని పెండింగ్ బిల్స్ ఏమైనా ఉంటే ఆర్థిక శాఖ దృష్టికి తీసుకురావాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు రాకపోతే కొన్నిచోట్ల పాఠశాలలు మూత వేశారని సమాచారం ఉంది. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులు ఎప్పటికప్పుడు రాకపోతే కొన్ని పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఉందని అధికారులు నివేదిస్తున్నారు, కేవలం బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులపై ఆధారపడితే అది ప్రముఖ పాఠశాల ఏ విధంగా అవుతుందని జిల్లా కలెక్టర్లను డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. డీఈవో లు వెంటనే అన్ని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ను సందర్శించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎంత ఉంది? ప్రభుత్వ నిబంధనలు సరిగా పాటిస్తున్నారా? లేదా? ఆయా పాఠశాలల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నాయి? వెంటనే నివేదిక సమర్పించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. గడిచిన ఏడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల వివరాలు సేకరించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రస్తుతం ఆ విద్యార్థులంతా ఎక్కడ ఉన్నారు, ఏం చేస్తున్నారు, ఉన్నత విద్యకు వెళ్లారా ?లేదా? తదితర వివరాలు సేకరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, అధికారులు స్వయంగా పర్యవేక్షించి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కొనసాగుతున్న పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అధికారులను కోరారు. సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా, సాంఘిక సంక్షేమ శాఖ సెక్రెటరీ బుద్ధ ప్రకాశ్, సాంఘీక సంక్షేమ శాఖ కమిషనర్ క్షితిజ తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవాతో రాయలసీమకు జలసిరి

● హంద్రీనీవా పరిధిలో 517 ట్యాంకులకు, 299 కృష్ణాజలాలతో నింపాము
● వైకాపా 5 ఏళ్లలో చేయలేనిది సంవత్సరంలోనే చేసి చూపించాం
● సకాలంలో హంద్రీనీవా పనులు పూర్తి చేసిన అధికారులకు అభినందనలు
● జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హంద్రీనీవా ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని మొత్తం 517 చెరువులకు గాను 299 చెరువులని కృష్ణాజలాలతో నింపామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. హంద్రీ నీవా నీరుతో చెరువులు నింపే కార్యక్రమానికి సంబంధించి కర్నూలు ఇరిగేషన్ సిఈ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారాయన. హంద్రీనీవా ప్రధాన కాలువ పనులు సకాలంలో పూర్తి చేసిన అధికారులను అందరినీ మంత్రి నిమ్మల రామానాయుడు అభినందించారు. చివరన ఉన్న కుప్పం వరకు కృష్ణాజలాలు తరలి వెళ్ళడంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. రాయలసీమకు గుండెకాయ అయిన హంద్రీనీవా ప్రాజెక్ట్ ని గత ఐదేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వం ఆటకెక్కించింది అన్నారు. ఆ ప్రభుత్వం ఐదేళ్లలో చేయనిది, కూటమి ప్రభుత్వం సంవత్సరంలో చేసి చూపించిందని రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లన్ని 961 టిఎంసిల సామర్థ్యం ఉంటే 844 టీఎంసీలతో వాటిని నింపగలిగామన్నారు. అంటే 87.86% నీటిని నిల్వ చేయగలిగామని వివరించారు.అలాగే రాయలసీమలోని మొత్తం 38 నియోజకవర్గాల పరిధిలో హంద్రీనీవా ప్రాజెక్టు కాలువలు విస్తరించి ఉన్నాయి అన్నారు. ఈ కాలువలకు అనుబంధంగా 517 చెరువులు ఉన్నాయి. వీటిలో 174 చెరువులు పూర్తిగా, 125 చెరువులు పాక్షికంగా అంటే మొత్తం 299 చెరువులు నింపగలిగామన్నారు. మిగిలినవి ప్రాధాన్య క్రమంలో ఫిబ్రవరి మాసానికల్లా నింపుతామన్నారు. ఈ కారణంగా ప్రస్తుతం రాయలసీమ చెరువుల్లో జలసిరి తాండవిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్న ఆయన ఆశయం మేరకు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నామన్నారు. ప్రతిష్టాత్మకమైన హంద్రీనీవాకు రూ 3,850 కోట్ల రూపాయలు వెచ్చించడమే గాక 738 కిలో మీటర్లు కృష్ణమ్మ జలాలను కుప్పం వరకు తీసుకెళ్లడం ఒక చరిత్రగా మంత్రి అభివర్ణించారు. ప్రతి నియోజకవర్గంలో ఉన్న చెరువులను నింపే బాధ్యతను, పర్యవేక్షణను ఇరిగేషన్ అధికారులతో పాటు, రెవెన్యూ అధికారులకు కూడా అప్పగించినట్లు రామానాయుడు పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం

● అన్ని వర్గాలకు సముచితంగా విద్యావకాశాలు ● వర్గీకరణ ఫలితాలు కండ్లముందు కనిపిస్తున్నాయి
● విద్యాశాఖ అధికారులతో సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ● డ్రాప్ అవుట్స్ అవకుండా చర్యలు తీసుకోవాలని సూచించిన మంత్రి ● ప్యాకల్టీ సీనియర్లతో మెంటార్‌షిప్ ప్రోగ్రామ్ నిర్వహించాలని ఆదేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతో విద్యావకాశాల్లో సామాజిక న్యాయం సాధ్యపడిందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఇంతకాలం ప్రొఫెషనల్ కోర్సుల్లో నామమాత్రంగా ఉన్న వర్గాలకు, రిజర్వేషన్ల వర్గీకరణతో ఈ ఏడాది సముచిత ప్రాధాన్యం లభించిందని ఆయన పేర్కొన్నారు. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన కులాలకు చెందిన పిల్లలకు కూడా ఈ ఏడాది మెడికల్, ఇంజనీరింగ్ వంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో సముచిత సంఖ్యలో సీట్లు రావడం సంతోషంగా ఉందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతోనే ఇది సాధ్యమైందని ఆయన తెలిపారు. ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా విభజిస్తూ ప్రభుత్వం రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ రిజర్వేషన్ల ప్రకారమే ఈ ఏడాది ఇంజనీరింగ్, మెడికల్ తదితర కోర్సుల సీట్లను భర్తీ చేశారు. ఈ మేరకు ఇంజనీరింగ్, మెడికల్ తదితర కోర్సుల్లో ఆయా వర్గాల విద్యార్థులకు వచ్చిన సీట్లు, ఇతర అంశాలపై విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష చేశారు. మంగళవారం ఉదయం సెక్రటేరియట్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎడ్యుకేషన్ సెక్రటరీ, డాక్టర్ యోగితారాణా, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ కుమార్, జేఎన్‌టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఘంట చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి బావురి, మెహతర్, మాంగ్, బేడ బుడగ జంగం, మన్నె, కొలుపులవాండ్లు తదితర అత్యంత వెనుకబడిన కులాల పిల్లలకు ప్రభుత్వ మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో సీట్లు వచ్చాయని అధికారులు మంత్రికి వివరించారు. ఎంబీబీఎస్‌లో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 41 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 561 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 324 సీట్లు వచ్చాయని అధికారులు తెలిపారు. ఇంజనీరింగ్‌లో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 378 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 8246 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 5466 సీట్లు వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఫార్మసీలో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 60 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 1603 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 898 సీట్లు వచ్చాయని అధికారులు తెలిపారు. గ్రూప్ 2, గ్రూప్ 3 కులాల పిల్లలు తమకు రిజర్వ్ చేసిన సీట్లతో పాటు, ఓపెన్ కేటగిరీలోనూ పెద్ద సంఖ్యలో సీట్లు సాధించారని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. సమాజంలో అట్టడుగు వర్గాల అభివృద్ధి విద్యతోనే సాధ్యం అవుతుందని తమ ప్రభుత్వం నమ్ముతోందన్నారు.
ఇందుకు అనుగుణంగానే సీఎం రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, కుల గణన, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలు కండ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు. రిజర్వేషన్ల వర్గీకరణతో ఇన్నాళ్లూ గుర్తింపునకు నోచుకోని వర్గాల పిల్లలకు కూడా ఉన్నత విద్యావకాశాలు రావడం సంతోషంగా ఉందన్నారు. దశాబ్దాల వర్గీకరణ కలను నెరవేర్చుకోవడం, మొదటి ఏడాదిలోనే వర్గీకరణ ఫలాలు ఆయా కులాలకు అందడం మరింత ఆనందాన్ని ఇస్తోందన్నారు. వర్గీకరణ అనేది అత్యంత వెనుకబడిన కులాల వారికి చేయూతనిచ్చి సామాజిక న్యాయాన్ని సాధించడం కోసమే తప్ప, ఏ కులానికి వ్యతిరేకం కాదు అని తాము మొదట్నుంచీ చెబుతున్నామని, ఎంబీబీఎస్, ఇంజనీరింగ్, ఫార్మసీ తదితర సీట్ల కేటాయింపుతో ఇది మొదటి ఏడాదిలోనే నిరూపితం అయిందన్నారు. రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యం సంపూర్ణంగా నెరవేరాలంటే.. ఇంజనీరింగ్, మెడికల్ అడ్మిషన్లలో సీట్లు పొందిన ఎస్సీ కులాల విద్యార్థులు, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రాప్ అవుట్ అవకుండా చూసుకోవాలని విద్యాశాఖ అధికారులకు మంత్రి సూచించారు. అత్యంత వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన పిల్లలు ఆర్థిక ఇబ్బందులు, ఇంగ్లీష్ భాష రాకపోవడం వంటి సమస్యలతో ఆత్మన్యూనత భావానికి లోనయ్యే ప్రమాదం ఉందని, ఇది డ్రాప్ అవుట్స్‌కు దారి తీస్తుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయా విద్యార్థులు ఆత్మన్యూనతకు లోను అవకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రత్యేక తరగతుల నిర్వాహించాలని, సైకాలజిస్టులతో మోటివేషన్ క్లాసులు చెప్పించాలని సూచించారు. విద్యార్థులను బృందాలుగా ఏర్పాటు చేసి టీచింగ్ ఫాకల్టీని, సీనియర్ స్టూడెంట్లను మెంటార్లుగా నియమించాలని సూచించారు. అకాడమిక్స్‌తో పాటు లాంగ్వేజ్, ఇతరత్ర అవసరమైన స్కిల్స్ నేర్పించేందుకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలని సూచించారు. విద్య, వైద్య రంగంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలియజేశారు.

# స్టే ఇవ్వడం అన్యాయం

● బీసీలు ఎదిగితే ఓరుస్తాలేరు ● రాజ్యాధికారంలో వాటా మా హక్కు
● స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై బైక్ ర్యాలీ
● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఎంపీ ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 42 శాతం బీసీ రిజర్వేషన్ లకు హైకోర్టు స్టే ఇవ్వడాని నిరసిస్తూ రాష్ట్రం లోని బీసీ ప్రజలందరూ స్టే ను వ్యతిరేకిస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 18 న తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయాలని బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కోరారు. ఈ మేరకు బందుకు మద్దతుగా బీసీ జేఏసీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యానగర్ బీసీ భవన్ నుండి ఉస్మానియా యూనివర్సిటీ మీదుగా గన్ పార్క్ వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ఆర్ కృష్ణయ్య జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. శాంతియుతంగా బీసీ జేఏసీ అక్టోబర్ 18న తలపెట్టిన బందుకు బీసీ ప్రజలు, నాయకులు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. నేటి నుండి అక్టోబర్ 18 వరకు బంద్ కు మద్దతుగా అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలలో బైక్ ర్యాలీలు నిర్వహించి బీసీ ప్రజలకు జరిగిన అన్యాయాన్ని వివరించి చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. ఎమర్జెన్సీ మెడికల్ షాపులు తప్ప అన్ని స్వచ్ఛందంగా బంద్ చేసి బీసీ ఉద్యమంలో పాల్గొనాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు.

**స్టే ఇవ్వడం అన్యాయం**

1. ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకం. భారతదేశ చరిత్రలో ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం జరగలేదు. మొదటిసారి న్యాయ చరిత్రలో ఇలా బీసీలపై అన్యాయంగా స్టే ఇచ్చారు.. నోటిఫికేషన్ వేలాదిమంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కోర్టు ఎలా స్టే ఇస్తారు. కేసు నాలుగు రోజులుగా కోర్టులో నడుస్తుంది ఇస్తే మొదటి రోజే ఇవ్వాలి కానీ రెండుసార్లు స్టే ఇవ్వబోమని కోర్టు ఇవ్వడానికి నిరాకరించింది. నోటిఫికేషన్ ఇచిన తరువాత ఎలా ఇస్తారని ప్రస్నిచారు.
2. రిజర్వేషన్ల కేసులో 30 బీసీ సంఘాలు ఇంప్లీడ్ కేసులు వేశారు పిటిషనర్ల వాదన కూడా వినకుండా స్టే ఎలా ఇస్తారని ప్రశ్నించారు ఇది చాలా అన్యాయం అన్నారు.

ఈ ర్యాలీ లో గవ్వల భరత్ కుమార్, గుజ్జ సత్యం, టి. రాజ్ కుమార్, రాజు నేత, అనంతయ్య, రాజేందర్, మనికంత, పగిళ్ళ సతీష్, ప్రీతం, అరవింద్, నరేష్ గౌడ్, రవికుమార్, రమేష్ యాదవ్, శివ, ఉత్తమ, నిఖిల్, లక్ష్మి ప్రసన్న, రమాదేవి, లత, వంశీ, ప్రసన్న, రాహుల్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఈ వారం రూ.252.87 కోట్ల విడుదల

● తొలి ఆరు నెలల్లో మొత్తం రూ. 2233.21 కోట్లకు చేరిన చెల్లింపులు ● జోరుగా సాగుతున్న ఇండ్ల నిర్మాణాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇందిరమ్మ ఇండ్ల పథకం లో లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేస్తున్నది.
ఈ పథకంలో భాగంగా ప్రస్తుత సంవత్సరంలో ఇంతవరకు రూ.2233.21 కోట్లను విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ వి.పి.గౌతం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకంలో ఆయా ఇంటి నిర్మాణపు పనులను బట్టి ప్రతి సోమవవారం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులను విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ వారం రికార్డు స్థాయిలో రూ. 252.87 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు, పథకం ప్రారంభం నాటి నుంచి ఒక వారంలో ఇంత పెద్ద మొత్తాన్ని లబ్ధిదారులకు విడుదల చేయడం ఇదే మొదటిసారి. ఈ నిధులను 22,305 మంది లబ్ధిదారులకు వారి ఖాతాల్లో ఈ వారం జమచేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ వి.పి.గౌతం తెలిపారు. ఈ మొత్తంతో కలుపుకుని ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంతవరకు లబ్ధిదారులకు చెల్లించిన మొత్తం రూ.2233.21 కోట్లకు చేరిందని ఆయన వివరించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని, ప్రస్తుతం సుమారు 2.18 లక్షల ఇండ్ల పనులు వివిధ దశల్లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇంతవరకు చేసిన చెల్లింపుల వివరాలు ఇలా ఉన్నాయి. బేస్ మెంట్ స్థాయి నిర్మాణాలకు చెల్లింపులు: 1,43,963 (రూ.1439.63 కోట్లు)
రూఫ్ లెవల్ నిర్మాణాలకు:46,206 (రూ.462.06 కోట్లు)
శ్లాబ్ పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు.

# గ్రూప్-2 అభ్యర్థులకు 18న నియామక పత్రాలు

● ముఖ్యఅతిథిగా హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి
● సమీక్షా సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్-2 అభ్యర్థులకు ఈనెల 18 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చే నియామక పత్రాలు అందించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. 18 తేదీ సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సి.ఎస్. సమీక్షా సమావేశం నిర్వహించారు.గ్రూప్-2 ద్వారా ఎంపికైన 783 మంది అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందిస్తారని తెలిపారు. వీరిలో దాదాపు 16 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారని. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర మంత్రులందరినీ ఆహ్వానిస్తున్నట్లు సి.ఎస్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అభ్యర్థితో పాటు వారి కుటుంబ సభ్యులను సాయంత్రం 4 గంటల లోపు శిల్పకళా వేదికలో అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, సాధారణ పరిపాలన, రెవిన్యూ, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఏడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు.

# డొక్కు.. తుక్కు అంబులెన్సులకు గుడ్ బై

● రోడ్లపైకి 190 కొత్త 108 వాహనాలు ● "గోల్డెన్ అవర్ 'లోగానే అసుపత్రులకు తరలింపు
● "నేషనల్ అంబులెన్సు కోడ్" ఆధారంగా రంగులు మార్పు ● వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, అక్టోబర్ 14 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 190 కొత్త 108 (అత్యవసర) అంబులెన్సులను రోడ్లపై తీసుకురాబోతుంది. దీనివల్ల రోడ్డు, ఇతర ప్రమాద క్షతగాత్రులను ఇప్పటికంటే మరింత వేగంగా ఆసుపత్రులకు తరలించేందుకు వీలు కలుగుతుంది.కూటమి ప్రభుత్వం టెండరు నిబంధనల్లో పేర్కొన్న ప్రకారం సిద్ధమైన ఈ కొత్త అంబులెన్సులను త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నారు. గత ప్రభుత్వ హయాంలో డొక్కు, తుక్కుగా తయారై.. తరచూ మరమ్మతులకు గురవుతున్న అంబులెన్సులను తొలగించి, వాటి స్థానంలో ఈ కొత్త అంబులెన్సులను నడుపనున్నారు. దీనివల్ల 'గోల్డెన్ అవర్'లోనే. రోడ్డు, ఇతర ప్రమాద క్షతగాత్రులకు ఆసుపత్రుల్లో వైద్యం అందుతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో మాదిరిగా కాకుండా 'నేషనల్ అంబులెన్సు కోడ్' ప్రకారం అంబులెన్సులపై రంగులు వేసినట్లు పేర్కొన్నారు.

**కాలంచెల్లిన వాహనాలకు ఇక సెలవు :** గత వైకాపా పాలనలో 108 (అత్యవసర) అంబులెన్సుల నిర్వహణ ఘోరంగా తయారైంది. పనితీరు సామర్థ్యానికి మించి కాలం చెల్లిన అంబులెన్సులు నడిపారు. దీనివల్ల క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించడంలో తీవ్ర జాప్యం జరిగింది.చాలా అంబులెన్సుల టైర్లు, ఇంజన్లు దెబ్బతిన్నాయి, అంబులెన్సుల తలుపులకు గడియలు కూడా లేవు. అంబులెన్సులు తరచూ మరమ్మతులకు గురయ్యాయి. దీనివల్ల 108 కాల్ సెంటర్ కు ఫోన్ రాగానే సకాలంలో అంబులెన్సులు ఘటనా స్థలాలకు చేరుకోని పరిస్థితులుండేవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక టెండరు ద్వారా ఎంపిక చేసిన 'భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ' సంస్థకు ఈ ఏడాది ఏప్రిల్లో 108 అంబులెన్సుల నిర్వహణ బాధ్యతల్ని అప్పగించింది. ప్రభుత్వం విధించిన నియమ నిబంధనల్లో భాగంగా సదరు సంస్థ ఒక్కొక్క అంబులెన్సుకు సుమారు రూ.27 లక్షల వరకు ఖర్చుపెట్టింది. ఇందులో 56 అడ్వాన్సు సపోర్టు, 134 బేసిక్ అడ్వాన్సు సపోర్టు అంబులెన్సులు ఉన్నాయి. అడ్వాన్సు సపోర్టు అంబులెన్సులో ప్రధానంగా రెండు వెంటిలేటర్లు, ఇతర పరికరాలు అందుబాబులో ఉంటాయి. దీనివల్ల ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు వీలవుతుంది. కాల్ సెంటరుకు ఫోన్ వచ్చి క్షతగాత్రులను ఆసుపత్రులకు గంటలోపు తరలించడాన్ని 'గోల్డెన్ అవర్' గా పేర్కొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 650 అంబులెన్సులు నడుస్తున్నాయి. వీటిలో పాతవాటిని తొలగించగా కొత్తవాటితో కలిపి మొత్తం నడిచే వాహనాల సంఖ్య 731కు చేరుకుంది.

**జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రంగులు మార్పు :** గత ప్రభుత్వ పాలనలో నీలం రంగు, ఆకుపచ్చ రంగుతో అంబులెన్సులు ఉండేవి. కేంద్ర ప్రభుత్వ నేషనల్ అంబులెన్స్ కోడ్ ప్రమాణాలనుసరించి ఈ కొత్త 190 అంబులెన్సులపై తెలుపు, ఎరుపు రంగులు ప్రధానంగా ఉన్నాయి. అన్ని రాష్ట్రాల్లోని 108 అంబులెన్సులపై ఇవే రంగులుండాలని కేంద్ర ప్రభుత్వ నేషనల్ అంబులెన్స్ కోడ్ స్పష్టం చేసింది



"జీవితం సరైన విషయాలను తయారు చేయడం మరియు ముందుకు సాగడం."- ఆర్. కె. నారాయణ్



"ప్రజలు మీపై రాళ్ళు విసురుతారు మరియు మీరు వాటిని మైలురాళ్ళుగా మారుస్తారు."- సచిన్ టెండూల్కర్



"సరైన ప్రశ్నలు అడగండి, ప్రకృతి తన రహస్యాలకు తలుపులు తెరుస్తుంది."
సి. వి. రామన్




## నాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్
# నేడు విశాఖకు గూగుల్

● విశాఖలో డేటాసెంటర్ గూగుల్ తో ఏపీ చారిత్రక ఒప్పందం ● టెక్ ప్రపంచంలో ఏపీకి ఇదో చరిత్రాత్మక రోజు ● విశాఖను కూడా ఐటీ హబ్ గా తీర్చిదిద్దేందుకు మరో ముందడుగు ● న్యూఢిల్లీ లో 'భారత్ ఏఐ శక్తి కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ●భారతదేశంలో మేం నిర్మించే అతి పెద్ద ఏఐ కేంద్రం ఇదే గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈవో థామస్ కురియన్

*న్యూఢిల్లీ : ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతోందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గతంలో హైదరాబాద్లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని, ప్రస్తుతం విశాఖను కూడా ఐటీ హబ్గా తీర్చిదిద్దబోతున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై దిల్లీలో ఆ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం సందర్భంగా 'భారత్ ఏఐ శక్తి' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు.*







### కొత్త ఆవిష్కరణలు అందిపుచ్చుకునే బాబు

నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ 'ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయి. నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందుంది. అభివృద్ధి చెందిన దేశంగా భారత్ను 2047కల్లా సగర్వంగా నిలబెట్టాలన్న కల సాకారమవుతుంది. విజనరీ నాయకత్వం, దూరదృష్టితో అనేక ప్రయోజనాలు చేకూరుతాయనేందుకు ఇదొక నిదర్శనం. సరైన సమయంలో సరైన నాయకులు వస్తే అభివృద్ధి వేగవంతమవుతుంది' అని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

### విశాఖ నుంచి 12 దేశాలతో అనుసంధానం



గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈవో థామస్ కురియన్ మాట్లాడుతూ 'గ్లోబల్ కనెక్టివిటీ హబ్గా విశాఖ మారనుంది. విశాఖ నుంచి 12 దేశాలతో సబ్ సీ-కేబుల్ విధానం ద్వారా అనుసంధానంచేస్తాం. అమెరికా వెలుపల పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టడం ఇదే తొలి సారి. జెమినీ-ఏఐ, గూగుల్ అందించే ఇతర సేవలూ ఈ డేటా సెంటర్ ద్వారా అందుతాయి. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ... విశాఖలో 1 గిగావాట్ సామర్థ్యంతో తాము ప్రారంభించే ఏఐ హబ్ ను... భవిష్యత్తులో మరిన్ని గిగావాట్లకు విస్తరిస్తాం. ఇది ప్రపంచవ్యాప్తంగా 12 దేశాలలో ఉన్న ఏఐ సెంటర్స్ నెట్వర్క్లో భాగంగా ఉంటుంది. భారతదేశంలో మేం నిర్మించే అతి పెద్ద ఏఐ కేంద్రం ఇదే. దీనిద్వారా విశాఖపట్నాన్ని ప్రపంచ స్థాయి కనెక్టివిటీ హబ్గా అభివృద్ధి చేయబోతున్నాం. ఇందుకోసం విశాఖపట్నంలో సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయబోతున్నాం. ఈ సబ్ సీ కేబుల్ నెట్వర్కు అంతర్జాతీయ నెట్వర్కుకు కనెక్ట్ చేసి, దేశంలోని వివిధ ప్రాంతాల్లోని డిజిటల్ ఆధారిత వ్యవస్థలతో అనుసంధానిస్తాం. ఏఐ టెక్నాలజీతో పాటుగా డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ను కూడా అందించబోతున్నాం. ఏఐ హబ్లో పూర్తి సాంకేతిక పరిష్కారాలు అందుబాటులో ఉంటాయి. దీనిలో టెన్సర్స్ (ప్రాసెసింగ్ యూనిట్లను) వాడుతాం, ఇవి ఏఐ ప్రాసెసింగ్కు బలం చేకూరుస్తాయి. ఇవి రెండింతల పవర్-ఎఫిషియన్స్ తో పనిచేస్తాయి. స్థానికంగా డేటాను స్టోర్ చేసి సావరిన్ ఏఐ అవసరాలు తీర్చేలా ఏఐ హబ్ పనిచేస్తుంది. జెమిని, ఇమేజిన్, ఇంకా మా ఏఐమోడళ్ళ న్నింటితోపాటుయాప్ డెవలప్ మెంట్ కోసం అవసరమైన ఏఐ ప్లాట్ ఫామ్ లను హబ్ అందిస్తుంది. దీనిద్వారా ఉద్యోగులు, వ్యాపారులు, యువత అందరి అవసరాలకు ఏఐ ఇన్ఫ్రాస్ట్రక్చర్ను అందుబాటులోకి తీసుకురాగలమని భావిస్తున్నాం.ఏఐ హబ్లోని ఏఐ టెక్నాలజీ ద్వారా మా గూగుల్ ఐకానిక్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్, గూగుల్ సెర్చ్, యూట్యూబ్, జీ మెయిల్, యాడ్స్, ఇతర సేవలు భారతదేశం నుంచే ప్రపం చానికి అందించే అవకాశముంది. భారతదేశానికి ఉత్తమ AI టెక్నాలజీని అం దించడమే మా లక్ష్యం. వివిధ కంపెనీలకు సాంకేతిక సహకారాన్ని అందించడం తో పాటు ఇండియాలో నైపుణ్య శిక్షణ అందించి ఇక్కడ యువతను ప్రపంచస్థాయి ఏఐ నిపుణులుగా తీర్చి దిద్దుతాం. భారత రెగ్యులేటరీ అవసరాలను తీర్చేలా టాలెంట్ పైప్లైన్ రూపొందిస్తాం. ఈ హబ్ ద్వారా భారతదేశానికి మాత్రమే కాకుండా ఆసియా తోపాటు ఇతర ప్రపంచ దేశాలకు సేవలు అందించేందుకు కనెక్టివిటీ నెట్వర్క్ ఏర్పర చడమే మా లక్ష్యం. గూగుల్ చాలాకాలంగా భారత్ లో కార్యకలాపాలు నిర్వహిస్తోం ది. భారత్ లోని ఐదు కేంద్రాల్లో ప్రస్తుతం 14వేలమంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఐదేళ్ల క్రితం మేం భారత్‌లో గూగుల్ క్లౌడ్ సొల్యూషన్స్ సేవలు ప్రారంభించాం. ఇప్పుడు న్యూఢిల్లీ, ముంబయిలలో ఈ సేవలను అందిస్తున్నాం. గూగుల్ డివైస్ లను భారత్లో తయా రు చేస్తున్నాం. ఈ సందర్భంగా భారత ప్రభుత్వానికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాకు సహకారం అందిస్తున్న అందిరికీ ధన్యవాదాలు. ఇది గూగుల్‌కు ఎంతో విశిష్టమైన రోజు. గూగుల్ తరపున భారత్ ప్రజలకు, సభలో ఉన్న ప్రతి ఒక్కరికి మా శుభాకాంక్షలు. ఈ ఒప్పందం 2047 వికసిత్ భారత్‌లో మా భాగస్వామ్యం గా భావించాలని థామస్ కురియన్ పేర్కొన్నారు.

#### ఏఐ సిటీగా విశాఖ

విశాఖపట్నం ఈ ప్రాజెక్టు ద్వారా ఏఐ సిటీగా రూపాంతరం చెందుతుంది. గూగుల్ ఈ డేటా సెంటర్ నిర్మాణానికి సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. ఆసియాలో గూగుల్ ఏర్పాటు చేసే అత్యంత పెద్ద ప్రాజెక్ట్ ఇదే. ఈ ప్రాజెక్ట్ ఫలితంగా 2028-2032 మధ్య రాష్ట్ర స్థూల ఉత్పత్తికి ప్రతి ఏడాది సుమారు రూ.10,518 కోట్ల వృద్ధి, 1,88,220 కొత్త ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంటుందని అంచనా. అలాగే, గూగుల్ క్లౌడ్ ఆధారిత కార్యక్రమాల ద్వారా ఐదేళ్లలో మొత్తం రూ.47,720 కోట్ల ఉత్పాదకత సాధించబడనుందని అంచనా వేయబడింది, అంటే ప్రతి ఏడాదికి సుమారు రూ.9,553 కోట్ల ఉత్పాదకతగా ఉంటుంది.

నైపుణ్యం ఉన్న యువతకు
### మరెన్నో అవకాశాలు




సాంకేతికత ప్రపంచాన్నే మార్చేస్తోందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. నైపుణ్యం ఉన్న యువతకు మరిన్ని అవకాశాలు రాబోతున్నాయన్నారు.



విశాఖ లో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఏపీ ప్రభుత్వం దిల్లీలో గూగుల్తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, గ్లోబల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే, గూగుల్ క్లౌడ్ ఆసియా ఫసిఫిక్ విభాగం అధ్యక్షుడు కరణ్ బజ్వాలు పాల్గొన్నారు.

వైజాగ్ను ఏఐ సిటీగా మార్చేందుకు పునాది వేసే ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ సుమారు 10 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. టా సెంటర్ ద్వారా భారత్లో ఏఐ ఆధారిత ట్రాన్స్ఫర్మేషన్ను గూగుల్ సంస్థ వేగవంతం చేయనుంది. గూగుల్ గ్లోబల్ నెట్వర్క్తో సముద్ర గర్భ, భూభాగపు కేబుల్ కనెక్టివిటీ ద్వారా అనుసంధానించి, క్లీన్ ఎనర్జీతో పనిచేసే విధంగా ప్రాజెక్టును రూపకల్పన చేయబడింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అంచనా ప్రకారం, ఈ ప్రాజెక్ట్ 2028%- %2032 కాలంలో సగటున సంవత్సరానికి రూ.10,518 కోట్ల జీఎస్డీపీ వాటాతోపాటు సుమారు 1,88,220 ఉద్యోగాలను సృష్టిస్తుంది. గూగుల్ క్లౌడ్ ఆధారిత ఉత్పత్తుల ద్వారా సంవత్సరానికి రూ.9,553 కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుంది. మొత్తం ఐదేళ్ళలో సుమారు రూ.47,720 కోట్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోనుందని అంచనా వేస్తున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఆనాడు హైదరాబాద్కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చాం, ప్రస్తుతం విశాఖకు గూగుల్ను తీసుకొస్తున్నామని అన్నారు. సాంకేతికతలో కొత్త ఆవిష్కరణలు వస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ, డేటా సెంటర్, ఏఐ, రియల్టైమ్ డేటా కలెక్షన్లు ముఖ్యమైనవి. సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందు ఉంటుంది. 2047 నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్యమని వెల్లడించారు. హార్డ్ వర్క్ కాదు, స్మార్ట్ వర్క్ నినాదం తీసుకొచ్చామన్నారు. ఐదేళ్లలో గూగుల్ 15 బిలియన్ డాలర్లు ఖర్చు పెడతామనడం సంతోషదాయకం అని సీఎం అన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్కు ధన్యవాదాలు సీఎం తెలియజేశారు. గూగుల్ డేటా సెంటర్ను విశాఖకు తీసుకురావడంలో లోకేష్ ప్రధాన పాత్ర పోషించారన్నారు. హైదరాబాద్లో హైటెక్ సిటీ నిర్మాణం, ఐటీ రంగాన్ని ప్రోత్సహించామన్నారు. ప్రధాని మోదీ టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకుంటారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, ప్రతి కుటుంబానికి ఏఐని దగ్గర చేసేలా ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. వైజాగ్ను ఏఐ సిటీగా మార్చేందుకు పునాది వేసే ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ సుమారు 15 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. ఆసియాలో ఆ సంస్థ ఏర్పాటు చేస్తున్న అతి పెద్ద ప్రాజెక్టు ఇదే. ఈ ప్రాజెక్టు ద్వారా 2028-32 మధ్య రాష్ట్ర స్థూల ఉత్పత్తికి ఏటా రూ.10,518 కోట్లు సమకూరుతుందని, 1,88,220 ఉద్యోగాల కల్పనకు అవకాశం ఏర్పడుతుందని అంచనా. గూగుల్ క్లౌడ్ ఆధారిత కార్యక్రమాల ద్వారా ఏటా రూ.9,553 కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.47,720 కోట్ల ఉత్పాదకత జరుగుతుందని అంచనా వేస్తున్నారు.




# విశాఖకు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి

● దేశంలో తొలి ఏఐ డేటా హబ్ ప్రకటించిన గూగుల్ ● అమెరికా వెలుపల అతిపెద్ద డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుకు నిర్ణయం ● సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ప్రకటించిన గూగుల్ ● డేటా సెంటర్ ఏర్పాటు పై ఎక్స్ వేదికగా ప్రకటించిన గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ● విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ



ఢిల్లీ, అక్టోబర్ 14: విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించే విషయంలో ఆంధ్రప్రదేశ్ సువర్ణ అధ్యాయం లిఖించింది. ప్రపంచాన్ని శాసిస్తున్న డేటా, ఏఐ లాంటి రంగాల్లో విశాఖ నగరం కేంద్ర బిందువు కానుంది. ప్రపంచ ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖ వేదికగా భారీగా పెట్టుబడులు పెట్టనున్నట్టు ప్రకటించింది. అమెరికా వెలుపల అతిపెద్ద ఏఐ డేటా హబ్ ను విశాలో ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించింది. ఈమేరకు ఢిల్లీలో జరిగిన భారత్ ఏఐ శక్తి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఏఐ డేటా హబ్ ఏర్పాటు కోసం రానున్న ఐదేళ్ల కాలంలో 15 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టనున్నట్టు గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ ప్రకటించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ" వచ్చే ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని గూగుల్ నిర్ణయించడం సంతోషం కలిగిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ భారీ పెట్టుబడి భారత డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ లో ఒక కొత్త అధ్యాయం. దేశంలో మొదటి గిగావాట్-స్కేల్ డేటా సెంటర్ విశాఖకు రావటం ఏపీకి గర్వకారణం. రియల్ టైమ్ డేటా, హిస్టారికల్ డేటాల సాయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని భారత్ వేగంగా అందిపుచ్చుకుంటుంది. ఏపీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ప్రతీ కుటుంబానికీ దగ్గర చేసేలా ప్రయత్నిస్తాం. హైటెక్ సిటీ నిర్మాణంతో హైదరాబాద్ దశ మారింది. ఇప్పుడు విశాఖలో ఏఐ డేటా హబ్ రాకతో ఏపీ దశ మారుతుంది. ప్రధాని మోదీ టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకుంటారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు గురించి చెప్పగానే ఆయన వచ్చే ఏడాది ఫిబ్రవరిలో గ్లోబల్ ఏఐ కాన్ఫరెన్సు నిర్వహించే విషయమై ఆలోచన చేశారు. ఈ డేటా సెంటర్ ఏర్పాటుకు సహకరించిన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్ లకు ధన్యవాదాలు. ఇంతటి భారీ పెట్టుబడిని ఏపీకి తీసుకురావటంలో ప్రధాన పాత్ర పోషించిన ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు అభినందనలు" అని ముఖ్యమంత్రి అన్నారు.

**డేటా సెంటర్ పాలసీతో ఏపీకి అతిపెద్ద గూగుల్ ఏఐ డేటా హబ్ :** విశాఖలో ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేయబోతున్నట్టు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. గిగావాట్ స్కేల్ కంప్యూటింగ్ కెపాసిటీ, సబ్ సీ గేట్ వే సహా భారీ స్థాయి ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు కోసం 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్టు తెలిపారు. దేశ ప్రగతిలో ఈ పెట్టుబడి, ఏఐ డేటా సెంటర్ కీలకంగా మారబోతున్నట్టు సుందర్ పిచాయ్ స్పష్టం చేశారు. ఈ విషయంపై ప్రధాని మోదీతో మాట్లాడినట్టు సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. ఈ ట్వీట్ పై స్పందించిన ప్రధాని మోదీ విశాఖ నగరంలో గూగుల్ ఏఐ డేటా హబ్ ద్వారా టెక్నాలజీ అందరికీ చేరువ అవుతుందని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా భారత నిర్మాణంలో ఈ ఐటీ మౌలిక సదుపాయం కీలకంగా మారుతుందని స్పష్టం చేశారు. ఇక భారత్ ఏఐ శక్తి పేరిట నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రులు ఈ ప్రాజెక్టుతో వివిధ రంగాలకు అవసరమైన సేవలు అందుతాయన్నారు. ఈ ప్రాజెక్టు అత్యంత వేగంగా అమల్లోకి రావటం దేశ ప్రగతిలో అత్యంత కీలకమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. విజనరీ నేతలు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంటి వారి ఆలోచనలు తీసుకువచ్చిన విధానాల వల్ల ఈ ప్రాజెక్టు సాకారం అయ్యిందన్నారు. ప్రోగ్రెసివ్ పాలసీలు, నిర్ణయాల్లో డైనమిజం వల్లే ఇది సాధ్యం కేంద్రంలోనూ, ఆంధ్రప్రదేశ్ లోనూ ఈ తరహా సుపరిపాలన ఉందిని తెలిపారు. టెక్నాలజీకి ఎక్కువగా ప్రాధాన్యమిచ్చే ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు దేశప్రగతిలో కీలక భూమిక పోషిస్తున్నాయని కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. దేశంలో డేటా సెంటర్ పాలసీ ద్వారా ఈ తరహా డేటా సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయని అన్నారు. ఏఐ డేటా హబ్ ఏర్పాటుతో గ్లోబల్ కనెక్టివిటీ హబ్ గా విశాఖ మారుతుందని గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ వ్యాఖ్యానించారు. ఈ డేటా సెంటర్ ద్వారా వివిధ సంస్థలకు సరైన అవకాశాలు లభిస్తాయని అన్నారు. భారత్ తో పాటు వివిధ దేశాలను అనుసంధానించేందుకు విశాఖలోని డేటా హబ్ వేదిక అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు , గూగుల్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

**విశాఖ నుంచే ప్రపంచ దేశాలకు అనుసంధానం :** ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా 2030 నాటికి గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని భారత కరెన్సీలో (రూ.1.33 లక్షల కోట్లు) విశాఖలో పెట్టనుంది. అమెరికా వెలుపల ప్రపంచంలోనే భారీ పెట్టుబడిగా గూగుల్ సంస్థ స్పష్టం చేసింది. గిగావాట్ స్కేల్ కంప్యూటింగ్ సామర్థ్యంతో ఏఐ డేటా హబ్ ను గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. గూగుల్ జెమిని ఏఐ, గూగుల్ సెర్చ్, గూగుల్ వర్క్ స్పేస్ , యూట్యూబ్, క్లౌడ్, జీమెయిల్ లాంటి సేవలను ఈ హబ్ ద్వారా అందించనుంది. భారత్ దేశంతో పాటు దక్షిణాసియా దేశాలైన సింగపూర్, మలేసియా సహా ఆస్ట్రేలియా లాంటి దేశాలకు విశాఖ ఏఐ డేటా హబ్ నుంచే గూగుల్ సేవలు అందనున్నాయి. మొత్తంగా విశాఖ నుంచి 12 దేశాలకు కనెక్టివిటీ ఏర్పాటు చేసుకునేలా అవసరమైన మౌలిక సదుపాయాలను గూగుల్ సమకూర్చుకోనుంది. ఇందులో భాగంగా సబ్ సీ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ నిర్మిస్తోంది. రెండు మిలియన్ మైళ్ల కంటే పొడవైన సబ్ సీ కేబుల్ ద్వారా ప్రపంచానికి కనెక్టివిటీ కేంద్రంగా విశాఖ మారనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గూగుల్ యూజర్లకు మరింత వేగంగా సేవలు అందించేలా ఈ ఏఐ డేటా హబ్ సేవలు అందించనుంది.

# ప్రపంచ వేదికపై విశాఖ
## గూగుల్ ఏఐ హబ్ కీలకపాత్ర

● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అత్యుత్తమ ప్రాజెక్ట్ ● కొత్త సాంకేతికతలను అందిపుచ్చుకోవడంలో ముందున్నాం ● కొత్త టెక్నాలజీలకు అనుగుణంగా ఏపీలో పాఠ్యాంశాలు ● విశాఖ గూగుల్ ఏఐ హబ్ ఎంఓయూ కార్యక్రమంలో మంత్రి లోకేష్



న్యూఢిల్లీ: విశాఖ ఏఐ హబ్ కేవలం ఆంధ్రప్రదేశ్, గూగుల్ కే కాదు... యావత్ భారతదేశానికి చరిత్రాత్మకమైంది. గూగుల్ డేటా సెంటర్ గ్రామీణ స్థాయిలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, విస్తృతమైన సేవలను అందించబోతోంది. ఈ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ముందుండి నడిపించడం గర్వకారణంగా భావిస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని తాజ్ మాన్ సింగ్ హెూటల్ లో విశాఖ ఏఐ హబ్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం %-% గూగుల్ ప్రతినిధి బృందం నడుమ కీలక అవగాహన ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వనీ వైష్టవ్, గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో ఏర్పాటుకానున్న ఏఐ హబ్ కేవలం భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్ కు సేవలు అందించడం మాత్రమే కాదు... ప్రపంచ వేదికపై భారత్ కీలకపాత్ర పోషించేలా చేస్తుంది, అందుకే యావత్ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ఈ ప్రాజెక్టు కోసం సమష్టిగా కలసి పనిచేసిందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే ఎంతటి అద్భుతాలు సాధించవచ్చో ఈ ప్రాజెక్టు ద్వారా స్పష్టమవుతోంది. డేటా ఇంధనం అయితే, డేటా సెంటర్లు రిఫైనరీల లాంటివి. 12 నెలల్లో పూర్తవు తుందనకున్న ఏఐ హబ్ ఎంఓయూ ఒక నెల ఆలస్యమైంది. ఇది ఒక ఉత్సాహభరితమైన ప్రయాణం. ఈ మజిలీలో ఎందరో కనిపించని హీరోలు ఉన్నారు. గూగుల్ ఉన్నతాధికారులు వికాస్ కోలే, అలెక్స్, ఆశిష్ తదితరులంతా ఇందుకోసం ఎంతో కృషిచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుల విజనరీ లీడర్ షిప్, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మార్గదర్శకత్వంలో పనిచేయడం ఆనందంగా ఉంది. సమాచార,ప్రసార శాఖల మంత్రి అశ్వనీ వైష్టవ్ ఈ ప్రాజెక్ట్ రప్పించడానికి అద్భుతమైన సహకారం అందించారు. అందరి సమష్టికృషితో భారతదేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్ట్ ఆవిష్కృతమైంది. అంతర్జాతీయంగా అధునాతన సాంకేతికతలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన యువత నైపుణ్యం పెంచుకోవాలి, కృత్రిమ మేధస్సును (ఏఐ)ని స్వీకరించాలి, పాఠ్యాంశాలను పునర్వ్యవస్థీకరించాలి. మన యువతను కొత్త అవకాశాలకు సిద్ధం చేయాలి. గతంలో ఐటీ విప్లవం వల్ల భారత్ లాభపడింది. Y2K విప్లవం హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల రూపురేఖలు మార్చింది. ఇప్పుడు కృత్రిమ మేధస్సు )తో కొత్తతరం నగరాలు అభివృద్ధి చెందబోతున్నాయి. అందుకే విద్యకు అంతటి ప్రాధాన్యమైన పాత్ర ఉంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విషయన్ని గ్రహించారు. అందుకే విద్య, ఐటీని ఒకే మంత్రిత్వ శాఖ కిందకు తెచ్చి, ఆ బాధ్యతలను నాకు అప్పగించారు. ఈ రెండు రంగాల్లో క్షేత్రస్థాయి అత్యుత్తమ ఫలితాలను తేవడమే నా లక్ష్యం. ఆంధ్రప్రదేశ్లో మరో ముఖ్యమైన శాఖ రియల్ టైం గవర్నెన్స్ (%=+%). దీనిద్వారా కృత్రిమ మేధస్సు ఆధారిత పద్ధతులను అమలుచేయడం ద్వారా రైతులు, కూలీలు వంటి వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి వినియోగిస్తున్నాం. తద్వారా సమాజంలో వెనుకబడిన వర్గాల వారి ఆదాయం పెంచడమే లక్ష్యం. ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త అన్న మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన నినాదానికి కార్యరూపం ఇవ్వడమే మా ధ్యేయం. విజనరీ లీడర్ చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏదైనా ఒక నిర్ణయం తీసుకుంటే దానిని కచ్చితంగా అమలు చేస్తుంది. అటువంటి నిర్ణయం భారతదేశం, ప్రపంచానికి కూడా నమూనాగా మారుతుంది. మా లక్ష్యాలను అధిగమించేందుకు గూగుల్ మార్గదర్శకత్వం వహించి సహకరించాల్సిందిగా కోరుతున్నాను. విశాఖ ఏఐ హబ్ మన యువతను తర్వాత తరం సాంకేతిక విప్లవానికి సిద్ధంచేస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఎప్పటి నుంచో అధునాతన సాంకేతికతను ప్రోత్సహిస్తోంది. కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబుగారి నాయకత్వంలో మేం ఎల్లప్పుడూ ముందుంటాం, ఇప్పుడు మేం అదే చేస్తున్నాం. ఈ సరికొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఇప్పుడు 13 నెలల్లో మేము సాధించింది, వచ్చేసారి 12 నెలల్లోనే సాధిస్తాం. ఇది ఒక సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

సూర్య
విజయవాడ
బుధవారం
15 అక్టోబర్ 2025



# సంపాదకీయం

## వెండి 'రెండవ బంగారం'గా మారనుందా?

ఈ సంవత్సరం వెండి ధరలు వినియోగదారులను, వ్యాపారులను ఆశ్చర్యపరిచాయి. ఈ ఏడాది ఆరంభంలో కిలో వెండి ధర సుమారు ఒక లక్ష రూపాయలు ఉండగా, ఇప్పుడు పండుగల సమయానికి అది ఏకంగా 2,06,000 రూపాయల మార్కును చేరుకుంది. అంటే, కేవలం కొన్ని నెలల వ్యవధిలోనే వెండి విలువ దాదాపు 90 శాతం పెరిగింది. ఈ అనూహ్య పెరుగుదల ఒకవైపు ఉంటే, ప్రస్తుత పండుగల వేళ మార్కెట్లో వెండికి తీవ్ర కొరత ఏర్పడటం మరో ఆందోళన కలిగించే విషయం. దీపావళి, దసరా వంటి శుభకార్యాలకు, కానుకలకు వెండి వస్తువులను కొనుగోలు చేయడానికి ప్రజలు ఆసక్తి చూపినా, సరైన నిల్వలు లేక వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు.వెండి ధరలు బంగారం మాదిరిగా విపరీతంగా పెరగడానికి అనేక బలమైన ప్రపంచ మరియు దేశీయ కారణాలు ఉన్నాయి. వెండి అనేది రెండు రకాల ఉపయోగ ధర్మాలు ఉన్న లోహం. బంగారం కేవలం విలువైన లోహం గా మాత్రమే పరిగణించబడితే, వెండి విలువైన లోహంగా మరియు పారిశ్రామిక లోహంగా రెండింటికీ ఉపయోగపడుతుంది. అందుకే, వెండి ధర పెరుగుదలపై ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పనితీరు ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇటీవల, ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ అనుకూల సాంకేతికతలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ముఖ్యంగా సూర్య ఫలకాలు తయారీలో వెండి ఒక కీలకమైన భాగం. అలాగే, విద్యుత్ వాహనాలు, ఐదు-జీ సాంకేతికత మరియు అనేక ఎలక్ట్రానిక్ పరికరాల తయారీలో వెండి వాడకం విపరీతంగా పెరిగింది. ఈ పారిశ్రామిక అవసరం కారణంగానే వెండి ధర పెరుగుదల బంగారాన్ని మించిపోయింది.

ధరలు పెరగడానికి మరో ముఖ్య కారణం ధరల పెరుగుదల (ద్రవ్యోల్బణం) మరియు భౌగోళిక రాజకీయ అస్థిరత. ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణం, ఆర్థిక మాంద్యం భయాలు ఉన్నప్పుడు, పెట్టుబడిదారులు తమ సొమ్మును సురక్షితమైన ఆస్తులలో పెట్టుబడి పెట్టడానికి మొగ్గు చూపుతారు. ఈ క్రమంలోనే బంగారం మరియు వెండి వంటి విలువైన లోహాల కొనుగోలు పెరుగుతుంది. కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించవచ్చనే అంచనాలు కూడా వెండిని మరింత ఆకర్షణీయంగా మార్చాయి. దీనికి తోడు, భారతదేశంలో బంగారం మరియు వెండి దిగుమతి సుంకాలు అధికంగా ఉండటం, దేశీయ మార్కెట్లో నిల్వలు తగ్గడం, మరియు పండుగల సమయంలో కొనుగోళ్లు పెరగడం వంటి అంశాలు వెండి ధరను కిలోకు ఒక లక్షా ఎనభై తొమ్మిది వేల రూపాయల స్థాయికి చేర్చాయి. ఈ అధిక ధరలు మరియు కొరత పండుగల వేళ సాధారణ ప్రజలపై, చిన్న వ్యాపారులపై తీవ్ర భారాన్ని మోపుతున్నాయి.వెండి ధరలు అమాంతం పెరగడానికి, మార్కెట్లో కొరత ఏర్పడటానికి కేవలం పారిశ్రామిక అవసరాలు, పండుగల గిరాకీ మాత్రమే కారణాలు కావు. దీని వెనుక కొన్ని లోతైన ఆర్థిక మరియు సరఫరా సమస్యలు ఉన్నాయి. ఈ పరిస్థితిని అర్థం చేసుకోవడానికి, కొన్ని వెండి పెట్టుబడి నిధులు (సిల్వర్ ఈ టి ఎఫ్ లు ) కొత్త పెట్టుబడులను నిలిపివేయడం ఒక పెద్ద సూచిక. ఈ పెట్టుబడి నిధులు ప్రజల నుంచి డబ్బులు సేకరించి, ఆ మొత్తానికి సమానమైన భౌతిక వెండిని కొనుగోలు చేసి, నిల్వ చేస్తాయి. అయితే, మార్కెట్లో వెండికి కొరత ఏర్పడటం, ధరలు విపరీతంగా పెరగడం వంటి కారణాల వల్ల, నిధులు తమ పెట్టుబడిదారుల తరపున కొనుగోలు చేయడానికి తగినంత వెండి అందుబాటులో లేకపోవడం లేదా అత్యధిక ధరలకు కొనుగోలు చేయాల్సి రావడం వంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. అందుకే, మరింత నష్టపోకుండా ఉండేందుకు, కొత్తగా నిధులను స్వీకరించడం తాత్కాలికంగా ఆపేశాయి.

మరోవైపు, దేశంలోకి వెండి దిగుమతులు 42 శాతం వరకు పడిపోవడం పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది. వెండి ధర ప్రపంచవ్యాప్తంగా విపరీతంగా పెరగడం, మరియు భారత ప్రభుత్వం వెండిపై విధించే దిగుమతి సుంకం అధికంగా ఉండటం వల్ల, వ్యాపారులు ఎక్కువ ధరకు వెండిని కొని, అంతకంటే ఎక్కువ ధరకు అమ్మడం లాభదాయకంగా కనిపించడం లేదు. ముఖ్యంగా, విదేశాల నుంచి పెద్ద మొత్తంలో వెండిని దిగుమతి చేసుకునే బడా వ్యాపారులు, ధర స్థిరత్వం లేకపోవడం వల్ల నష్టాలు వస్తాయేమోననే భయంతో దిగుమతులను తగ్గించారు. దీని ఫలితంగానే, పండుగలకు పెరిగిన గిరాకీకి సరిపడా వెండి దేశీయంగా అందుబాటులో లేకుండా పోయింది.వెండి అపరిమితంగా లభిస్తున్నప్పటికీ ధరలు ఎందుకు పెరుగుతున్నాయి అనే ప్రశ్న ఇక్కడ కీలకమైనది. భూమిపై వెండి నిల్వలు బంగారంతో పోలిస్తే అధికంగా ఉన్నప్పటికీ, తవ్వకం ప్రక్రియ మరియు వెండి శుద్ధి ప్రక్రియ చాలా క్లిష్టమైనది. చాలా సందర్భాలలో, వెండి అనేది ప్రధానంగా రాగి, సీసం, జింక్ వంటి ఇతర లోహాల తవ్వకంలో ఉప-ఉత్పత్తి గా లభిస్తుంది. కాబట్టి, ఇతర లోహాల తవ్వకం తగ్గితే, వెండి ఉత్పత్తి కూడా తగ్గుతుంది. ప్రస్తుతం పారిశ్రామిక రంగం నుంచి సౌర ఫలకాల తయారీ, విద్యుత్ వాహనాలు మరియు ఎలక్ట్రానిక్స్ నుంచి వెండికి విపరీతమైన డిమాండ్ వచ్చింది. ఈ డిమాండ్ పెరుగుదలకు తగ్గట్టుగా, తవ్వకం మరియు శుద్ధి వేగం పెరగలేదు. దీంతో పాటు, పెద్ద సంస్థలు భవిష్యత్ అవసరాల కోసం పెద్ద మొత్తంలో వెండిని కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నాయి. ఈ కారణాల వల్ల, వాస్తవ సరఫరా తగ్గి, ధరలు అమాంతం పెరిగిపోయాయి. సారాంశంలో, వెండికి ఉన్న పారిశ్రామిక డిమాండ్ మరియు పెట్టుబడి డిమాండ్ రెండూ ఒకేసారి పెరగడం, దానికి తగిన సరఫరా లేకపోవడం వల్లనే ఈ అసాధారణ ధరల పెరుగుదల సంభవిస్తుంది.

సామాన్య ప్రజలు, ముఖ్యంగా మధ్యతరగతి వర్గాలు, బంగారం తర్వాత తమ సంపదను కాపాడుకోవడానికి మరియు పెంచుకోవడానికి ఎంచుకోవాల్సిన ఉత్తమ మార్గాలలో వెండి కూడా ఒకటిగా ఇప్పుడు నిరూపితమవుతోంది. చారిత్రక ధోరణులను బట్టి చూస్తే, బంగారం కంటే వెండి పెట్టుబడికి ఒక సురక్షితమైన మార్గంగా మారుతోంది. ఈ ఏడాది జనవరి 1, 2025న కిలో వెండి ధర సుమారు రూ. 1,00,000 ఉండగా, అక్టోబర్ 14, 2025 నాటికి అది సుమారు రూ. రెండు లక్షల ఆరు వేలు కు చేరుకుంది. అంటే, ఈ పది నెలల కాలంలో వెండి విలువ దాదాపు 106 శాతం శాతం పెరిగింది. ఇంత తక్కువ సమయంలో ఇంతటి పెరుగుదల నమోదు కావడం వెండిపై పెట్టుబడికి ఉన్న అపారమైన అవకాశాన్ని తెలియజేస్తుంది.సాధారణంగా, బంగారం ధరలు విపరీతంగా పెరిగినప్పుడు, ఆ లోహాన్ని కొనుగోలు చేయలేని ప్రజలు దానికి ప్రత్యామ్నాయంగా వెండి వైపు దృష్టి సారిస్తారు. ఈ ఏడాది బంగారం ధర కూడా పెరిగినప్పటికీ, దాని పెరుగుదల వేగం వెండితో పోలిస్తే తక్కువగా ఉంది. బంగారం ఇప్పుడు సామాన్యులకు అందుబాటులో లేనంత ఖరీదైన లోహంగా మారింది. అలాంటి సమయంలో, వెండి చాలా తక్కువ ఖర్చుతో ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయడానికి వీలు కల్పిస్తుంది. ఇది పెట్టుబడిదారులకు పెరుగుతున్న పారిశ్రామిక గిరాకీ యొక్క ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. సౌర ఫలకాలు, విద్యుత్ వాహనాలు వంటి పరిశ్రమల్లో వెండి వినియోగం పెరుగుతోంది కాబట్టి, దీర్ఘకాలంలో దీనికి నిరంతర గిరాకీ ఉంటుంది. ఈ పారిశ్రామిక బలం, ద్రవ్యోల్బణం భయాల మధ్య దాని విలువను నిలబెట్టుకోవడానికి సహాయపడుతుంది.

సామాన్యులు వెండిలో పెట్టుబడి పెట్టడానికి అనేక మార్గాలు అందుబాటులో ఉన్నాయి. స్వచ్ఛమైన వెండిని భౌతిక రూపంలో (కడ్డీలు, నాణేలు) కొనుగోలు చేసి, భవిష్యత్తు కోసం నిల్వ చేసుకోవచ్చు. ఇది అత్యంత సురక్షితమైన మార్గంగా పరిగణించబడుతుంది. లేదా, వెండి పెట్టుబడి నిధులు (ఈ టి ఎఫ్ లు ) ద్వారా కూడా పెట్టుబడి పెట్టవచ్చు, ఇవి సులభంగా కొనుగోలు మరియు అమ్మకం చేయడానికి వీలు కల్పిస్తాయి. ఏది ఏమైనప్పటికీ, చారిత్రక పెరుగుదల, అధిక పారిశ్రామిక వినియోగం మరియు బంగారం కంటే తక్కువ ధర వంటి కారణాల వల్ల, సామాన్య పెట్టుబడిదారుడు వెండిని ఒక సురక్షితమైన మరియు లాభదాయకమైన పెట్టుబడిగా పరిగణించవచ్చు. వెండి కేవలం సాంప్రదాయ ఆభరణాల లోహంగా మాత్రమే కాకుండా, ఈ రోజుల్లో రెండవ బంగారంగా మారుతోంది. ఈ ఏడాది ప్రారంభం నుండి అక్టోబర్ వరకు వెండి ధర దాదాపు 106 శాతం పెరిగింది. దీనికి ప్రధాన కారణం, వెండికి ఉన్న పారిశ్రామిక డిమాండ్ మరియు పెట్టుబడి డిమాండ్ రెండూ పెరగడమే. సౌర ఫలకాలు, విద్యుత్ వాహనాలు వంటి పర్యావరణ అనుకూల సాంకేతికతలలో వెండి వినియోగం విపరీతంగా పెరగడం వలన, దీనికి దీర్ఘకాలికంగా గిరాకీ ఉంటుంది అనే నమ్మకం బలపడింది. బంగారం ధరలు సామాన్యులకు అందుబాటులో లేని స్థాయికి చేరుకోవడంతో, ప్రజలు తమ సంపదను కాపాడుకోవడానికి, ద్రవ్యోల్బణం నుండి రక్షించుకోవడానికి వెండిని సురక్షితమైన మరియు లాభదాయకమైన పెట్టుబడి సాధనంగా పరిగణిస్తున్నారు. అందువల్ల, వెండికి ఉన్న వ్యూహాత్మక విలువ మరియు అధిక రాబడి కారణంగా, ఇది ప్రస్తుతం మార్కెట్లో రెండవ బంగారం అనే హోదాను స్థిరంగా దక్కించుకుంటోంది.

# చైనాకు ధీటుగా భారత్!



- కత్తిమీద సాము లా చైనా - భారత్ల మధ్య సంబంధాలు
- జాతీయ భద్రత, ఆర్థిక స్థిరత్వం కోసం భారత్ వ్యూహాత్మక అడుగులు
- చైనాపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కీలక ఖనిజాల నిల్వల పెంపు
- భారత హైటెక్ మరియు రక్షణ పరిశ్రమలకు భవిష్యత్తులో ఏర్పడే ముప్పుల నుంచి రక్షణ
- ప్రపంచ సరఫరా గొలుసును దెబ్బతీసిన చైనా ఎగుమతులపై అమెరికా ఆంక్షలు

తేజస్విని
హైదరాబాద్

ప్రపంచ వేదికపై భారత్ మరియు చైనా దేశాల మధ్య సంబంధాలు కత్తిమీద సాము లాంటివి. ఒకవైపు గాల్వాన్ లోయ లాంటి సరిహద్దు ఘర్షణలతో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, మరోవైపు ఇరు దేశాల మధ్య దౌత్య చర్చలు, వాణిజ్యం, విమాన సేవలు కొనసాగుతుండటం ప్రస్తుత ప్రపంచ రాజకీయాల్లో విచిత్రమైన పరిస్థితి. ఈ ద్వంద్వ వైఖరి మధ్యే, భారతదేశం తన జాతీయ భద్రత, ఆర్థిక స్థిరత్వం కోసం రెండు కీలకమైన వ్యూహాత్మక అడుగులు వేసింది. అందులో మొదటిది, ఆధునిక సాంకేతికతకు అత్యంత కీలకమైన అరుదైన భూగర్భ ఖనిజాల (రేర్ ఎర్త్ మినరల్స్ ) సరఫరా విషయంలో చైనాపై ఉన్న ఆధారపడటాన్ని తగ్గించడానికి కీలక ఖనిజాల నిల్వ కార్యక్రమాన్ని (నేషనల్ క్రిటికల్ మినరల్ స్టాక్ పైల్ -ఎన్ సి ఎం ఎస్) ప్రారంభించడం. స్మార్ట్ఫోన్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, రక్షణ పరికరాలకు అవసరమయ్యే ఈ ఖనిజాల ఉత్పత్తిలో ప్రపంచంలో దాదాపు 90% వాటా చైనాదే కావడంతో, దాని ఎగుమతి ఆంక్షలు ప్రపంచ సరఫరా గొలుసును దెబ్బతీశాయి. దీనికి ప్రతిగా, భారత్ తన దేశీయ అవసరాల కోసం కనీసం రెండు నెలలకు సరిపడా ఈ ఖనిజాలను నిల్వ చేయాలని, అలాగే దేశంలోనే వీటి తవ్వకం, ప్రాసెసింగ్ను ప్రోత్సహించడానికి రూ. 7,300 కోట్ల పీఎల్ఐ (పిఎల్ ఐ ) పథకాన్ని ప్రకటించింది. ఈ చర్య భారత హైటెక్ మరియు రక్షణ పరిశ్రమలకు భవిష్యత్తులో ఏర్పడే ముప్పుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఇక రెండవ కీలక అడుగు, చైనా టిబెట్లో బ్రహ్మపుత్ర నది (యార్లంగ్ త్సాంగ్పో)పై భారీ డ్యామ్ను నిర్మిస్తున్న నేపథ్యంలో, భారత్ కూడా దానికి దీటుగా ఒక మహా జలవిద్యుత్ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈశాన్య రాష్ట్రాల్లోని 12 ఉప-బేసిన్లలో 2047 నాటికి 208 పెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుల ద్వారా 76 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రణాళికకు రూ. 6.4 లక్షల కోట్ల (77 బిలియన్ డాలర్లు) భారీ వ్యయాన్ని అంచనా వేశారు. ఈ ప్రాజెక్టులు కేవలం భారతదేశ ఇంధన భద్రత లక్ష్యాన్ని చేరుకోవడానికి మాత్రమే కాకుండా, నదీ జలాలపై భారత్ తన ప్రాదేశిక హక్కును దృఢంగా నిరూపించుకోవడానికి మరియు వ్యూహాత్మకంగా ముఖ్యమైన సరిహద్దు ప్రాంతాలలో బలమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి కూడా కీలకం. ఈ రెండు నిర్ణయాలు చైనాకు పరోక్షంగా ఇచ్చిన బలమైన జవాబుగా నిలుస్తున్నాయి.

ఆధునిక సాంకేతిక ప్రపంచానికి అరుదైన భూగర్భ ఖనిజాలు కీలకమైనవి. స్మార్ట్ఫోన్లు, విద్యుత్ వాహనాలు, పవన యంత్రాలు, యుద్ధ విమానాలు, క్షిపణి వ్యవస్థల్లో ఉపయోగించే అత్యంత శక్తివంతమైన అయస్కాంతాల తయారీకి ఇవి తప్పనిసరి. అయితే, ఈ ఖనిజాల తవ్వకం మరియు శుద్ధి (ప్రాసెసింగ్) లో ప్రపంచంలో దాదాపు తొంభై శాతం వాటా చైనాదే కావడం మనకు ఒక సవాలు. ఇటీవల, చైనా ఈ ఖనిజాల ఎగుమతులపై ఆంక్షలు విధించడంతో, ప్రపంచ సరఫరా గొలుసు దెబ్బతింది. ఈ చర్య అంతర్జాతీయ రాజకీయాల్లో చైనా తన 'ఖనిజ ఆయుధాన్ని' ఉపయోగించుకోవడానికి సిద్ధంగా ఉందని తెలియజేస్తోంది. దీనికి ప్రతిస్పందనగా, భారత్ జాతీయ కీలక ఖనిజాల నిల్వ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రణాళిక వేసింది. ప్రారంభంలో, కనీసం రెండు నెలల వినియోగానికి సరిపడా అరుదైన భూగర్భ ఖనిజాలను నిల్వ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. సరఫరాలో ఆకస్మిక అవాంతరాలు ఏర్పడినా, దేశీయ తయారీ పరిశ్రమలకు, ముఖ్యంగా విద్యుత్ వాహనాలు మరియు రక్షణ రంగాలకు ఇబ్బంది లేకుండా చూడటమే దీని ముఖ్య ఉద్దేశం. అంతేకాక, భారత్ తన దేశీయ గనులను పూర్తిగా వినియోగించుకోవడానికి, శుద్ధి సాంకేతికతను అభివృద్ధి చేసుకోవడానికి సుమారు ఏడు వేల మూడు వందల కోట్ల రూపాయల ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకాన్ని కూడా ప్రవేశపెట్టింది. చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకుంటూ, భవిష్యత్ అత్యాధునిక సాంకేతిక పరిశ్రమలను కాపాడుకోవడానికి ఈ కీలక ఖనిజాల నిల్వ మొదటి మరియు అత్యంత ముఖ్యమైన వ్యూహాత్మక అడుగుగా నిలుస్తుంది.

మరోవైపు, చైనా టిబెట్లో బ్రహ్మపుత్ర నది ఎగువ ప్రాంతంలో భారీ ఆనకట్టను నిర్మిస్తోంది. దీని వల్ల దిగువ ప్రాంతంలో ఉన్న భారతదేశానికి, ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, అరుణాచల్ ప్రదేశ్లకు, నీటి ప్రవాహం తగ్గి భద్రతా ఆందోళన పెరుగుతోంది. దీనికి సమాధానంగా, భారతదేశం 2047 నాటికి ఈశాన్య రాష్ట్రాల్లోని పన్నెండు ఉప-బేసిన్లలో 208 పెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి సుమారు ఆరు లక్షల నలభై వేల కోట్ల రూపాయల భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టుల ద్వారా డెబ్బై ఆరు గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టులు కేవలం విద్యుత్ అవసరాలను తీర్చడమే కాకుండా, నదిపై భారత్ తన ప్రాంతీయ హక్కును గట్టిగా నిరూపించడానికి, చైనా చర్యలకు వ్యూహాత్మకంగా బదులివ్వడానికి కూడా తోడ్పడతాయి. ఇది ఒకవైపు ఇంధన భద్రత మరియు శిలాజేతర ఇంధన లక్ష్యాలను చేరుకోవడానికి ఉపయోగపడుతుంది. మరోవైపు, సరిహద్దు ప్రాంతాలలో బలమైన మౌలిక సదుపాయాలను నిర్మించడం ద్వారా జాతీయ భద్రతను కూడా పెంచుతుంది. ఈ రెండు వ్యూహాత్మక ప్రణాళికలు చైనాకు దీటుగా భారత్ తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాయి.

భారత్ మరియు చైనా మధ్య సంబంధం కేవలం రెండు పొరుగు దేశాల మధ్య ఉన్న బంధం కాదు, ఇది గత వేల సంవత్సరాల సాంస్కృతిక వారసత్వం మరియు గత ఏడు దశాబ్దాల భౌగోళిక-రాజకీయ ఘర్షణల సంక్లిష్టమైన మిశ్రమం. చారిత్రక కాలంలో, ఈ రెండు నాగరికతలు 'పట్టు రహదారి' ద్వారా వాణిజ్య, బౌద్ధ మతం ద్వారా ఆధ్యాత్మిక సంబంధాలను కొనసాగించాయి. 1950లో ఆధునిక దౌత్య సంబంధాలు ప్రారంభమైనప్పుడు, "హిందీ-చినీ భాయి భాయి" (భారతీయులు, చైనీయులు సోదరులు) అనే నినాదంతో ఇరు దేశాల మధ్య అపారమైన స్నేహపూర్వక వాతావరణం వెల్లివిరిసింది. 1954లో భారత్ మరియు చైనా పంచశీల సూత్రాలను ప్రకటించాయి, ఇవి శాంతియుత సహజీవనం కోసం ప్రపంచానికి ఒక మార్గదర్శకంగా నిలిచాయి. ఇదంతా ఒకవైపు సాగుతున్నప్పటికీ, తెరవెనుక చైనా చేపట్టిన టిబెట్ ఆక్రమణ మరియు సరిహద్దు సమస్యలు క్రమంగా ఉద్రిక్తతలను పెంచాయి. ముఖ్యంగా అక్సాయ్ చిన్ మరియు అరుణాచల్ ప్రదేశ్ ప్రాంతాలపై ఉన్న సరిహద్దు వివాదాల కారణంగా 1962లో జరిగిన భారత్-చైనా యుద్ధం ఈ స్నేహపూర్వక సంబంధానికి ఒక పెద్ద విఘాతం కలిగించింది. ఈ యుద్ధం దౌత్య సంబంధాలను దాదాపు స్తంభింపజేసింది.

అయినప్పటికీ, పూర్తి తెగతెంపులు కాలేదు. 1976లో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు తిరిగి పునరుద్ధరించబడ్డాయి. 1980ల చివరలో, భారత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ చైనా పర్యటనతో సంబంధాలు సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రయత్నాలు మొదలయ్యాయి. 1990లలో, సరిహద్దుల్లో శాంతి మరియు ప్రశాంతతను కాపాడటానికి పలు ఒప్పందాలపై సంతకాలు చేశారు, దీంతో సైనిక ఘర్షణలు లేకుండా సరిహద్దు సమస్యను కేవలం చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. ఇదే కాలంలో ఆర్థిక సంబంధాలు వేగంగా పుంజుకున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్యం భారీగా పెరిగి, చైనా భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వాముల్లో ఒకటిగా మారింది. ఒకవైపు సరిహద్దుల్లో శాంతి కోసం దౌత్యం కొనసాగుతున్నా, మరోవైపు చైనా తరచుగా సరిహద్దుల్లోకి చొచ్చుకురావడం, భారత భూభాగంపై వాదనలు చేయడం, ముఖ్యంగా అరుణాచల్ ప్రదేశ్ను తమ భూభాగంగా పదేపదే ప్రకటించడం ద్వారా ఉద్రిక్తతలను సజీవంగా ఉంచింది.

ప్రస్తుత పరిస్థితి కూడా ఇదే గందరగోళాన్ని ప్రతిబింబిస్తోంది. 2017లో జరిగిన డోక్లాం ప్రతిష్టంభన, ఆ తర్వాత 2020లో గాల్వాన్ లోయలో జరిగిన రక్తపాత ఘర్షణల ద్వారా సంబంధాలు మళ్లీ అగాధంలో పడ్డాయి. ఈ ఘర్షణల తర్వాత భారత్ చైనాకు వ్యతిరేకంగా అనేక మొబైల్ యాప్స్ నిషేధించింది, చైనా పెట్టుబడులపై ఆంక్షలు విధించింది. సైనిక స్థాయిలో ఉన్నతాధికారుల మధ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నా, ఇరు దేశాల సరిహద్దుల్లో ఇప్పటికీ వేలాది మంది సైనికులు మోహరించి ఉన్నారు. అయినప్పటికీ, దౌత్య ప్రయత్నాలు పూర్తిగా ఆగిపోలేదు. బ్రిక్స్, ఎస్సీఓ, జీ20 వంటి అంతర్జాతీయ వేదికలపై ప్రధాని మోదీ మరియు అధ్యక్షుడు జిన్పింగ్ కలుసుకుంటున్నారు. విమానయాన సేవలను తిరిగి ప్రారంభించడానికి, నాయకులు ఒకరినొకరు అభినందించుకోవడానికి సిద్ధపడుతున్నారు. ఈ విధంగా, భారత్-చైనా సంబంధాలు కేవలం ద్వైపాక్షిక సంబంధాలుగా మాత్రమే కాక, వ్యూహాత్మక పోటీ మరియు ప్రపంచ ఆర్థిక సహకారం మధ్య నలిగిపోతున్న ఒక ప్రత్యేకమైన సంక్లిష్టతను సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, దౌత్య మార్గాలు తెరిచి ఉన్నప్పటికీ, నమ్మకం మాత్రం సన్నగిల్లిందని స్పష్టమవుతోంది.

చరిత్రను పరిశీలిస్తే, చైనా భారతదేశానికి నమ్మదగిన భాగస్వామి కాదని స్పష్టమవుతుంది. ఆ దేశం తన విధానాలను ఎప్పుడూ స్వప్రయోజనాలు మరియు వ్యూహాత్మక లక్ష్యాలకు అనుగుణంగానే మార్చుకుంటుంది తప్ప, దౌత్య ఒప్పందాలు లేదా నమ్మకానికి విలువ ఇవ్వదు. దీనికి మొదటి ఉదాహరణ, 1954లో భారత్-చైనా కలిసి ప్రపంచానికి ప్రకటించిన పంచశీల సూత్రాల ఉల్లంఘన. ఇవి పరస్పర గౌరవం, జోక్యం చేసుకోకపోవడం వంటి అంశాలను నొక్కి చెప్పగా, కేవలం ఎనిమిదేళ్ల తర్వాత, 1962లో చైనా సరిహద్దు వివాదాలను సాకుగా చూపి భారతదేశంపై యుద్ధాన్ని ప్రకటించింది. ఈ సంఘటన దౌత్య ఒప్పందాలను కూడా తమ విస్తరణ లక్ష్యాల కోసం బలిస్తుందని నిరూపించింది. అంతేకాకుండా, టిబెట్ను ఆక్రమించుకోవడం ద్వారా భారత్కు నేరుగా సరిహద్దు సమస్యలను సృష్టించి, ఆ తర్వాత దలైలామాకు భారత్ ఆశ్రయం ఇవ్వడాన్ని సాకుగా వాడుకుని, అప్పటివరకు ఉన్న స్నేహపూర్వక వాతావరణాన్ని నాశనం చేసింది. భారత్తో సంబంధాలు కొనసాగిస్తున్నప్పటికీ, చైనా ఎప్పుడూ తన వ్యూహాత్మక అవసరం కోసం భారతదేశ ప్రధాన ప్రత్యర్థి అయిన పాకిస్తాన్కు నిరంతరంగా సైనిక, ఆర్థిక మరియు అణు సాంకేతిక మద్దతును అందిస్తూ వచ్చింది. ఐక్యరాజ్యసమితిలో అంతర్జాతీయ ఉగ్రవాదిగా మసూద్ అజార్ను ప్రకటించాలనే భారత ప్రయత్నాన్ని చైనా అడ్డుకోవడం కూడా, ప్రాంతీయ స్థిరత్వం కంటే భారతదేశాన్ని నిలువరించడమే దాని ముఖ్య లక్ష్యమని తేలింది.

ఆధునిక ఆర్థిక సంబంధాలలో కూడా చైనా వైఖరి స్వార్థపూరితంగానే ఉంది. ఇరు దేశాల మధ్య వాణిజ్యం భారీగా పెరిగినా, దానివల్ల లాభం మొత్తం చైనాకే దక్కుతోంది. భారతదేశానికి వాణిజ్య లోటు పెరిగి, చైనా వస్తువులపై ఆధారపడటం తప్పడం లేదు. భారత మార్కెట్ను వినియోగించుకుంటున్న చైనా, మన దేశానికి సాంకేతికతను బదిలీ చేయడానికి లేదా పెట్టుబడులు పెట్టడానికి నిజాయితీగా కృషి చేయదు. ఇక సరిహద్దుల్లో శాంతి ఒప్పందాలు ఉన్నప్పటికీ, చైనా తరచుగా సరిహద్దు రేఖను (ఎల్ ఏ సి) ఉల్లంఘిస్తూ చొరబడుతూనే ఉంది. 2017 డోక్లాం మరియు 2020 గాల్వాన్ ఘర్షణలు ఈ ఉల్లంఘనల తీవ్రతను ప్రపంచానికి చూపాయి. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుంటామని చెబుతూనే, సైనిక ఒత్తిడి పెంచడం చైనా యొక్క లక్షణంగా మారింది. అంతర్జాతీయంగా చూసినా, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారతదేశానికి శాశ్వత సభ్యత్వం ఇవ్వాలనే ప్రయత్నాలకు చైనా తరచుగా అడ్డుపడుతూనే ఉంటుంది. దీనిని బట్టి, ప్రపంచ వేదికపై భారతదేశ పాత్ర పెరుగుదలను అది ఏమాత్రం సహించదని అర్థమవుతోంది. కాబట్టి, చైనా తన జాతీయ శక్తిని మరియు ప్రపంచ ఆధిపత్యాన్ని పెంచుకోవడానికి మాత్రమే దౌత్యాన్ని ఒక సాధనంగా ఉపయోగిస్తుంది తప్ప, అది నమ్మదగిన భాగస్వామిగా వ్యవహరించదు. అందుకే, భారతదేశం చైనాను ఒక వ్యూహాత్మక పోటీదారుగా కూడా పరిగణించడం సరైన వైఖరి.

భారతదేశంలో అరుదైన భూగర్భ ఖనిజాలు ముఖ్యంగా ఏడు రాష్ట్రాలలో అందుబాటులో ఉన్నాయి. ఇందులో ముఖ్యమైనవి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్ మరియు గుజరాత్. ఈ రాష్ట్రాల్లోని తీర ప్రాంత ఇసుక నిల్వల్లో, కొన్ని అంతర్భూభాగాల్లో ఈ ఖనిజాలు విస్తరించి ఉన్నాయి. ప్రపంచ సాంకేతిక రంగంలో చైనా ఆధిపత్యాన్ని ఎదుర్కోవాలంటే, భారత్ ఈ నిల్వలను వెంటనే వెలికి తీయడంపై పూర్తి దృష్టి పెట్టాలి. దీని కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తక్షణ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలి. గనుల తవ్వకం అనుమతుల మంజూరు ప్రక్రియను సులభతరం చేయాలి, పర్యావరణ అనుమతులను వేగవంతం చేయాలి. చట్టపరమైన చిక్కులను తగ్గించి, ఈ రంగంలోకి ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించేందుకు పారదర్శక విధానాలను రూపొందించాలి. ఈ ఖనిజాల వెలికితీత మరియు శుద్ధి (ప్రాసెసింగ్) కర్మాగారాల ఏర్పాటుకు పెట్టుబడిదారులకు పన్ను రాయితీలు, ఉత్పత్తికి అనుసంధానమైన ప్రోత్సాహక పథకాలు ప్రకటించడం ద్వారా దేశీయ మరియు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం అత్యంత ముఖ్యం. అంతేకాకుండా, అంతర్జాతీయంగా ఈ ఖనిజాల కోసం వెతుకుతున్న జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలు కుదుర్చుకోవడం ద్వారా, తవ్వకం మరియు శుద్ధి సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందవచ్చు, మార్కెట్కు భరోసా లభిస్తుంది. ఈ రంగంలో చైనా సాధించిన అపారమైన విజయానికి దాని విశిష్ట నిర్వహణ నమూనా ప్రధాన కారణం. చైనా కేవలం ఖనిజాలను తవ్వడంతోనే ఆగిపోలేదుబీ అది వాటిని శుద్ధి చేయడం మరియు సరఫరా గొలుసు పై పూర్తి నియంత్రణ సాధించింది. చైనా నమూనాలో ముఖ్యమైన అంశం ఏమిటంటే, అది ఈ ఖనిజాల వెలికితీతను చవకైన శ్రమ శక్తితో మరియు సులువైన పర్యావరణ నిబంధనలతో భారీగా నిర్వహించింది. ముఖ్యంగా, చైనా ప్రభుత్వం దీర్ఘకాలిక జాతీయ వ్యూహంతో పనిచేసింది. ఈ ఖనిజాల శుద్ధి మరియు అయస్కాంతాల తయారీ పరిశ్రమలకు భారీగా ప్రభుత్వ రాయితీలు ఇచ్చింది. తద్వారా ప్రపంచంలో ఏ దేశమూ పోటీ పడలేని స్థాయిలో తక్కువ ధరలకు ఉత్పత్తులను అందించగలిగింది. ఈ మొత్తం సరఫరా గొలుసును కేంద్రీకృతం చేసి, ఈ ఖనిజాల ఉత్పత్తిని ప్రభుత్వ ఆధీనంలోని కొన్ని దిగ్గజ సంస్థలకు అప్పగించింది. దీంతో, ప్రపంచంలోనే అరుదైన ఖనిజాల శుద్ధి మరియు పరిష్కరణకు ఏకైక కేంద్రంగా చైనా నిలబడింది. భారతదేశం కూడా కేవలం తవ్వకంపైనే కాకుండా, శుద్ధి సాంకేతికతను అభివృద్ధి చేయడం మరియు పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రిస్తూనే తక్కువ ఖర్చుతో ఉత్పత్తిని సాధించడంపై దృష్టి సారిస్తేనే, చైనాకు దీటుగా ప్రపంచ మార్కెట్లో నిలబడగలుగుతుంది. లేదంటే, భారత్ కేవలం ముడి ఖనిజాలను చైనాకు అమ్మే దేశంగానే మిగిలిపోతుంది.

భారత్-చైనా సంబంధాల సంక్లిష్ట చరిత్ర, సరిహద్దు వివాదాలు మరియు వ్యూహాత్మక పోటీ నేపథ్యంలో, చైనా నమ్మదగిన భాగస్వామి కాదనే చారిత్రక సత్యాన్ని భారతదేశం ఎప్పుడూ గుర్తుపెట్టుకోవాలి. పంచశీల సూత్రాల ఉల్లంఘన నుండి నేటి గాల్వాన్ ఘర్షణల వరకు చైనా ప్రదర్శించిన వైఖరి, ఆ దేశం కేవలం తన స్వప్రయోజనాలకు మరియు ప్రపంచ ఆధిపత్య లక్ష్యాలకు మాత్రమే విలువ ఇస్తుందని స్పష్టం చేస్తోంది.ఈ నేపథ్యంలో, భారతదేశం అరుదైన భూగర్భ ఖనిజాల నిల్వ మరియు బ్రహ్మపుత్ర నదిపై జలవిద్యుత్ మహాప్రణాళిక వంటి చర్యల ద్వారా చైనా సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా, అరుదైన ఖనిజాల విషయంలో చైనా ఏ విధంగా శుద్ధి (ప్రాసెసింగ్) మరియు సరఫరా గొలుసుపై పూర్తి నియంత్రణ సాధించిందో గమనించి, భారత్ కూడా తన ఏడు రాష్ట్రాల్లోని నిల్వలను త్వరితగతిన వెలికి తీయడంపై, సాంకేతికతను అభివృద్ధి చేసుకోవడంపై దృష్టి సారించాలి.

భారతదేశం కేవలం సరిహద్దులను సైనికపరంగా కాపాడుకోవడం మాత్రమే కాకుండా, ఆర్థికంగా, సాంకేతికంగా మరియు దౌత్యపరంగా బలంగా ఎదగాలి. మేడ్ ఇన్ ఇండియా ద్వారా తయారీ రంగాన్ని బలోపేతం చేసి, సాఫ్ట్వేర్ మరియు సైబర్ రంగాలలో తన శక్తిని రెట్టింపు చేయాలి. క్వాడ్ వంటి దౌత్య కూటముల ద్వారా ప్రపంచ మద్దతును కూడగట్టాలి. ఆత్మవిశ్వాసం, అంకితభావం మరియు దీర్ఘకాలిక వ్యూహంతో ముందుకు సాగినప్పుడే, భారత్ చైనాను సమర్థవంతంగా ఎదుర్కొని, 21వ శతాబ్దంలో తిరుగులేని ప్రపంచ శక్తిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకోగలదు. ఈ పోటీ కేవలం ఒక సవాలు కాదు, భారతదేశానికి తన శక్తిని ప్రపంచానికి చాటి చెప్పడానికి లభించిన ఒక గొప్ప అవకాశం.

# బిసిల విషయంలో రాజకీయ పార్టీలు అన్నీ దోషులే

కైలసాని శివప్రసాద్
9440203999

బిసి కులాల వారందరికీ చేతి వృత్తులే జీవనాధారం. కొద్ది కాలంగా చేతి వృత్తులు అంతరించి పోతూ ఉండడం మరియు చేతి వృత్తులలోకి వివిధ కార్పొరేట్ సంస్థలు ప్రవేశించడం తో బిసి ల బ్రతుకులు ఆగమ్యగోచరంగా మారాయి. నానాటికీ దిగ జారిపోతున్న బిసి ల బ్రతుకులు గాడిన పెట్టవలసిన బాధ్యత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో పాటూ అన్ని రాజకీయ పార్టీలపై ఉందని కచ్చితంగా చెప్పవచ్చు. కానీ అందుకు విరుద్దంగా ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు బిసిలను ఓటర్లుగానే చూస్తున్నాయనేది నిర్వివాద అంశం. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలు బిసిలను స్మరిస్తూ వారి ఓట్ల కొరకూ అనేక అసాధారణ హామీలు రాజకీయ పార్టీలు ఇస్తూ ఉన్నాయి. ఎన్నికల ముగిసిన వెంటనే అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో బిసిలకు తాము ఇచ్చిన హామీలు అటకెక్కించడం,వాటి సాధన కొరకు బిసి లు రోడ్డెక్కడం పరిపాటిగా మారింది. ఆకోవలోకి చెందిందే ప్రస్తుతం తెలంగాణా రాష్ట్రంలో చెలరేగిన బిసి రిజర్వేషన్ల దుమారం. 2023 లో జరిగిన సాధారణ ఎన్నికల సమయంలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ అదిష్టానం స్పష్టమైన హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు బిసి రిజర్వేషన్ల పెంపు విషయంలో జరిగిన తంతు అంతా చాలా హాస్యాస్పదంగా, ఆశ్చర్యకరంగా కనిపిస్తూ ఉంది. వాస్తవంగా రాజ్యాంగ పరంగా షెడ్యూల్డ్ 9 లో పొందు పరచినప్పుడే కుల రిజర్వేషన్లకు అధికారికంగా గుర్తింపు, రక్షణ, జీవం ఉంటాయనేది నిర్వివాద అంశం. అత్యున్నత న్యాయ స్థానాలలో ఇటీవలి కాలంలో వివిధ రాష్ట్రాల కుల రిజర్వేషన్లపై వెలువడిన తీర్పులు అందుకు ఉదాహరణలు గా అనేకం కనిపిస్తూ ఉన్నాయి. యం.ఆర్. బాలాజీ మరియు మైసూర్ స్టేట్ మధ్య 1962 లో జరిగిన కేసులో మొట్ట మొదటిగా రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఉండాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. తరివాత ఇంద్ర సాహ్ని మరియు యూనియన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మధ్య జరిగిన కేసులో కూడా 1992 లో 9 మంది సుప్రీం కోర్టు న్యాయ మూర్తుల బృందం అదే విధమైన తీర్పును వెలువరించింది. అదే తీర్పులో 50 శాతం పరిమితి సంపూర్ణమైనది కాదని, అసాధారణ పరిస్థితులలో రిజర్వేషన్లు పెంచుకోవచ్చని కూడా పొందు పరిచారు. అసాధారణ పరిస్థితులలో రిజర్వేషన్లు పెంచుకోవచ్చు అనే వ్యాఖ్యలు ప్రామాణికంగా తీసుకుని అనేక రాష్ట్రాలు తమ రాష్ట్రాలలో 50 శాతం మించి రిజర్వేషన్లను పెంచుకున్నాయి. కానీ వాటికి న్యాయ స్థానాలలో చుక్కెదురు కావడం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పట్లో అధికారంలో ఉన్న ఇదే కాంగ్రెస్ పార్టీ 2005 లో ముస్లీములకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించింది. ఆ అయిదు శాతం రిజర్వేషన్ల వలన రాష్ట్రంలో రిజర్వేషన్లు 50 శాతం మించుతున్నాయని హై కోర్ట్ దానిని తిరస్కరించింది. అప్పటికే 46 శాతం రిజర్వేషన్లు రాష్ట్రంలో మనుగడలో ఉన్నాయి. దాంతో 50 శాతానికి కేవలం ఒక శాతం అధికంగా ఉన్నందువలన ఆ ఒక శాతం తగ్గించి 4 శాతం ముస్లీం రిజర్వేషన్లను అప్పటి ప్రభుత్వం అమలు చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం 2018 లో మారాఠాలకు 16 శాతం రిజర్వేషన్లు కల్పించింది. ఆ రిజర్వేషన్లను మహారాష్ట్ర హై కోర్ట్ కొట్టి వేసింది. సుప్రీం కోర్ట్ కూడా ఆ రిజర్వేషన్లను 2021లో తిరస్కరించింది. కానీ 1994 లో పి.వి.నరసింహా రావు ప్రభుత్వం భారత రాజ్యాంగం లోని షెడ్యూల్డ్ 9 లో పొందుపరచడం వలన తమిళనాడు రాష్ట్రంలో కొనసాగిస్తున్న 69 శాతం రిజర్వేషన్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పోయింది. అదేవిధంగా అధికరణ 15(5) మరియు 16(5) ప్రకారం 103 రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్థికంగా వెనుక బడిన తరగతులకు (ఇ.డబ్ల్యూ.యస్) 10 శాతం రిజర్వేషన్లను 2022 లో నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కల్పించింది. దాంతో ఈ రిజర్వేషన్ల మనుగడకు కూడా ఎటువంటి అడ్డంకులు కలగడం లేదు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వంలోని అపార అనుభవం కలిగిన న్యాయవాదులకు, సుదీర్ఘ పాలనా అనుభవంతో పాటూ విషయ పరిజ్ఞానం అన్ని రంగాలపై అత్యధికంగా ఉన్న బ్యూరోకాట్లకు, దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన పాలకులకు ఈ విషయాలన్నీ తెలియవు అంటే ఎవరైనా నమ్మగలరా? ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటూ యావత్తు భారతదేశంలో 55 శాతం పైగా ఉన్న వెనుకబడిన తరగతి జాతులు (బిసి) స్వతంత్ర భారత్ ఆవిర్భవించి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా ఇంకా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉండి పోవడంలో దోషులు అన్ని ప్రాంతీయ, జాతీయ రాజకీయ పార్టీలే అయినా! ప్రధాన దోషులు మాత్రం కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలే అని కచ్చితంగా చెప్పవచ్చు.స్వాతంత్ర్యం లభించిన నాటి నుండి దాదాపు కాంగ్రెస్, బిజెపి లే కేంద్రంలో అధికారాన్ని అనుభవించాయి. ముఖ్యంగా స్వతంత్ర భారత్ లో అత్యధిక కాలం కేంద్రాన్ని ఏలింది కాంగ్రెస్ పార్టీనే. కానీ కాంగ్రెస్ పార్టీ బిసిలకు చేసింది శూన్యమనే చెప్పాలి. జనతా పార్టీకి చెందిన మురార్జీ దేశాయ్ ప్రధానిగా ఉన్న సమయంలో దేశ వ్యాప్తంగా ఉన్న వెనుకబడిన తరగతి జాతుల(ఓబిసి)కు రాజ్యాంగం ద్వారా సామాజికంగా,ఆర్థికంగా న్యాయం చేయాలనే సదుద్దేశ్యంతో 1979 జనవరి 1 న మండల కమీషన్ ను ఏర్పాటు చేశారు. ఆ మండల్ కమీషన్ తమ రిపోర్టును 1980 డిసెంబర్ 31 న కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఆ సమయంలో జనతా పార్టీ సెకులర్ కు చెందిన చరణ్ సింగ్ దేశ ప్రధానిగా ఉన్నారు. కేవలం 170 రోజులు మాత్రమే దేశానికి ప్రధానిగా వ్యవహించినందు వలన చరణ్ సింగ్ మండల్ కమీషన్ రిపోర్ట్ పై ఏమీ చర్యలు తీసుకోలేక పోయారు. ఆ తారువాత 1980 జనవరి 14 నుంచి సుమారు దశాబ్దం పాటూ ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల నాయకత్వాలలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం అనుభవించింది. ఆసమయంలో వారిరువురూ మండల్ కమీషన్ రిపోర్ట్ ను చూసిన దాఖలాలు లేవు. ఒక విధంగా చెప్పాలంటే వారిరువురూ మండల కమీషన్ రిపోర్ట్ ను అటకెక్కించారనే చెప్పాలి. తరువాత నేషనల్ ఫ్రంట్ కు చెందిన వి.పి.సింగ్ ప్రధానిగా బాధ్యలు స్వీకరించిన వెంటనే 1990 ఆగస్టు లో మండల్ కమీషన్ ను ఆమోదించి దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించారు. సుప్రీం కోర్టు కూడా ఓబిసి రిజర్వేషన్లు సమర్ధించి వాటిని అమలు చేయమని 1992 నవంబర్ 16 న అప్పటి కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.1993 నుంచి ఓబిసి రిజర్వేషన్లు అమలులోకి వచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 38 సంవత్సరాలు, ప్రస్తుత తెలంగాణా రాష్ట్రంలో 22 నెలలు వెరసి సుమారు నాలుగు దశాబ్దాలు కాంగ్రెస్ పార్టీ అదికారం అనుభవించింది.ఆ సమయంలో అవకాశం ఉన్నా ఒక్క బిసి ని కూడా ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టలేదు. ఈ పరిణామాలన్నీ పరిశీలిస్తే బిసి ల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చులకనభావం సామాన్యమానవునికి సైతం సులభంగా అర్ధమవుతుంది. కాంగ్రెస్ పార్టీ తారువాత దేశాన్ని ఎక్కువ కాలం పరిపాలించిన పార్టీ భారతీయ జనతా పార్టీ.గత 11 సంవత్సరాలుగా భారతదేశంలో బిజెపినే అధికారంలో ఉంది. దేశాన్ని ఎన్నో దశాబ్దాలు, శతాబ్దాల నుంచి పట్టి పీడిస్తున్న అనేక జటిల సమస్యలకు బిజెపి ప్రభుత్వం పరిష్కారం చూపింది. దేశంలో 15 శాతం ఉన్న అగ్రవర్ణాల వారికి 10 శాతం ఇడబ్ల్యూయస్ రిజర్వేషన్లు కల్పించింది. 15 శాతం ఉన్న అగ్రవర్ణాల వారిలో ఇడబ్ల్యూయస్ రిజర్వేషన్లకు అర్హులైన పేదలు 8 శాతం మించి ఉండరని అనేక గణాంకాలు తెలియ చేస్తున్నాయి. అయినా బిజెపి ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు ఎందుకు కేటాయించిందో పాలకులకే తెలియాలి. దశాబ్దాల తరబడి పెండింగ్ లో ఉన్న చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లును 2023 లో బిజెపి ప్రభుత్వం సునాయాసంగా గట్టెక్కించింది.50 శాతం ఉన్న మహిళలకు చట్టసభల్లో 33.3 శాతం రిజర్వేషన్లు కల్పించబడింది. ఈ మహిళా బిల్లులో యస్.సి,యస్.టి లకు రిజర్వేషన్లు కేటాయించి బిసిలను విస్మరించారు. అదేవిధంగా 55 శాతం పైగా ఉన్న బిసి లు తమకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించమని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించమని, ప్రత్యేక బడ్జెట్ కేటాయించమని, ప్రభుత్వ ఉద్యోగాల ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించమని దశాబ్దాల నుంచి ప్రభుత్వాలను కోరుతున్నారు. వీటిపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నామ మాత్రంగా నైనా స్పందిన దాఖలాలు లేవు.తెలంగాణాలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎన్నికల సమయంలో బిసిని ప్రకటించారు. ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా అగ్రవర్ణాల వ్యక్తిని నియమించారు.బిసిల పట్ల కాంగ్రెస్ ను మించి చులకనభావం బిజెపి పెద్దలకు ఉన్నట్లు ఈ పరిణామాలన్నీ స్పష్టంగా తేటతెల్లం చేస్తున్నాయి.ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న సమయంలో పనిముట్లు, గొర్రెలు,బర్రెలు లాంటి వాటితో పాటూ తమ వార్షిక బడ్జెట్లలో కొద్ది మొత్తాన్ని బిసిల సంక్షేమానికి కేటాయించి వాటితోనే తాము బిసిలను ఉద్ధరిస్తున్నట్లు చెప్పుకుంటూ ఉంటాయి.వాస్తవంగా 55 శాతం పైగా ఉన్న బిసి లకు వాటి వలన తాత్కాలిక ఉపశమనం కూడా లభించదు. వాటి వలన నిజంగా బిసిలకు మేలు జరిగేటట్లు ఉంటే బిసిల బ్రతుకులు ఎందుకు ఇంకా దుర్భరంగా ఉన్నాయి? యస్.సి,యస్.టి,అగ్రవర్ణాల పేదలు వారి జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారు. కానీ జనాభాలో సగానికి పైగా ఉన్న బిసి లు మాత్రం స్వాతంత్ర్య భారతదేశం ఆవిర్భవించి ఎనిమిది దశాబ్దాలు కావసున్నా ఇంకా కటిక పేదరికాన్ని అనుభవిస్తున్నారు. రాజ్యాంగ పరంగా ఫలాలు అందించినప్పుడే బిసిలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ది చెందుతారు. అందుకు చిత్తశుద్ధతో కృషిచేసిన పార్టీలకే బిసిల పట్ల నిజమైన ప్రేమ ఉన్నట్లు.

## అపోలో హాస్పిటల్స్ గ్లోబల్ ఆరోగ్య సంభాషణ 2026

హైదరాబాద్‌లో 2026 జనవరి 30, 31 తేదీలలో జరగనున్న అంతర్జాతీయ ఆరోగ్య సంభాషణ (ఐహెచ్‌డీ) 2026 సదస్సు 'గ్లోబల్ వాయిసెస్ వన్ విజన్' అనే థీమ్‌ను తీసుకున్నారు. ఈ సదస్సు రోగి కేంద్రిత, సాంకేతికత ఆధారిత ఆరోగ్య సంరక్షణ అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైద్య నిపుణులు, ఆవిష్కర్తలు, ఆరోగ్య విధాన రూపకర్తలను ఒకే వేదికపైకి తీసుకురానుంది. ఇందులో భద్రతా నమూనాలు, డిజిటల్ పరివర్తన, ఆసుపత్రుల్లో అత్యుత్తమ సేవలపై ప్రధానంగా చర్చలు జరుగుతాయి.
ఈ సదస్సులో ఐదు ప్రధాన సమావేశాలు ఉండనున్నాయి. రోగుల భద్రతపై ఐపీఎస్‌సీ, ఆసుపత్రి కార్యకలాపాలపై హెూప్, ఆరోగ్య రంగంలో డిజిటల్ పరిష్కారాలపై టీహెచ్ఐటీ, వైద్య శిక్షణకు క్లినోవేట్, అంతేగాక స్టార్టప్‌ల కోసం ప్రత్యేకంగా టిహెచ్ఎన్ఎక్స్ అనే వేదికను కూడా ప్రారంభించనున్నారు. దీని ద్వారా డాక్టర్లు, పరిశోధకులు, యువ ఆవిష్కర్తలకు ఒక పరస్పర మార్పిడి వేదిక ఏర్పడనుంది.
ఈ సమావేశంలో రోగుల భద్రత సమస్యలకు పరిష్కారాలు కనుగొనేందుకు 'సేఫ్-ఏ-థాన్' అనే పోటీని నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైద్య నిపుణులు, సంస్థలు ఈ వేదిక ద్వారా తమ అనుభవాలను పంచుకుంటారు. సమకాలీన సాంకేతికతతో పాటు, మానవీయ విలువలను కలిపి, ఆరోగ్య రంగ భవిష్యత్తును నూతన దిశలో తీసుకెళ్లే దిశగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది.
ఈ సమావేశంలో 'సేఫ్-ఏ-థాన్' అనే ఒక పోటీని నిర్వహిస్తారు. ఇది ఒక సహకార సవాలు. దీని లక్ష్యం ఏంటంటే.. మన జీవితంలో ఎదురయ్యే రోగి భద్రత సమస్యలను పరిష్కరించడానికి తెలివైన, సులభంగా అమలు చేయదగిన, తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాలను కనుగొనడం.
అంతేకాకుండా, ఈ సదస్సులో భారతదేశపు మొట్టమొదటి డిజిటల్ హెల్త్ స్టార్టప్ కమ్యూనిటీ అయిన టి.హెచ్.ఎన్.ఎక్స్ (టెక్నాలజీ %ఢ% హెల్త్‌కేర్ నెట్‌వర్క్ ఎక్స్ఛేంజ్) ను కూడా ప్రారంభిస్తారు. ఇందులో పిచ్ డేలు, నిధుల అవకాశాలు, పెట్టుబడిదారులతో సంభాషణలు వంటి కార్యక్రమాలు ఉంటాయి.ఎన్నో ఏళ్లుగా.. అంతర్జాతీయ ఆరోగ్య సంభాషణ... ప్రజారోగ్య నాయకులు, సాంకేతిక ఆవిష్కర్తలు, వైద్యులు (క్లినిషియన్లు), రోగుల తరఫున మాట్లాడేవారి మధ్య ఒక చురుకైన, ఉత్సాహభరితమైన భావాల మార్పిడిని సృష్టించింది. హైదరాబాద్‌లో జరిగే 2026 ఎడిషన్ కూడా ఈ వారసత్వాన్ని కొనసాగిస్తుంది.

The International Health Dialogue

### ధనత్రయోదశి స్పెషల్: ఫోన్‌పే డిజిటల్ గోల్డ్ క్యాష్‌బ్యాక్ ఆఫర్

PhonePe

ఈ ధనత్రయోదశి పర్వదినం సందర్భంగా, ఫోన్‌పే వినియోగదారులకు ఒక ప్రత్యేక ఆఫర్ తీసుకొచ్చింది ు 24 కె డిజిటల్ గోల్డ్‌పై ఫ్లాట్ 2% క్యాష్‌బ్యాక్ (గరిష్ఠంగా ₹2000 వరకూ)! అక్టోబర్ 18, 2025న ఒక్కసారి చేసే ₹2000 లేదా అంతకంటే ఎక్కువ విలువ గల గోల్డ్ కొనుగోలుపై ఈ ఆఫర్ వర్తిస్తుంది. వినియోగదారులు ఎంఎంటిసి-పిఎఎంపి, సేఫ్ గోల్డ్, క్యారట్‌లేన్ వంటి విశ్వసనీయ సంస్థల నుండి 99.99% స్వచ్ఛత గల గోల్డ్‌ను కొనుగోలు చేయవచ్చు. ఈ డిజిటల్ గోల్డ్‌ను లిరోజూ లేదా నెలకు ఒకసారి సిప్ రూపంలోనూ పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. కనీసం ₹5 నుంచే మొదలు పెట్టవచ్చు.ఫోన్‌పే వినియోగదారుల కోసం డిజిటల్ గోల్డ్ కొనుగోలు ప్రక్రియను చాలా సులభంగా మార్చింది. హోమ్‌పేజీలోని "డిజిటల్ గోల్డ్" ఐకాన్‌పై క్లిక్ చేసి, "రూ.లలో కొనండి" ఎంపికతో ముందుకెళ్లి ₹2000 విలువ గల గోల్డ్‌ను ఎంపిక చేసి, చెల్లింపుతో ఆర్డర్‌ను పూర్తి చేయవచ్చు. కొనుగోలు చేసిన గోల్డ్‌ను ఎప్పుడైనా అమ్ముకోవచ్చు, ఆ డబ్బు నేరుగా బ్యాంక్ ఖాతాలో జమవుతుంది. ఫోన్‌పే ఈ ఆఫర్ ద్వారా వినియోగదారులను డిజిటల్ పెట్టుబడులవైపు ప్రోత్సహిస్తున్నది, అదేవిధంగా పండుగ కాలంలో ధనసంపత్తి సంపాదించడానికి చక్కటి అవకాశం కూడా ఇస్తోంది.

### సమానత్వం, నైపుణ్యాలు, నిలుపుదలతో భారత కార్మికుల అభివృద్ధి



2025లో భారతీయ ఉద్యోగులు పని-జీవిత సమతుల్యతను ముఖ్యం గా భావిస్తున్నప్పటికీ, వారి అంచనాలు విస్తరిస్తున్నాయి. జెనరేషన్ జెడ్ మరియు మిలెనియల్స్ తరాలు సమానత్వాన్ని అత్యంత ప్రాధాన్యంగా పేర్కొంటున్నాయి. వారు జీతం కంటే పని ప్రదేశం సమానత్వాన్ని, అభివృద్ధి అవకాశాలను, మరియు సంస్థ విలువలను ఎక్కువగా చూస్తున్నారు. ఉద్యోగ మార్పు ధోరణులు పెరుగుతున్నాయి, ముఖ్యంగా యువతలో ఇది స్పష్టంగా కనిపిస్తోంది. అనేకరు మంచి అభివృద్ధి అవకాశాలు, పనిలో అనువుదనం మరియు సంస్థ విలువలతో కూడిన వాతావరణాన్ని కోరుకుంటున్నారు. ఉద్యోగులు కనిపించే ఇన్‌క్లూజన్ కార్యక్రమాలకు మెచ్చుకున్నప్పటికీ, స్ట్రక్చరల్ చేంజెస్ లేకపోవడం వల్ల అసమానతలు కొనసాగుతున్నాయి.రీస్కిల్లింగ్ ప్రాధాన్యత పెరుగుతోంది, చాలా మంది ఉద్యోగులు దీన్ని కెరీర్ భద్రతకు మూలంగా భావిస్తున్నారు. జ్ఞానం పెంచుకోవడం, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మారడం కోసం నిరంతర విద్య అవసరమవుతోంది. అలాగే, ఏఐ వాడకం పెరుగుతున్నా, ఉద్యోగ భద్రతపై భయాలు పెరుగుతున్నాయి, ముఖ్యంగా వయోజనులలో. మొత్తంగా, భారత ఉద్యోగులు స్ఫూర్తితో ఉన్నా, వారి ప్రేరణ స్థిరంగా ఉండాలంటే సంస్థలు వారితో సహానుభూతితో ఉండాలి, అభివృద్ధి అవకాశాలు కల్పించాలి, మరియు విలువలతో నడిచే నాయకత్వాన్ని అందించాలి. భావితరాల ఆకర్షణ కోసం సంస్థలు ఇప్పటి నుంచే మారాల్సిన అవసరం ఉంది.

## ఇంటెగ్రిస్ మెడ్‌టెక్ ఐపిఓకి దరఖాస్తు

integris Medtech

ఎవర్‌స్టోన్ క్యాపిటల్ మద్దతుతో ఉన్న ఇంటెగ్రిస్ మెడ్‌టెక్ లిమిటెడ్, 2025 ఆర్థిక సంవత్సరానికి కార్యకలాప ఆదాయ పరంగా భారత్‌లో రెండవ అతిపెద్ద మెడికల్ టెక్నాలజీ కంపెనీగా నిలిచింది. తాజాగా కంపెనీ ₹925 కోట్ల విలువైన తాజా షేర్ల జారీతో పాటు ప్రమోటర్ షేర్ విక్రయంతో కూడిన ఐపిఒ కోసం సెబీకి డిఆర్‌హెచ్‌పి ఫైల్ చేసింది. జమ అయిన నిధులు సహకార సంస్థల రుణ చెల్లింపులకు, కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నారు. సంస్థ 17 అంతర్జాతీయ కంపెనీలను స్వాధీనం చేసుకొని కార్డియోవాస్కులర్, ల్యాబొరేటరీ విభాగాల్లో విస్తరణ సాధించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 65కు పైగా దేశాలకు సేవలు అందిస్తోంది. ఆర్థిక సంవత్సరం 25లో ఆదాయం ₹1,959.58 కోట్లు కాగా లాభం ₹70.6 కోట్లుగా ఉంది. ఐపిఒకు ఐసిఐసిఐ సెక్యూరిటీస్, యాక్సిస్ క్యాపిటల్, సిటీ గ్రూప్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సేవలు అందిస్తున్నాయి.

### జపాన్‌లో యూపీఐ అమలుకు ఎన్‌పీసీఐ ఒప్పందం




ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ (ఎన్ఐపీఎల్) జపాన్‌లో యూపీఐ లావాదేవీల స్వీకరణను ప్రారంభించేందుకు టోక్యో ఆధారిత ఎన్టీటీ డాటా జపాన్‌తో సహకార ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇది భారతీయ పర్యాటకులకు జపాన్‌లో వేగవంతమైన, సులభమైన డిజిటల్ చెల్లింపులను అందించేందుకు దోహదపడుతుంది. జపాన్‌లోని అతిపెద్ద కార్డు చెల్లింపు నెట్‌వర్క్ అయిన కేఫిస్‌ను నడిపిస్తున్న ఎన్టీటీ డాటా, తమ వ్యాపార ప్రదేశాల్లో యూపీఐని అందుబాటులోకి తేనుందని ఈ ఒప్పందం సూచిస్తుంది. 2025 జనవరి నుంచి ఆగస్ట్ వరకు 2 లక్షలకుపైగా భారతీయులు జపాన్‌ను సందర్శించగా, ఈ భాగస్వామ్యం ద్వారా వారికి స్థానిక షాపింగ్ అనుభవం మరింత సౌకర్యంగా మారనుంది. ఇది అంతర్జాతీయంగా యూపీఐ పరిధిని విస్తరించేందుకు నిక్షిప్తమైన మరో కీలక అడుగుగా నిలుస్తుంది.

### శర్మ్ ఎల్-షేక్ శాంతి సదస్సులో భారత్ ప్రాతినిధ్యం




బయటి వ్యవహారాలు మరియు పర్యావరణ శాఖల రాష్ట్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక ప్రతినిధిగా, ఈజిప్ట్‌లోని శర్మ్ ఎల్-షేక్ శాంతి సదస్సులో పాల్గొన్నారు. అక్టోబర్ 13న జరిగిన సదస్సులో ఆయన ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ ఎల్-సీసితో సమావేశమయ్యారు. మధ్యప్రాచ్యంలో శాంతి, భద్రతపై భారత ప్రభుత్వ నిబద్ధతను ఆయన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కూడా కలుసుకున్నారు. శాంతి ఒప్పందం సంతకం కావడం పట్ల భారత్ హర్షం వ్యక్తం చేస్తూ, దీని ద్వారా ప్రాంతంలో దీర్ఘకాలిక శాంతికి మార్గం సుగమమవుతుందని విదేశాంగ శాఖ తెలిపింది.

### దీపావళి ముహూర్త ట్రేడింగ్‌కు కోటక్ టాప్ స్టాక్‌లు




కోటక్ సెక్యూరిటీస్ దీపావళి ముహూర్త ట్రేడింగ్ (సంవత్ 2082) కోసం టాప్ స్టాక్ రికమెండేషన్లను విడుదల చేసింది. సంవత్ 2081లో భారత మార్కెట్లు అంతంత మాత్రంగా నిలిచాయి, ముఖ్యంగా ఎఫ్ఐఐలు భారీగా విక్రయించడంతో సూచీలు కొంత తగ్గాయి. అయితే, డిఐఐలు మరియు రిటైల్ ఇన్వెస్టర్లు గణనీయంగా పెట్టుబడులు పెట్టారు. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు ఇంకా అస్థిరంగా ఉన్నప్పటికీ, భారత్‌లో పరిమిత ద్రవ్యోల్బణం, ఆదాయపు పన్ను తగ్గింపులు, మాన్సూన్ ప్రభావం, పెరుగుతున్న గ్రామీణ ఆదాయం, ఎస్%ఢ%పి రేటింగ్ అప్‌గ్రేడ్ వంటి పాజిటివ్ అంశాలు మార్కెట్లను మద్దతిస్తున్నాయి. కోటక్ 2082లో మితంగా సానుకూల దృక్పథం కలిగి ఉండగా, వార్షిక ఆదాయ వృద్ధి ఆర్థిక సంవత్సరం 27లో 18% చేరుతుందని అంచనా వేస్తోంది. వారు 7 స్టాక్‌లను ఎంపిక చేశారు: అదానీ పోర్ట్స్, అక్యుటాస్ కెమికల్స్, కమిన్స్ ఇండియా, ఎటర్నల్, ఐసిఐసిఐ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్. ఇవి డిఫెండబుల్ ఫండమెంటల్స్ మరియు బలమైన వృద్ధి అవకాశాల ఆధారంగా ఎంపికయ్యాయి.

## వరుసగా రెండో రోజు నష్టాల్లో స్టాక్ మార్కెట్

### సెన్సెక్స్ 360 పాయింట్లు-నిఫ్టీ 104 పాయింట్లు నష్టం

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రెండో రోజూ నష్టాల్లోనే ముగిశాయి. దాదాపు అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ట్రేడయ్యాయి. ఫార్మా, మెటల్, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ ఒక్కోటి 1 శాతం తగ్గాయి. సెన్సెక్స్ 360 పాయింట్ల మేర తగ్గగా.. నిఫ్టీ 104 పాయింట్లు క్షీణించింది.
ఉదయం 82,404.54 (క్రితం ముగింపు 82,327.05) వద్ద ప్రారంభమైన సూచీ రోజంతా నష్టాల్లోనే ఊగిలాడింది. చివరకు 368.07 పాయింట్లు తగ్గి 81,958.98 వద్ద స్థిరపడింది. మరోవైపు నిఫ్టీ 104 పాయింట్లు తగ్గి 25,122.75 వద్ద ఉంది. నిఫ్టీ సూచీలో టాటా మోటర్స్, డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్, బజాజ్ ఫైనాన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, టీసీఎస్ కంపెనీలు ప్రధానంగా నష్టపోయాయి. విప్రో, మ్యాక్స్ హెల్త్‌కేర్, టెక్ మహీంద్రా, అపోలో హాస్పిటల్, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు లాభాల్లో ముగిశాయి.



## టెక్నోవేషన్-25: గ్లోబల్ సౌత్‌లో పొగ రహిత భవిష్యత్తుపై దృష్టి

ఇండియా, 2025: ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ఇటీవల దుబాయ్‌లో టెక్నోవేషన్ ఈవెంట్‌ను నిర్వహించింది. వినూత్న పొగ-రహిత ప్రత్యామ్నాయాలను వినియోగించుకోవడం ద్వారా గ్లోబల్ సౌత్‌లో ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడంపై ఇది దృష్టి సారించింది. ధూమపాన రేట్ల తగ్గుదలను వేగవంతం చేసేందుకు, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు దోహదపడటానికి ఆవిష్కరణ, సైన్స్, సాంకేతికత శక్తివంతమైన సాధనాలుగా ఎలా పనిచేస్తాయో ఈ కార్యక్రమంలో ప్రధానంగా చర్చించారు. సంప్రదాయ సిగరెట్లతో పోలిస్తే హానిని తగ్గించేందుకు తయారు చేసిన, వైజ్ఞానికంగా రుజువైన, దహన-రహిత ప్రత్యామ్నాయాల ద్వారా పొగ-రహిత భవిష్యత్తు అందుబాటులో ఉందని ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ కార్యనిర్వాహకులు చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ సీఈఓ జాసెక్ ఓల్జాక్ మాట్లాడుతూ, "సిగరెట్లు ఎప్పుడూ సులభమైన లేదా ఏకైక ఎంపిక కాకూడదు. ప్రత్యేకంగా పొగ రహిత సాంకేతికత అందుబాటులో ఉన్న ప్రపంచంలో, ఇది అలా ఉండకూడదు. నేడు, ధూమపానం చేసే కొందరికి మెరుగైన ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉండగా, మరికొందరికి ఎంపికలు లేకుండా మిగిలిపోయారు. కొన్ని దేశాలు మాత్రమే ధూమ-పానాన్ని నిర్మూలించే భవిష్యత్తును మనం కోరుకుంటున్నామా, మరికొందరు ఇప్పటికీ రేట్లు 20% లేదా 40% కన్నా ఎక్కువగా పెరుగుతున్నాయని చూస్తున్నారా?" అని ప్రశ్నించారు.దీని గురించి మరింత మాట్లాడుతూ,




"పొగ రహిత భవిష్యత్తుకు సాంకేతికత అందుబాటులో ఉంది. ఇది మార్పుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, ఆవిష్కరణ ప్రజల జీవితాలను చేరుకున్నప్పుడు నిజమైన పురోగతి జరుగుతుంది. నియంత్రణాధికారులు, శాస్త్రవేత్తలు, పౌర సమాజం, వినియోగదారులు కలిసి పనిచేయడం ద్వారా మాత్రమే మనం అడ్డంకులను అధిగమించి, శాశ్వత మార్పును సృష్టించగలము" అని వివరించారు.
ఈ భావాలను బలోపేతం చేస్తూ, ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్‌లో దక్షిణ %ఢ% ఆగ్నేయాసియా, కామన్వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్, మిడిల్ ఈస్ట్ మరియు ఆఫ్రికా ప్రాంత అధ్యక్షుడు ఫ్రెడెరిక్ డి వైల్డ్ మాట్లాడుతూ, "అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు పొగ రహిత ప్రత్యామ్నాయాలను తీసుకురావడం ప్రత్యేకమైన సవాళ్లతో వస్తుంది: చాలా మంది ధూమపానం చేసేవారికి సిగరెట్లకు సంబంధించిన ఆరోగ్య ప్రమాదాల గురించి తెలియదు. ఆర్థిక అడ్డంకులు తరచుగా కొత్త సాంకేతికతలను తెలుసుకునే విషయంలో పరిమితం చేస్తాయి. ముందస్తు ఖర్చులు ఎక్కువగా ఉండటం భయానకంగా అనిపించవచ్చు. కానీ విభిన్నమైన ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోను అభివృద్ధి చేయడం ద్వారా, అన్ని ఆదాయ స్థాయిల ప్రజలకు పొగ రహిత ఎంపికలను అందుబాటులో ఉంచడమే మా లక్ష్యం. మా లక్ష్యం స్పష్టంగా ఉంది- పొగ రహిత భవిష్యత్తు కోసం ప్రయాణంలో ఎవరూ వెనుకబడి ఉండకూడదు. స్థానిక అవసరాలు, కొనుగోలు శక్తిని అర్థం చేసుకోవడం ద్వారా, విస్తృతస్థాయిలో ఎక్కువ మందికి మెరుగైన ప్రత్యామ్నాయాలను అందుబాటులోకి తెస్తున్నాము" అని తెలిపారు. పొగ రహిత ప్రపంచం దార్శనికతను పంచుకుంటూ, ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్‌లోని కమ్యూనికేషన్స్ %ఢ% ఎంగేజ్‌మెంట్ విభాగం ఉపాధ్యక్షుడు టామాసో డి గియోవన్నీ మాట్లాడుతూ, "కమ్యూనికేషన్ విఫలమైనప్పుడు, తప్పుడు సమాచారం వృద్ధి చెందుతుంది- గందరగోళం, పాత విధానాలు, మెరుగైన ఎంపికలకు అంతరాన్ని పెంచుతుంది. ధూమపానం చేసేవారు మారడానికి, కంపెనీలు తక్కువ హానికరమైన ప్రత్యామ్నాయాలలో పెట్టుబడి పెట్టడానికి ప్రోత్సహించేందుకు ప్రజారోగ్యానికి సిద్ధాంతం ఆధారంగా కాకుండా వాస్తవాల ఆధారంగా వినూత్న విధానాలు అవసరం" అని వివరించారు. పొగ రహిత భవిష్యత్తు వైపు ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ ప్రయాణం విప్లవాత్మక పరిశోధన, అచంచలమైన అంకితభావం ద్వారా పెంపొందిస్తోంది. కంపెనీ ప్రపంచవ్యాప్తంగా దాని పొగ రహిత ఉత్పత్తుల అందుబాటును విస్తరిస్తుండడంతో ఆవిష్కరణ, విజ్ఞానం ద్వారా, ధూమపాన శాతంలో గణనీయమైన తగ్గుదల సాధ్యమే కాకుండా అందుబాటులో ఉంటుందని ఇది నిరూపిస్తూనే ఉంది.

## మార్స్ పెట్‌కేర్ ఆధ్వర్యంలో 'పెయింట్ విత్ పప్పీస్'

### వినూత్న వర్క్‌షాప్ నిర్వహణ- గ్లోబల్ ఎడాప్షన్ వీకెండ్-2025




హైదరాబాద్‌లో మార్స్ పెట్ కేర్ సంస్థ పావసానా సంస్థతో కలసి 'పెయింట్ విత్ పప్పీస్' అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించింది. వీధుల్లో తిరిగే కుక్కలను ప్రేమించే కుటుంబాలకు పరిచయం చేస్తూ, బాధ్యతాయుతమైన దత్తతపై అవగాహన కల్పించే ప్రయత్నం చేసింది. దేశవ్యాప్తంగా 11 నగరాల్లో 14 స్వచ్ఛంద సంస్థల సహకారంతో వందలాది వాలంటీర్లు, వేల మంది సందర్శకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో, జంతువులకు గూడు, ప్రేమ అందించాలనే సందేశం వ్యక్తమైంది. ఇది 'టు లైవ్స్ ఛేంజ్డ్' అనే అంతర్జాతీయ ఉద్యమంలో భాగంగా నిర్వహించబడింది.
భారతదేశంలో వీధుల్లో తిరిగే పిల్లులు, కుక్కలు ప్రపంచంలోనే అత్యధికంగా ఉండటం వల్ల దీర్ఘకాలిక పరిష్కారంగా జంతువుల దత్తతే మార్గమని మార్స్ స్పష్టం చేసింది. మార్స్ ఇండియా ఎండీ సలిల్ మూర్తి మాట్లాడుతూ, జంతువును దత్తత తీసుకోవడం అనేది కేవలం దాని జీవితాన్నే కాదు, మానవుడి జీవితాన్నీ మార్చే అనుభవమని చెప్పారు. అనన్య వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలలో జంతువుల పట్ల ప్రేమ, సానుభూతి పెరగడమే కాక, అవి కుటుంబ సభ్యులవుతాయని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో జంతు దత్తత, టీకాలు వంటి సేవలు కూడా అందించబడ్డాయి. ఇది ఒక సృజనాత్మక, మానవతా ప్రధాన ఆలోచనగా నిలిచింది. మార్స్ సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం, పెంపుడు జంతువుల వల్ల ఆందోళన తగ్గటం, ఆత్మవిశ్వాసం పెరగటం వంటి మార్పులు వస్తున్నాయి. విధానపరమైన అవగాహనతో, క్షేత్ర స్థాయిలో చేపట్టే చర్యలతో జంతు సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని మార్స్ సంస్థ ప్రతి జంతువుకు గూడు కల్పించాలనే దీర్ఘకాల నిబద్ధతను పునరుద్ఘాటించింది. ఒక దత్తత రెండు జీవితాలను మార్చగలదన్న మంత్రమే ఈ కార్యక్రమానికి ప్రేరణగా నిలిచింది.

## కేవిన్ వ్యూ అధ్యయనంలో డీహైడ్రేషన్‌పై కీలకాంశాలు వెల్లడి

దేశవ్యాప్తంగా 2.24 కోట్లకుపైగా వైద్య రికార్డులను విశ్లేషించిన కేవిన్ వ్యూ ఇండియా సంస్థ తాజా అధ్యయనం ద్వారా, డయేరియా కాకుండా ఇతర ఆరోగ్య సమస్యల వల్ల జరిగే డీహైడ్రేషన్‌ను గుర్తించే విషయంలో చాలా తక్కువ స్క్రీనింగ్, డాక్యుమెంటేషన్ జరిగిందని తేలింది. జ్వరం, ఇన్ఫెక్షన్లు, వాంతులు, డెంగ్యూ, మలేరియా వంటి పరిస్థితుల్లో శరీరంలోని తరం గలద్రావకాలు, ఎలక్ట్రోలైట్స్ కోల్పోవడం వల్ల డీహైడ్రేషన్ జరగుతోంది.
అయితే, దీన్ని గుర్తించి చికిత్సలో భాగంగా ఎలక్ట్రోలైట్ పానీయాల వాడకం చాలా తక్కువగా ఉంది (సుమారు 1% మాత్రమే), ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపనుంది.ఈ అధ్యయనం ప్రకారం, డయాబెటిస్ ఉన్నవారితోపాటు



సాధారణ రోగులకూ డీహైడ్రేషన్‌ను నివారించేందుకు రోజువారీ చికిత్సలో ప్రారంభ దశ నుంచే ద్రావణాల రూపంలో ఫ్లూయిడ్, ఎలక్ట్రోలైట్స్, ఎనర్జీ (ఎఫ్ఈఈ) పానీయాలను చేర్చడం వల్ల కోలిక వేగంగా జరుగుతుందని వెల్లడైంది.ఓఆర్ఎస్ఎల్ వంటివి అత్యధికంగా ప్రతిపాదించబడి, జ్వరం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, డెంగ్యూ వంటి సందర్భాల్లో రెండు రోజులు నుంచి ఐదు రోజుల వరకు వాడాలని సూచించారు. డయాబెటిక్ రోగుల కోసం ఓఆర్ఎస్ఎల్ రీహైడ్రేట్ ఉత్తమ ఎంపికగా పేర్కొనబడింది.
వైద్య నిపుణులు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తూ, రోగలక్షణాల చికిత్సపైనే ఎక్కువ దృష్టి ఉండే పరిస్థితుల్లో, డీహైడ్రేషన్‌ను గుర్తించకపోవడం రికవరీని ఆలస్యంగా చేస్తుందన్నారు. మానవ శరీరంలో తరం జలాలపై దృష్టి పెట్టి, వాటిని సమతుల్యం చేయడంలో శాస్త్రీయ ఆధారాలపై అభిముఖత ఉండాలని సూచిస్తున్నారు. ఓఆర్ఎస్-ఎల్ రోగనిరోధక శక్తిం పై నిర్వహించిన మరొక పరిశోధన ప్రకారం, ఇది జలవినియోగంతోపాటు ఇమ్యూనిటీ పెంపుదలకూ తోడ్పడే అవకాశముందని తేలింది.

### కొమ్ఫర్ట్‌తో లగ్జరీకి కొత్త అర్థం: ఆసియా పసిఫిక్‌లో మారియట్ భవిష్యత్ ఫుడ్ ధోరణులు

మారియట్ ఇంటర్నేషనల్ తాజా నివేదిక 'ది ఫ్యూచర్ ఆఫ్ ఫుడ్ 2026' ఆధారంగా, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో భోజన అలవాట్లు, ఆశయాలు వేగంగా మారుతున్నాయి. పలు దేశాలలో 270 హెూటళ్ల నుంచి ఫుడ్ %ఢ% బివరేజెస్ బృందాల అభిప్రాయాలతో రూపొందిన ఈ అధ్యయనంలో, కంఫర్ట్ ఫుడ్‌ను ఆధునిక లగ్జరీగా స్వీకరించడం,స్థానిక రుచుల పునర్నిర్మాణం, ఇంద్రియానుభూతిని కలిగించే డైనింగ్ అనుభవాలు,తనిఖీలు చేస్తున్న కృత్రిమ మేధస్సు, తదితర అంశాలు కేంద్రంగా ఉన్నాయి. తాజా ట్రెండ్ ప్రకారం, వినియోగదారులు కేవలం భోజనానికే కాకుండా కథనంతో కూడిన, అనుభూతిని కలిగించే, వ్యక్తిగత అనుబంధాన్ని కలిగించే అనుభవాలను కోరుతున్నారు. ప్రతిష్టాత్మకమైన రెస్టారెంట్లకు బదులుగా 'ఫైన్-క్యాజువల్' అనే కొత్త ధోరణి వెలుగులోకి వస్తోంది. కేవలం ఫుడ్ కాకుండా %-% ఆహారం, కళ, సంస్కృతి, అనుభవం అన్నీ కలిసి ఒక ప్రత్యేకమైన డైనింగ్ అనుభూతిని అందిస్తున్నాయి. భోజనాల డిజైన్ నుంచి ప్లేటింగ్ వరకు సృజనాత్మకత ప్రధానంగా మారుతోంది. ఇదే సమయంలో, స్థానికంగా అందుబాటులో ఉండే పదార్థాలు, ఆవిష్కరణాత్మక వంటకాల వెగన్, గ్లూటెన్-ఫ్రీ, ఆరోగ్యకరమైన ఎంపికలు ఎక్కువమంది ఆకర్షణ పొందుతున్నాయి. సాంప్రదాయ టేస్ట్‌లు, ఆధునిక టెక్నాలజీకి విలీనం కావడమే ప్రధాన హైలైట్.కృత్రిమ మేధస్సు ఆధారంగా మెనూలను డిజైన్ చేయడం, అతిథుల అభిరుచులకు అనుగుణంగా ఏఐ డేటా ఆధారిత అనుభవాలు ఇవ్వడం వంటివి గణనీయంగా పెరిగాయి. తక్కువ మద్యం లేదా మద్యం లేని డ్రింక్స్, ఒమకాసే స్టైల్ కాక్‌టెయిల్స్, ఆరోగ్యంపై దృష్టి పెట్టిన బార్లు య-ువతను ఆకర్షిస్తున్నాయి. ఈ నివేదికలో, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, వియత్నాం, చైనాలాంటి దేశాలు తమ వైవిధ్యభరితమైన వంటకాలతో ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయని వివరించబడింది. తాజా తరం ఆసియా చెఫ్‌లు సాంప్రదాయాన్ని గౌరవిస్తూ, ఆధునికతను ఒడిసి పట్టిన విధానం గమనార్హం.




## భారతీయ ఆఫీస్ మార్కెట్ రికార్డ్ స్థాయిలో ఎదుగుతుంది

2025లో ఇప్పటివరకు భారత్‌లో 56.8 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్థలాన్ని లీజుకు తీసుకోవడం జరిగింది. బెంగళూరు, పుణె, హైదరాబాదులు ప్రధానంగా గ్లోబల్ కాపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) ద్వారా డిమాండ్‌ను నడిపించాయి. ఐటీ-బీపీఎమ్, బ్యాంకింగ్-ఫైనాన్స్, ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్‌ల అవసరాలు మార్కెట్‌ను ముందుకు నడిపిస్తున్నాయి. కొత్త సరఫరా 9.6 శాతం పెరిగి 35.4 మిలియన్లకు చేరింది, ఖాళీ స్థలాల శాతం 14కి తగ్గింది. సంవత్సరాంతానికి 75 మిలియన్ చదరపు అడుగుల మార్కును దాటే అవకాశముంది.
కేవలం మూడో త్రైమాసికంలోనే 17.9 మిలియన్ చదరపు అడుగుల లీజింగ్ జరిగింది. ఢిల్లీ-ఎన్సీఆర్ అగ్రస్థానంలో నిలిచి, బెంగళూరు, పుణె తర్వాత వచ్చాయి. పెద్ద డీల్స్ 42 శాతం వాడకాన్ని సూచించాయి. నగరాల వారీగా చూస్తే బెంగళూరులో 14.6 మిలియన్ చదరపు అడుగుల లీజింగ్, ఢిల్లీ-ఎన్సీఆర్‌లో 11.8, ముంబైలో 9.1 మిలియన్ చదరపు అడుగులు నమోదయ్యాయి. పుణె, చెన్నై, హైదరాబాద్‌లూ స్థిరంగా ముందుకు సాగుతున్నాయి. టెక్నాలజీ, ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్‌లు, బ్యాంకింగ్ రంగాలు ముఖ్యమైన పాత్ర పోషించాయి.



### ఎన్ఎస్ఈలో ఎల్జీ ఇండియా జాబితా, భవిష్యత్ లక్ష్యాలు వెల్లడింపు




ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్‌ను నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితా చేసినట్లు ఎల్జీ ప్రకటించింది. ముంబైలో జరిగిన ఈ కార్యక్రమంలో కంపెనీ ఉన్నతాధికారులు, ఇన్వెస్టర్లు పాల్గొన్నారు. ఐపిఒలో 15 శాతం షేర్లను రూ.1140 ధరకు విక్రయించి, దీని ద్వారా సుమారు రూ.11,605 కోట్లు సమీకరించారు. ఈ జాబితాతో భారత్‌కు మరింతగా దగ్గరవ్వాలని, స్థానిక అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు తయారు చేయాలనే 'మేక్ ఫర్ ఇండియా', దేశీయంగా తయారీ శక్తిని పెంపొందించే 'మేక్ ఇన్ ఇండియా', భారత్‌ను గ్లోబల్ ఉత్పత్తుల కేంద్రంగా తీర్చిదిద్దే 'మేక్ ఇండియా గ్లోబల్' వంటి మూడు దిశల భవిష్యత్ దృష్టిని కంపెనీ వెల్లడించింది. కొత్తగా శ్రీ సిటీలో రూ.5001 కోట్లతో కొత్త పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. భారత్‌ను ప్రపంచంలో ఒక ఆర్థిక శక్తిగా నిలబెట్టేందుకు ఎల్జీ పాత్ర పోషించనున్నట్లు తెలియజేసింది.

### చెక్ క్లియరెన్స్ పై మీడియా ప్రకటన-తక్షణ వ్యవస్థకు మార్పు

NPCI ALWAYS FORWARD

ముంబై, అక్టోబర్ 14, 2025: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మార్గదర్శకాలు ప్రకారం, చెక్ క్లియరెన్స్ వ్యవస్థను అక్టోబర్ 4 నుంచి బ్యాచ్ ప్రాసెసింగ్ (టిం1) నుండి తక్షణ క్లియరెన్స్ (టిం0) విధానంగా మార్చారు. ఈ మార్పు ద్వారా చెక్కులు మరింత వేగంగా క్లియర్ కావడం లక్ష్యంగా ఉంది. అమలు అయిన తర్వాత ఇప్పటివరకు 1.49 కోట్ల చెక్కులు, రూ. 8.49 లక్షల కోట్ల విలువలో, సెంట్రల్ సిస్టమ్ ద్వారా ప్రాసెస్ అయ్యాయి.ప్రాథమిక దశలో ఎన్‌పిసిఐ మరియు బ్యాంకుల వద్ద కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తాయి, తద్వారా ఖాతాదారులకు క్రెడిట్ ఆలస్యమవడం, చెక్కుల రిటర్న్లు ఎక్కువగా జరగడం కనిపించింది. అయితే, ఈ సమస్యలలో చాలావరకు పరిష్కరించబడినట్లు, అక్టోబర్ 13 సోమవారం నాటి నుండి కేంద్ర వ్యవస్థ స్థిరంగా పనిచేస్తోందని తెలిపారు. మిగిలిన సమస్యలను పరిష్కరించేందుకు ఎన్‌పిసిఐ బ్యాంకులతో కలిసి పనిచేస్తోంది, తద్వారా సమర్పించిన చెక్కులకు అదే రోజు క్రెడిట్ ఖచ్చితంగా లభించేలా చేయనున్నారు.

### మెడ్ట్రోనిక్ అవలస్ అల్ట్రాశస్త్రచికిత్స వాల్వ్ భారతంలో ప్రారంభం



మెడ్ట్రోనిక్ గ్లోబల్ లీడర్‌గా తన తదుపరి తరం అవలస్ అల్ట్రా బయోప్రోస్థెసిస్ ఆర్టిక్ వాల్వ్‌ను భారతదేశంలో ప్రారంభించింది. 10 సంవత్సరాల క్లినికల్ అనుభవంతో రూపొందించిన ఈ వాల్వ్, ఇంప్లాంట్ సులభత, స్థిరత్వం మరియు భవిష్యత్తులో టీవిన్-సేవ్ పునఃచికిత్సలకు అనుకూలంగా ఉంది. ఇది వివిధ రోగి శరీర నిర్మాణాలకు సరిపోయే తక్కువ ప్రొఫైల్ డిజైన్ కలిగి, కాస్తా ప్యారావాల్వ్యులర్ లీక్ తగ్గించే ఫ్లెక్సిబుల్ సీయింగ్ కఫ్, ఖచ్చితమైన సైజింగ్ కోసం రిప్లికా సైజర్లు కలిగి ఉంటుంది. ప్లాటినం-ఇరిడియం కాయిల్ మరియు టాంటలమ్ బ్యాడ్జ్ ద్వారా ఫ్లోరోస్కోపిక్ వీక్షణ మెరుగుపడుతుంది.పెరిగాన్ పివొటల్ ట్రయల్ ద్వారా నిర్ధారితమైన ఈ వాల్వ్ 7 సంవత్సరాల పాటు శ్రేష్ఠ హేమోడైనమిక్స్, తక్కువ గ్రేడియెంట్లు, మరియు 99% వరకు రీఇంటర్వెన్షన్ అవసరం లేని స్థిరత్వం చూపిస్తుంది. మెడ్ట్రోనిక్ ఈ కొత్త వాల్వ్ ద్వారా భారతీయ రోగులకు నమ్మకమైన, శాశ్వత హృదయ పరిష్కారాన్ని అందించి, వైద్యులను సాయపడటంలో తమ సంకల్పాన్ని మళ్లీ నిరూపిస్తోంది.

## సన్సార్ తో ఇంటి అలంకరణలో వెలుగులు



హైదరాబాద్, 14 అక్టోబర్ 2025: భారతీయ పండుగలు కేవలం పూజలతోనే కాదు, కుటుంబాలు కలుసుకునే, స్నేహితులు అకస్మాత్తుగా కలుసుకొనే, పొరుగువారితో చాయం పంచుకునే సంతోష సమయాలు. ఇలాగే, ఇల్లు పండుగల ఆత్మను ప్రతిబింబించాలి ు ఆహ్లాదకరమైన, రంగుల మేళవింపుతో నిండిన, సొంత వ్యక్తిత్వంతో.ఈ పండుగ సీజన్ లో సాంస్కృతిక శృంగారాన్ని ఇచ్చే విధంగా సన్స్‌ఆర్ అందిస్తోంది సుస్థిరమైన, సొగసైన హెూమ్ ఫర్నిషింగ్స్, సహజమైన డిజైన్లు. మీ గది 'రిట్జ్' కలెక్షన్ సహజ వెవ్స్ తో లగ్జరీగా మెరుస్తుందిబీ 'మ్యాటె జాక్వార్డ్స్' మరియు 'మిస్టిక్' డ్రేప్స్ తో అందమైన పొడుగు రూపం కలుగుతుంది. నిద్రగది కోసం సన్స్‌ఆర్ 100% ఆర్గానిక్ కాటన్ బెడ్ లైనెన్స్ శ్రేణి అందిస్తుంది ు 'సింప్లీ ఆర్గానిక్' సహజత మరియు 'ఎంచాంటెడ్' అందమైన ఎంబ్రాయిడరీతో.పిల్లల గది 'ఫేబుల్స్' కలెక్షన్ వినూత్న ముద్రణలు మరియు సురక్షిత పదార్థాలతో పండుగ వాతావరణం కలిగిస్తుంది. వర్క్ స్పేస్ కోసం 'ఇంటెగ్రా' రీసైకిల్డ్ లెదర్ లుక్ తో ప్రొఫెషనల్ మరియు ఉత్సవభరిత వాతావరణం సృష్టించవచ్చు.సర్స్‌ఆర్ శ్రేణులు పండుగల వేడుకలకు అర్థవంతమైన, సుస్థిరమైన, అలంకరణలను అందిస్తూ మీ ఇంటిని ఉష్ణంగా, ఆనందంగా మార్చి వేస్తాయి. పర్యావరణహితమైన ఉత్పత్తులతో సంతోషంగా, బాధ్యతగా పండుగలను జరుపుకోండి!

### నికోన్ జెడ్‌ఆర్: బహుముఖ సినీ కెమెరా భారతదేశంలో విడుదల



ముంబై, 14 అక్టోబర్ 2025: జపాన్ ఆధారిత నికోన్ సంస్థ 100% సబ్సిడియరీ అయిన నికోన్ ఇండియా, బ్రాడ్‌కాస్ట్ ఇండియా షో 2025లో తన తాజా నికోన్ జెడ్‌ఆర్ ఫుల్-ఫ్రేమ్ సినీ కెమెరాను విడుదల చేసింది. రెడ్ డిజిటల్ సినీతో సహకారంలో అభివృద్ధి చేసిన జెడ్‌ఆర్ 6 కె రా వీడియో రికార్డింగ్, ఆర్3డి ఎన్ఈ1 కోడెక్, 32-బిట్ ఫ్లోట్ ఆడియో రికార్డింగ్ వంటి అధునాతన ఫీచర్లతో కూడి ఉంది. ఇది అత్యంత తేలికపాటి (540 గ్రా.) మాగ్నీషియం ఆలాయ్ శరీరంతో రూపొందించి, దుమ్ము, నీరు తట్టుకునే సౌకర్యం కలిగి ఉంది.ఈ కెమెరా 9 రెడ్-క్యూరేటెడ్ చిత్రీకరణ రిసిపీలను సపోర్ట్ చేస్తూ, 4 అంగుళాల వేరియేబుల్ ఎల్సీడీ స్క్రీన్ ద్వారా లూట్ మానిటరింగ్, 5-ఆక్సిస్ ఐబిఐఎస్ స్టెబిలైజేషన్, డీప్-లెర్నింగ్ ఆటోఫోకస్ వంటి అధునాతన ఫీచర్లను కలిగి ఉంది. 32-బిట్ ఫ్లోట్ ఆడియో రికార్డింగ్ మరియు ఓజో ఆడియోతో స్టూడియో స్థాయి ధ్వని అందిస్తుంది. జంట బేస్ ఐఎస్ఓ, క్లౌడ్ అప్లోడ్స్ వంటి ఆధునిక సౌకర్యాలు కూడా జెడ్‌ఆర్లో ఉన్నాయి.జెడ్‌ఆర్ తో పాటు, బ్యాటరీలు అవసరం లేకుండా పని చేసే ఎంఇ-డి10 వైర్‌లెస్ షాట్‌గన్ మైక్రోఫోన్‌ను కూడా పరిచయం చేశారు. ఈ కెమెరా అక్టోబర్ 16 నుండి భారతదేశంలోని నికోన్ ఔట్‌లెట్లలో ₹1,86,995 (కేవలం బాడీ) ధరకు అందుబాటులో ఉంటుంది.జెడ్‌ఆర్తో నికోన్ సినిమా నిర్మాణ రంగంలో కొత్త చరిత్రను సృష్టిస్తూ, భారతీయ చిత్రకారులకు ప్రొఫెషనల్-గ్రేడ్ సాంకేతికతను అందిస్తోంది.

### ఆర్బీఎల్ బ్యాంక్ 'హంసఫర్' ప్రీపెయిడ్ కార్డ్ ప్రారంభం



ముంబైలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025 సందర్భంగా, ఆర్బీఎల్ బ్యాంక్ మరియు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కలిసి 'హంసఫర్' రూపే ప్రీపెయిడ్ కార్డ్‌ను ప్రారంభించాయి. ఇది నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ (ఎన్‌సిఎంసి) సదుపాయంతో కూడిన కార్డ్ కాగా, టాప్ అండ్ పే ఫీచర్ ద్వారా ట్రావెల్, ఆహారం, ఇంధనం, షాపింగ్, వినోదం మొదలైన అనేక ఖర్చులకు ఒకే కార్డ్‌తో సులభంగా చెల్లింపులు చేయవచ్చు. ముందుగా డబ్బును లోడ్ చేసుకుని నగదు లేదా అనేక కార్డులు లేకుండా ఖర్చులను నిర్వహించవచ్చు. ఖర్చులపై స్పష్టమైన అవగాహన, బడ్జెట్ నియంత్రణను అందించడంతో పాటు, నగదు రహిత లావాదేవీల దిశగా ఇది మరొక ముందడుగుగా నిలుస్తోంది. ఈ కొత్త ఆవిష్కరణతో, ఆర్బీఎల్ బ్యాంక్ వినియోగదారులకు మరింత సౌకర్యవంతమైన, సురక్షితమైన డిజిటల్ చెల్లింపు పరిష్కారాలను అందించేందుకు తమ కట్టుబాటును మరింత బలోపేతం చేసింది.డిజిటల్ లావాదేవీలు అభివృద్ధి చెందుతూనే ఉండటంతో, భారతదేశం యొక్క నగదు రహిత మరియు అనుసంధానించబడిన పర్యావరణ వ్యవస్థ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో ఇటువంటి ఆవిష్కరణలు కీలక పాత్ర పోషిస్తాయి, చెల్లింపులను సులభతరం చేస్తాయి, వేగవంతం చేస్తాయి మరియు అందరికీ మరింత అందుబాటులో ఉంటాయి.హమ్‌సఫర్ ప్రారంభం ఆర్బిఎల్ బ్యాంక్ యొక్క రిటైల్ ఆఫర్‌లను మరింత బలోపేతం చేస్తుంది మరియు భారతదేశంలో పెరుగుతున్న డిజిటల్-మొదటి వినియోగదారులకు వినూత్నమైన, కస్టమర్-కేంద్రీకృత చెల్లింపు పరిష్కారాలను అందించడంలో దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.



నీ జీవితంలో ఏది వచ్చినా దాన్ని సరిదిద్దుకోవడానికి ప్రయత్నించకు. ఏది వచ్చినా నువ్వు బాగుండే విధంగా నిన్ను నువ్వు సరిదిద్దుకో."- సద్గురు



"నేను చెడు కోసం వెతికాను, కానీ ఏదీ దొరకలేదు. నా మనసులో వెతికితే, నాకంటే చెడ్డది నాకు దొరకలేదు".

-కబీర్ దాస్



"ఆధ్యాత్మికత ప్రతి మతం యొక్క సారాంశం. వాటిలో నడిచే సాధారణ దారం అది."-

శ్రీ శ్రీ రవిశంకర్

# బిహార్ అసెంబ్లీ ఎన్నికల బీజేపీ తొలి జాబితా

● 71 మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసిన కమలనాథులు ● తారాపూర్ నుంచి పోటీలో ప్రస్తుత డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి

పట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ మంగళవారం 71 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. ఇందులో ఉపముఖ్యమంత్రులు, మంత్రులు స్థాయి కీలక నేతల పేర్లు కూడా ఉన్నాయి. బీజేపీ విడుదల చేసిన జాబితా ప్రకారం, బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి తారాపూర్ నుంచి, మరో డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా లఖిసరాయ్ స్థానాల నుంచి పోటీ చేస్తున్నారు. ఇక మాజీ ఉపముఖ్యమంత్రి తార్కిషోర్ ప్రసాద్- కతిహార్ స్థానం నుంచి బరిలోకి దిగుతున్నారు. ఇక రాష్ట్ర మంత్రుల విషయానికి వస్తే, రేణు దేవి- బెట్టియా, నితీశ్ మిశ్రా- జంజర్పూర్, మంగళ్ పాండే- సివాన్, , నితిన్ నబీన్- బంకీపూర్ నుంచి పోటీ చేస్తున్నారు. శ్రేయస్ సింగ్- జముయ్యానంలో అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ ఏడాది బిహార్ అసెంబ్లీ ఎన్నికలు రెండు దశల్లో నవంబర్ 6, 11 తేదీల్లో నిర్వహించనున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ మంగళవారం 71 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. ఇందులో ఉపముఖ్యమంత్రులు, మంత్రులు స్థాయి కీలక నేతల పేర్లు కూడా ఉన్నాయి.

బిజేపీ విడుదల చేసిన జాబితా ప్రకారం, బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి తారాపూర్ నుంచి, మరో డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా లఖిసరాయ్ స్థానాల నుంచి పోటీ చేస్తున్నారు. ఇక మాజీ ఉపముఖ్యమంత్రి తార్కిషోర్ ప్రసాద్- కతిహార్ స్థానం నుంచి బరిలోకి దిగుతున్నారు. ఇక రాష్ట్ర మంత్రుల విషయానికి వస్తే, రేణు దేవి- బెట్టియా, నితీశ్ మిశ్రా- జంజర్పూర్, మంగళ్ పాండే- సివాన్, , నితిన్ నబీన్- బంకీపూర్ నుంచి పోటీ చేస్తున్నారు. శ్రేయస్ సింగ్- జముయ్యానంలో అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

**దూకుడు మీదున్న ఎన్డీఏ :** అతి త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, విపక్ష పార్టీల్లో సీట్ల కేటాయింపుపై ఇంకా తర్జనభర్జనలు జరుగుతున్నాయి. కానీ అధికార ఎన్డీఏ కూటమి మాత్రం మంచి దూకుడు మీద ఉంది. ఇప్పటికే కూటమి పార్టీల మధ్య (243)సీట్ల పంపకంపై ఒప్పందం కుదిరింది. సీట్ల పంపకం ప్రకారం, బిహార్ రాష్ట్రంలో బీజేపీ- 101 స్థానాలు, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ)- 101 సీట్లు, కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్)- 29 సీట్లు, కేంద్ర మంత్రి జీతన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం)- 6 సీట్లు, కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుశ్వాహా సారథ్యంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం)- 6 సీట్లలో పోటీ చేయనున్నాయి.

**విపక్షాల పరిస్థితి ఏంటి?**

మరోవైపు మహాగట్బంధన్లో సీట్ల పంపకం ఇంకా పూర్తి కాలేదు. కాంగ్రెస్ 70 సీట్లు అడుగుతుంటే, విపక్ష కూటమి పార్టీలు, ముఖ్యంగా ఆర్జేడీ మాత్రం ఈసారి కాంగ్రెస్కు కేవలం 19 సీట్లు మాత్రమే కేటాయించడానికి మొగ్గు చూపుతోందని సమాచారం. మరోవైపు ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ను కాంగ్రెస్ సీఎం అభ్యర్థిగా అంగీకరిస్తుందో, లేదో ఇంకా తెలియరాలేదు. దీనికి తోడు ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ పక్కలో బల్లెంలా తయారయ్యాడు. ఇక చిన్నచిన్న పార్టీలైన ముకేశ్ సాహ్నికి చెందిన వికాశ్ షీల్ ఇన్సాన్ పార్టీ (వీపీఐ), సీపీఐ (ఎంఎల్) కూడా ఈసారి ఎక్కువ సీట్ల కోసం గట్టిగా బేరసారాలు ఆడుతున్నాయి. ఇది విపక్ష కూటమికి కాస్త ఇబ్బంది కలిగించే అంశమే



అని చెప్పుకోవచ్చు.

**ప్రశాంత్ కిశోర్ పరిస్థితి ఏమిటి?**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ కీలక ప్రకటన చేశారు. ఆరు సంవత్సరాల క్రితం అమేఠీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అవమానకరమైన ఓటమిని చవిచూసినట్లే, రాబోయే బిహార్ ఎన్నికల్లో ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ ఓడిపోతారని జోస్యం చెప్పారు. కొద్ది రోజుల క్రితం జన్ సురాజ్ పార్టీ 51 మంది అభ్యర్థులతో విడుదల చేసిన మొదటి జాబితాపై, చాలా మంది ఆశావహులు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిని ప్రశాంత్ కిశోర్ చాలా తేలికగా తీసుకున్నారు. ఇవన్నీ సహజమే అని ఆయన అన్నారు.

## పాక్ ఆర్మీ చీఫ్‌పై ట్రంప్ ప్రశంసలు

● నా అభిమాన ఫీల్డ్ మార్షల్..ఆసిమ్ మునీర్

● ఇజ్రాయిల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం వేదికపై అమెరికా అధ్యక్షుడు



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్పై తన అభిమానాన్ని ప్రదర్శించారు. ఈజిప్ట్ షర్మ్ ఎల్ షేక్లో జరిగిన శాంతి సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ.. ఆసిమ్ మునీర్ను తన " అభిమాన ఫీల్డ్ మార్షల్" అంటూ పిలిచారు. గాజాలో శాంతి నెలకొల్పడంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్కు తనకు మద్దతు తెలిపారని, అందుకు ఆయనకు థాంక్స్ అని ట్రంప్ అన్నారు. "పాకిస్తాన్ ప్రధాని మీకు నేను చెప్పాలి. నాకు ఇష్టమైన ఫీల్డ్ మార్షల్ ఇక్కడ లేరు. కానీ ప్రధాని ఇక్కడ ఉన్నారు" అంటూ ట్రంప్ అన్నారు. ఇజ్రాయిల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంపై సంతకం చేయడానికి షర్మ్ ఎల్ షేక్ వేదికగా సమావేశం జరిగింది. అయితే, అదే సమయంలో ట్రంప్ మాట్లాడుతూ.. భారతదేశాన్ని కూడా ప్రశంసించారు. ప్రధాని నరేంద్రమోడీ చాలా మంచి స్నేహితుడు అని, ఆయన అద్భుతమైన పని చేశారని అన్నారు. ట్రంప్ నుంచి ఈ వ్యాఖ్యలు రాగానే పాకిస్తాన్ ప్రధాని షరీఫ్ చాలా ఇబ్బంది పడ్డారు.

# ఎప్పుడో పాక్ పూర్తిగా నాశనమై ఉండేది

● ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ యుద్ధాన్ని పొడిగించలేదు ● ఆర్మీ, వైమానిక దళ దాడుల తరువాత, నావికాదళం కూడా దాడికి సిద్ధమైంది ● ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళం సైన్యాధిపతుల సమావేశం డిప్యూటీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, వ్యాఖ్యలు!




న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ యుద్ధాన్ని పొడిగించడానికి ధైర్యం చేసి ఉంటే, అది పూర్తిగా నాశనమై ఉండేది. ఆర్మీ, వైమానిక దళ దాడుల తరువాత, భారత నావికాదళం కూడా అరేబియా సముద్రం గుండా దాడి చేయడానికి పూర్తిగా సిద్ధంగా ఉంది. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళం లో పాల్గొనే దేశాల సైన్యాధిపతుల సమక్షంలో సైన్యం ఈ విషయాన్ని వెల్లడించింది. రాజధాని ఢిల్లీలో జరుగుతున్న మూడు రోజుల (అక్టోబర్ 14-16) చీఫ్స్ కాన్క్లేవ్ సందర్భంగా, భారత సైన్యం డిప్యూటీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళం దేశాల ఆర్మీ చీఫ్లు, అగ్ర సైనిక కమాండర్ల సమక్షంలో ఆపరేషన్ సిందూర్కు సంబంధించిన ఆడియో-వీడియో ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమయంలో, ఆయన భారతదేశ సైనిక సన్నాహాల గురించి సమాచారం ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో, భారత ఆర్మీ, వైమానిక దళంతో పాటు, నేవీ కూడా పూర్తిగా సిద్ధంగా ఉందని లెఫ్టినెంట్ జనరల్ ఘాయ్ అన్నారు. ఆ సమయంలో, లెఫ్టినెంట్ జనరల్ ఘాయ్ను డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ గా నియమించారు. పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ ఘాయ్కు ఫోన్ చేసి యుద్ధాన్ని ఆపమని అభ్యర్థించారు. ఆపరేషన్ సిందూర్ కోసం రిహార్సల్స్ సందర్భంగా పాకిస్తాన్లో జరిగిన దాడికి సంబంధించిన కోఆర్డినేట్లతో నేవీ కూడా పంచుకున్నట్లు డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ పేర్కొన్నారు. ఉగ్రవాద స్థావరాలను, పాకిస్తాన్ వైమానిక దళ స్థావరాలను నాశనం చేసిన తర్వాత, భారతదేశం తన లక్ష్యాన్ని సాధించి యుద్ధాన్ని నిలిపివేసింది. పాకిస్తాన్ యుద్ధాన్ని తీవ్రతరం చేయడానికి ధైర్యం చేసి ఉంటే, నేవీ ఆపరేషన్ సిందూర్లో చేరి ఉండేది. ఫలితంగా పాకిస్తాన్ విధ్వంసం జరిగేది. ఢిల్లీలో జరుగుతున్న కాన్క్లేవ్లో 30కి పైగా దేశాల నుండి ఆర్మీ చీఫ్లు, వైస్ చీఫ్లు, సీనియర్ మిలిటరీ కమాండర్లు చీఫ్స్ పాల్గొంటున్నారు. ఈ దేశాలలో భూటాన్, బురుండి, ఇథియోపియా, ఫిజి, ఫ్రాన్స్, ఘనా, కజకిస్తాన్, కిర్గిజ్స్తాన్, మంగోలియా, పోలాండ్, శ్రీలంక, టాంజానియా, ఉగాండా, ఉరుగ్వే, వియత్నాం, అల్జీరియా, అర్మేనియా, బంగ్లాదేశ్, బ్రెజిల్, కంబోడియా, ఇటలీ, నేపాల్, కెన్యా, రువాండా, సెనెగల్, ఆస్ట్రేలియా, ఈజిప్ట్, మలేషియా, మొరాకో, నైజీరియా, థాయిలాండ్, మడగాస్కర్ ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాద చరిత్ర, పాకిస్తాన్ ముఖ్యమైన పాత్ర గురించి డిప్యూటీ చీఫ్ వివరణ ఇచ్చారు. 2001 పార్లమెంటు దాడి, ఉరి దాడి, పుల్వామా (2019) ఉన్నప్పటికీ భారతదేశం సంయమనం పాటించిందని ఆయన వివరించారు. అయితే, పహల్గామ్ దాడి సహనానికి అడ్డంకులను బద్దలు కొట్టింది. ఈసారి పాకిస్తాన్కు భారత్ మరపురాని గుణ పాఠం నేర్పిందని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలు, పదకొండు వైమానిక స్థావరాలపై జరిగిన దాడుల వీడియోలు, ఛాయాచిత్రాలను లెఫ్టినెంట్ జనరల్ ఘాయ్ ప్రదర్శించారు. 88 గంటల ఆపరేషన్లో పాకిస్తాన్ వైమానిక దళ యుద్ధ విమానాలు, నిఘా విమానాలు, రవాణా విమానాలకు జరిగిన నష్టాన్ని కూడా ఆయన వివరించారు. పాకిస్తాన్కు ఎటువంటి నష్టం జరగకుండా, అంటే పౌరుల ప్రాణనష్టం జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు భారతదేశం ఉగ్రవాదంపై తన విధానాన్ని మార్చుకుందని భారత సైన్యం యుఎన్ శాంతి పరిరక్షక దళానికి తెలియజేసింది. ఉగ్రవాద సంఘటనలను ఇప్పుడు యుద్ధంగా చూస్తాము. భారతదేశం అణ్వాయుధ బ్లాక్మెయిల్కు లొంగిపోదు. ఇంకా, ఉగ్రవాదానికి పాల్పడేవారికి, దానిని సమర్థించేవారికి మధ్య ఎటువంటి తేడా ఉండదని ఆయన తెలిపారు.

## లాలూ ఇచ్చిన టిక్కెట్లను వెనక్కి తీసుకున్న తేజస్వి



పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష 'ఇండియా' కూటమి సీట్ల పంపకాల వ్యవహారం ఇంకా తేలకుండానే కూటమి ప్రధాన భాగస్వామిగా ఉన్న ఆర్జేడీ పలువురికి టిక్కెట్లు ఇవ్వడం, ఆ తర్వాత కొద్దిసేపటికే దానిని నిలిపి వేసి, ఇచ్చిన టిక్కెట్లను వెనక్కి తీసుకోవడం ఆసక్తికరంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. కోర్టుకు హాజరయ్యేందుకు ఢిల్లీకి వెళ్లిన లాలూప్రసాద్ యాదవ్, ఆయన భార్య రబ్రీదేవి సోమవారం సాయంత్రం తిరిగి బిహార్ చేరుకున్నారు. 10, సర్క్యులర్ రోడ్డులోని రబ్రీ బంగ్లా వద్ద అప్పటికే పెద్దఎత్తున టిక్కెట్ ఆశావహులు చేరుకున్నారు. లాలూ దంపతులు వచ్చిన కొద్దిసేపటికే పలువురు ఆశావహుల చేతికి పార్టీ సింబల్స్ రావడం, వారి ముఖాలు సంతోషంతో వెలిగిపోవడం కనిపించింది. ఆ తర్వాత కొద్దిసేపటికే ఢిల్లీ నుంచి వచ్చిన తేజస్వి యాదవ్ జరిగిన విషయం తెలుసుకుని అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. కూటమి భాగస్వాముల మధ్య సీట్ల కేటాయింపులు ప్రక్రియ పూర్తి కాకుండానే పార్టీ అభ్యర్థుల ఫోటోలు, వీడియోలు బయటకు వస్తే భాగస్వామ్య పక్షాలు ఏమనుకుంటారని లాలూకు నచ్చచెప్పి టిక్కెట్ల పంపిణీని నిలిపివేయించారు. అప్పటికే టిక్కెట్లు అందుకున్న నేతలను సాంకేతిక కారణాల వల్ల వాటిని తిరిగి ఇచ్చేయాల్సిందిగా తేజస్వి ఆదేశించారు. కాగా, 'ఇండియా' కూటమి భాగస్వాములకు సీట్ల కేటాయింపుపై ఆర్జేడీ మరికొద్ది గంటల్లోనే ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. రఘోపూర్ నియోజకవర్గం నుంచి తేజస్వి బుధవారంనాడు నామినేషన్ వేయనున్నట్టు చెబుతున్నారు.

# ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబానికి రాహుల్ పరామర్శ

● ఐపిఎస్ మృతి దళితులందరికీ సంబంధించినది

● ప్రధాని, సిఎంలు వెంటనే చర్యలు తీసుకోవాలనిడిమాండ్

న్యూఢిల్లీ : హరియాణా ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ మృతి ఒక కుటుంబానికి సంబంధించినది కాదని, దళితులందరికీ చెందినదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. ఈ విషయంపై ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబాన్ని రాహుల్ పరామర్శించారు. ఈ సందర్భంగా పూరన్కు నివాళు లర్పించిన ఆయన బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'పూరన్ కుమార్ ఒక అధికారి. ఆయనపై ఎలాంటి ఒత్తిడి తీసుకొచ్చారో దేశం అర్థం చేసుకుంటుంది. ఆ అధికారులపై వెంటనే చర్యలు తీసుకుని అరెస్ట్ చేయాలి. దళితుల పట్ల ఇలాంటి వైఖరి ఆమోదయోగ్యం కాదని రాహుల్ గాంధీ అన్నారు. ఈ వివక్ష 10-15 రోజులు కాదు ఎన్నో సంవత్సరాలుగా ఉంది. ఇతర అధికారులు ఈ వ్యవస్థతో కలిసి కెరీర్లను దెబ్బతీసేందుకు కొంతమంది అధికారులు పని చేస్తున్నారు. ఇది కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన విషయం కాదు. దేశంలోని దళితులకు సంబంధించినది. ఐపీఎస్ అధికారిపై జరిగిన వివక్ష దళితులుగా ఎంత విజయం సాధించినా, అణచివేత తప్పదనే తప్పుడు సందేశం వారికి వెళ్లేలా చేస్తోంది. దీనిని మేం అంగీకరించాం' అని రాహుల్ గాంధీ అన్నారు. పూరవ్ కుటుంబ సభ్యులు కేవలం గౌరవం మాత్రమే కోరుకుంటున్నారని రాహుల్ గాంధీ అన్నారు. 'ఐపీఎస్ను అగౌరవపరచడానికి, కెరీర్ను ముగించడానికి ప్రయత్నించారు. దీంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఆయన మరణం తర్వాత అయినా గౌరవించండి. ఆ అధికారి భార్య చెప్పింది ఇదే. అధికారి అంత్యక్రియల ఊరేగింపు జరగడానికి అనుమతించాలని లోక్సభ ప్రతిపక్ష నేతగా అడుగుతున్నా. సంబంధిత అధికారులపై ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబంపై ఉన్న ఒత్తిడిని తగ్గించాలి' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇక, ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్ను హరియాణా ప్రభుత్వం సెలవుపై పంపించింది. ఈ బాధ్యతలను తాజాగా ఓం ప్రకాశ్ సింగ్కు అప్పగించింది. ఈ మేరకు హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి రోహ్తక్ ఎస్పీ నరేంద్ర బిజర్నియాను బదిలీ చేశారు. మరోవైపు ఇదిలా ఉండగా పూరన్ కుమార్ భార్య అమ్నీత్ పి కుమార్కు చండీగఢ్ పోలీసులు నోటీసు జారీ చేశారు. విచారణలో భాగంగా పూరన్ కుమార్కు చెందిన ల్యాప్టాప్ను సమర్పించాలని నోటీసులో తెలిపారుపూరన్ కుమార్ (52)



స్వరాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 2001 బ్యాచ్ హరియాణా క్యాడర్కు చెందిన పూరన్ అక్టోబర్ 7న చండీగఢ్లో తన నివాసంలో రివాల్వర్తో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆయన భార్య ఐఏఎస్ అధికారిణి అయిన అమ్నీత్ కుమార్ విదేశీ పర్యటనలో ఉండగా జరిగింది. కుల వివక్ష, వేధింపులు, అవమానాలతోనే బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు ఆయన సూసైడ్నోట్లో పేర్కొన్నారు. ఇందులో ఎనిమిది మంది అధికారుల పేర్లను చేర్చారు. ఇక, ఈ కేసు దర్యాప్తునకు చండీగఢ్ పోలీసులు ఆరుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేశారు.

# మావోయిస్టులకు బిగ్ షాక్

● ఆయుధాలు వదిలేసిన అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్

● మరో 60 మందితో కలిసి గడ్చిరోలిలో ఆయుధాలు వదిలేసినట్లు అధికారిక వర్గాల వెల్లడి



న్యూఢిల్లీ : మావోయిస్టు అగ్రనేత, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను, అలియాస్ భూపతి పోలీసుల ఎదుట లొంగిపోయారు. 60 మంది మావోయిస్టులతో కలిసి ఆయన గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయినట్లు ఛత్తీస్గఢ్ ఉపముఖ్యమంత్రి విజయ్శర్మ తెలిపారు. మావోయిస్టు నేతలు జనజీవన స్రవంతిలో కలవడాన్ని స్వాగతిస్తున్నామని, అలా చేయకుంటే సాయుధ దళాలు సరైన పద్ధతిలో జవాబిస్తాయని విజయ్శర్మ పేర్కొన్నారు. నక్సలిజం అంతం కావాలని బస్తర్ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. 1970లో మల్లోజుల మావోయిస్టు పీపుల్స్ గ్రూప్లో చేరారు. మావోయిస్టు అగ్రనేత మల్లోజుల కోటేశ్వర్రావు అలియాస్ కిషన్ జీకి ఈయన తమ్ముడు. పార్టీ విధివిధానాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన మల్లోజుల తలపై ఆరు కోట్లకు పైగా నజరానా ఉంది. ఇటీవలే కాల్పుల విరమణ, శాంతి చర్చల పేరుతో ఈయన అభయ్ పేరుతో కరపత్రాలు విడుదల చేశారు.

**మల్లోజులు లేఖను వ్యతిరేకించిన హిడ్మా, దేవ్జీ!**

ఆయుధాలు వదిలేసి శాంతి చర్చలకు వెళ్లాలని ఈ ఏడాది సెప్టెంబర్లో మల్లోజుల ఓ లేఖను విడుదల చేశారు. అందుకు మావోయిస్టు పార్టీ నార్త్ బస్తర్ డివిజన్ కమిటీ కూడా మద్దతిచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మల్లోజులు విడుదల చేసిన లేఖను హిడ్మా, దేవ్జీ వ్యతిరేకించినట్లు సమాచారం. ఈ క్రమంలో ఇంతకాలం పార్టీ చేసిన తప్పులకు, ఉద్యమం ఓడిపోకుండా కాపాడలేకపోయినందుకు బాధ్యత వహిస్తూ పొలిట్బ్యూరో సభ్యుడిగా క్షమాపణలు కోరుతున్నానని పేర్కొంటూ మరో లేఖను విడుదల చేశారు. అందులో "ఇంత నష్టానికి, ఇన్ని బలిదానాలకు దారితీసిన విప్లవోద్యమ బాధ్యతల్లో కొనసాగడానికి తాను అర్హుడిని కాదని భావిస్తున్నా. ప్రస్తుతం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఈ నిర్ణయం సరైంది కాదని భావించవచ్చు. కానీ పరిస్థితులు దీన్ని అనివార్యం చేశాయి. వందల మంది మావోయిస్టులను కోల్పోతున్న పరిస్థితుల్లో మిగిలిన వారినైనా కాపాడుకోవాలి. విప్లవోద్యమాన్ని విజయవంతంగా నడిపించడానికి బహిరంగంగా ప్రజల్లోకి వెళ్లడం తప్ప మరో దారి లేదు" అని మల్లోజుల తన లేఖలో తెలిపారు. మల్లోజుల లొంగుబాటుపై ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి స్పందించారు. "2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని నిర్మూలించాలనే లక్ష్యం నెరవేరుతుందని, ఛత్తీస్గఢ్ అంతటా ముఖ్యంగా బస్తర్ ప్రాంతంలో వేగవంతమైన అభివృద్ధి జరుగుతుందని నేను ఆశిస్తున్నాను" అని అన్నారు. ఈ విషయంపై ఛత్తీస్గఢ్ ఉపముఖ్యమంత్రి విజయ్ శర్మ కూడా స్పందించారు. "బస్తర్ ప్రజలు నక్సలిజాన్ని అంతం చేయాలని నిర్ణయించుకున్నారు. సంవత్సరం క్రితం ఒక మహిళా పొలిట్ బ్యూరో సభ్యురాలు లొంగిపోయింది. నేడు ఆమె భర్త, పొలిట్ బ్యూరో సభ్యుడు కూడా జన జీవన స్రవంతిలో కలిశారు. ఆయుధాలు విడిచిపెట్టి జనజీవన స్రవంతిలోకి కలిసేవారిని వారిని మేం స్వాగతిస్తాం. అలా చేయని వారికి సాయుధ దళాలు సరైన పద్ధతిలో జవాబు ఇస్తాయి." అని తెలిపారు.

# ప్రచార ప్రకటనలపై జర జాగ్రత్త

● బిహార్ ఎన్నికలవేళ కమిషన్ కీలక ఆదేశాలు ● సోషల్ మీడియాతో సహా ఎలక్ట్రానిక్ లేదా డిజిటల్ ప్లాట్ఫామ్‌లపైనా నిఘా ● రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతులు తప్పనిసరి నిబంధనలు ఉల్లంఘన జరిగేతే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు




పట్నా : నవంబర్లో బిహార్లో శాసన సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్(ఈసీ) రాజకీయ పార్టీలకు కీలక సూచనలు చేసింది. రాజకీయ ప్రచార ప్రకటనలకు పార్టీలు తప్పనిసరిగా ముందుస్తు అనుమతులు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు రాజకీయ పార్టీలకు, పోటీ చేసే అభ్యర్థులకు ఈసీ మార్గదర్శకాలు జారీ చేసింది. అభ్యర్థులు సోషల్ మీడియాతో సహ ఎలక్ట్రానిక్ లేదా డిజిటల్ ప్లాట్ఫామ్లలో అభ్యర్థులు ఏదైనా ప్రకటనలను ప్రచురించడానికి లేదా ప్రసారం చేయడానికి ముందు మీడియా సర్టిఫికేషన్ మోనటరింగ్ కమిటీ నుంచి ముందస్తు ధ్రువీకరణ పొందడం తప్పనిసరి అని పేర్కొంది.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు!**

ఎన్నికల్లో సోషల్ మీడియా ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో, అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేసేటప్పుడు వారి అధికారిక సోషల్ మీడియా ఖాతాల వివరాలను అందించాలని ఆదేశించింది. రాజకీయ ప్రకటనల కోసం ముందస్తు ధ్రువీకరణ ప్రక్రియను పర్యవేక్షించడానికి జిల్లా, రాష్ట్రస్థాయిలో పలుమీడియా సర్టిఫికేషన్, %వీజవీజ%లను ఏర్పాటు చేసినట్లు ఈసీ పేర్కొంది. రాజకీయ ప్రచారాల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం కోసం ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. నిబంధనలను ఉల్లఘించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం, అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన 75 రోజుల్లోపు ప్రచార ఖర్చుల పూర్తి వివరాలను రాజకీయ పార్టీలు సమర్పించాలని సూచించింది. ఖర్చుల నివేదికలో ప్రకటనల కోసం డిజిటల్ ప్లాట్ఫామ్లకు చేసిన అన్ని చెల్లింపులు, అలాగే కంటెంట్ రూపొందించడం, ప్రచారం, సోషల్ మీడియా ఖాతాల నిర్వహణ కోసం అయ్యే ఖర్చులు తప్పనిసరిగా ఉండాలని రాజకీయ పార్టీలకు (ఈసీ) సూచించింది.

**వీడియో, ఆడియో సందేశాలపై నిషేధం!**

ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత 48 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్లు, ఆడియో సందేశాలు చేయరాదని ఎన్నికల సంఘం హెచ్చరించింది. అలాగే టీవీ, కేబుల్ నెట్వర్క్, రేడియోల్లో ఎన్నికలకు సంబంధించి రాజకీయ ప్రకటనలు చేయరాదని తెలిపింది. పోలింగ్ ప్రాంతంలో ఆడియో విజువల్ డిస్ప్లేలు నిషేధించినట్లు పోల్ ఆథారిటీ పేర్కొంది. బిహార్ నవంబర్ 6న మొదటి దశ పోలింగ్ ప్రారంభమవుతున్న తరుణంలో ఈసీ నిర్ణయం తీసుకుంది. కాగా బిహార్లో నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయి. అదే నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నేపథ్యంలో బిహార్ రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. అధికార ఎన్డీఏ, ప్రతిపక్ష మహాగట్ బంధన్ పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ప్రస్తుతం బిహార్లో అసెంబ్లీ గడువు నవంబర్ చివరి వారంలో ముగియనుంది. ప్రస్తుతం అక్కడ ఎన్డీఏ పార్టీ అధికారంలో ఉంది.

**నవంబర్ 11న ఉప ఎన్నికలు :** మరోవైపు ఏడు రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11న ఉప ఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్లోని అంతా, ఝార?ండ్లోని ఘట్శిలా, తెలంగాణలోని జూబ్లీహిల్స్, పంజాబ్లోని తర్నారన్, మిజోరంలోని దంపా, ఒడిశాలోని నౌపాధాతోపాటు జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోని బద్గామ్, నగ్రోటా స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయని ఈసీ వెల్లడించింది.

# అంతా మీ ఇష్టమేనా..?

### ఈడీపై బీఆర్ గవాయ్ ఆగ్రహం



న్యూఢిల్లీ : భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్ లతో కూడిన ధర్మాసనం ఈడీపై విరుచుకుపడింది. మంగళవారం సుప్రీంకోర్టులో తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ పిటిషన్ను విచారణకు వచ్చింది. రూ.1,000 కోట్ల కుంభకోణానికి సంబంధించి తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ అధికారుల ప్రాంగణాలపై ఈడీ దాడులు చేసింది. ఈ దాడులను సవాలు చేస్తూ.. ఈడీ చర్యలపై స్టే ఇవ్వాలని కోరుతూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. తమిళనాడు ప్రభుత్వం తరపున వాదించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్.. ప్రభుత్వ సంస్థ అయిన తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ కి సంబంధించిన కేసని తెలిపారు. ప్రభుత్వ సంస్థపై ఎలా దాడులు చేస్తారని ప్రశ్నించారు. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్లపై దాడులు జరిగాయని ఆయన కోర్టుకు తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ప్రభుత్వ సంస్థ కంప్యూటర్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు స్పష్టం చేశారు. ఇది దిగ్భ్రాంతికరమని వాపోయారు. ఎఫ్ఐఆర్ అనంతరం.. ఈసీఐఆర్ పూర్తి చేసి.. ఈ కేసును క్షణాల్లో ముగించవచ్చు.. అనంతరం ప్రభుత్వం ఏం చేయాలో ఏం చేయకూడదో నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. కానీ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అనవసరంగా రాష్ట్రాన్ని వేధిస్తోందని సిబల్ తెలిపారు. దీనికి ప్రతిస్పందనగా, ఈడీ తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు మాట్లాడుతూ, మొత్తం 47 ఎఫ్ఐఆర్లు నమోదు చేశారని.. పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయన్నారు.. ఈ నేరాలపై ఈడీ పని చేస్తోందని తెలిపారు. ఈ అధికారులందరిపై కంపెనీ డబ్బును అక్రమంగా ఎలా ప్రక్షాళన చేసిందో తాము దర్యాప్తు చేస్తున్నామన్నారు.



నా విజయం నా దగ్గర ఉన్నదానిపై ఆధారపడి ఉండదు, కానీ నేను ఏమి ఇవ్వగలను అనే దానిపై ఆధారపడి ఉంటుంది."

-హోమి భాభా



"మరో ప్రపంచం సాధ్యమే కాదు, ఆమె తన దారిలో ఉంది. ప్రశాంతమైన రోజున, ఆమె శ్వాసను నేను వినగలను."-

అరుంధతి రాయ్



"ధైర్యంగా మరియు ముక్కుసూటిగా ఉండే వ్యక్తులను ప్రపంచం ఆరాధిస్తుంది. తమ సత్యాలను దాచే వారిని కాదు."-

ఖుష్వంత్ సింగ్



# జోగి రమేష్ ఒక అసాంఘిక శక్తి




- కల్తీ మద్యంలో జగన్, జోగి రమేష్ను వెంటనే అరెస్ట్ చేయాలి
- జోగి రమేష్ జగన్ జేబులోని మనిషే
- జోగి రమేష్, అద్దేపల్లి జనార్ధనరావు కల్తీ మద్యం భాగస్వాములే

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. జోగి రమేష్ అనే అసాంఘిక శక్తి చంద్రబాబునాయుడికి చెడ్డ పేరు తెచ్చేందుకు చిత్తూరు జిల్లాలో తన చిన్ననాటి స్నేహితుడైన అద్దేపల్లి జనార్ధనరావుతో కలిసి కల్తీ మద్యం వ్యాపారం డ్రామాను ఆడారు. కల్తీ మద్యం తయారు చేసిన జయచంద్రా రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన వెంటనే, జోగి రమేష్ ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం తయారవుతోందని, ఇది ప్రభుత్వంపై నిందలు వేయడానికి కుట్ర పన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్లను చెడ్డవారిగా చిత్రీకరించడమే జోగి రమేష్ పనిగా పెట్టుకున్నాడు. అద్దేపల్లి జనార్ధనరావుతో జోగి రమేష్కు స్నేహం ఉందని అతనే స్వయంగా అంగీకరించాడు. నాకు అద్దేపల్లి జనార్ధనరావుకు ఏ సంబంధం అని ప్రశ్నించారు. అద్దేపల్లికి సంబంధించిన ఏఎన్ఆర్ బార్ ప్రజలకు ఇబ్బంది కలిగించిందని ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు చేశాను. 24వ తేదీన ఆఫ్రికాకు వెళ్లాల్సిన అద్దేపల్లి జనార్ధనరావు 23వ తేదీ సాయంత్రం 8:30 నుంచి 9:30 వరకు జోగి రమేష్ ఇంటిలో మాట్లాడుకున్నారు. జోగి రమేష్ ఇంటి సీసీ కెమెరాలు బయటపెట్టితే నిజాలు తెలుస్తాయి. గుమ్మడి కాయల దొంగలు ఎవరు అంటే భుజాలు తడుముకునేలా జోగి రమేష్ వ్యవహారం ఉంది. తంబళపల్లి, ములకలచెరువులో కల్తీ మద్యం గురించి జోగి రమేష్ అనుచరుడు సురేష్ ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చింది వాస్తవం కదా? ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం జోగి కనుసన్నల్లోనే జరిగింది. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేసే జోగి రమేష్ కుట్రలపై రాజద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి. కుట్రలు చేసి టీడీపీ నాయకులపై నిందలు వేయడం వైసీపీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య. జగన్ రెడ్డి పాలనలో జరిగిన కల్తీ మద్యం కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి కల్తీ మద్యం డ్రామాను తెర పైకి తెచ్చారు. మంత్రి పదవి కోసం చంద్రబాబు ఇంటిపైకి వెళ్లిన జోగి రమేష్ను ఇప్పుడు జగన్ కల్తీ మద్యంలో భాగస్వామిని చేశాడు. కల్తీ మద్యం కుంభకోణంలో జగన్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి. జోగి రమేష్ జగన్ జేబులోని మనిషి.. జగన్ డైరెక్షన్లోనే జోగి రమేష్, అద్దేపల్లి జనార్ధనరావు కల్తీ మద్యం వ్యాపారం చేశారు. కల్తీ మద్యం జరగకుండా కూటమి ప్రభుత్వం సురక్ష యాప్ను తీసుకొచ్చింది. 2019 ఎన్నికల ముందు నారాసుర రక్త చరిత్ర, కోడికత్తి డ్రామాలు ఆడారు.. 2024 ఎన్నికల ముందు గులకరాయి డ్రామాలు ఆడారు.. ప్రతిసారీ ఏదో ఒక డ్రామాతో టీడీపీ నేతలపై నిందలు వేయడం వారి అలవాటుగా మారింది. రాష్ట్రంలో ఎక్కడైనా మరణాలు జరిగినా, అనారోగ్యంతో చనిపోయినా, యాచకులు చనిపోయినా అది కల్తీ మద్యం వల్లే అని వైసీపీ నేతలు చెబుతున్నారు. జగన్ రెడ్డి పాలనలో జరిగిన మద్యం కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి వైసీపీ కుట్రలు చేస్తోంది. గతంలో అమరావతి భూసేకరణ సమయంలో వైసీపీ మాజీ ఎంపీ నందిగామ సురేష్ అరటి తోటలు దగ్ధం చేశారు.. 2024లో ప్రకాశం బ్యారేజ్ను ఇనుప బోట్లతో కూల్చే ప్రయత్నం చేసి అమరావతి మునిగిపోతుందని ఫేక్ ప్రచారం చేశారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ నాయకత్వంలో 1.33 లక్షల కోట్ల పెట్టుబడితో గూగుల్ క్లౌడ్ దేశంలో తొలిసారిగా మన రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడం చారిత్రక విజయం. ఉత్తరాంధ్రలో డేటా సెంటర్లు, ఐటీ పరిశ్రమలు తీసుకురావడం జరుగుతోంది. రాయలసీమకు పరిశ్రమలు తీసుకురావడం జరుగుతోంది. అమరావతిని అభివృద్ధి చేయడం జరుగుతోంది. నిజమైన వికేంద్రీకరణ అంటే ఇదే. కూటమి ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలని వైసీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారు.

## కనకదుర్గ అమ్మ సేవలో కేరళ డీజీపీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి కేరళ రాష్ట్ర డీజీపీ, తెలుగువారు అయిన రావాడ ఆజాద్ చంద్రశేఖర్ ఐపీఎస్, ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ శీనానాయక్, ఆలయ ఛైర్మన్ రాధాకృష్ణ, ఇతర ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శన అనంతరం ఆలయ పండితులు ఆజాద్ చంద్రశేఖర్కు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం అధికారులు అమ్మవారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్, ఈఓ, ధర్మకర్తలు ఆజాద్ చంద్రశేఖర్తో మాట్లాడి, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమాల పట్ల డీజీపీ సంతృప్తి వ్యక్తం చేశారు..అనంతరం ఆజాద్ చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడుతూ, అమ్మవారి దర్శనం చాలా ఆనందంగా జరిగిందని, ఈ అవకాశం కల్పించిన అధికార్లుకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## గూగుల్‌తో ఏపీ ఒప్పందం చారిత్రాత్మకం

- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి
- విశాఖ మరింతగా అభివృద్ధి చెందుతుంది
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కి అభినందనలు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి గూగుల్తో ఏపీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం. చారిత్రాత్మకమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ కు మంగళవారం అభినందనలు తెలిపారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఒప్పందం చారిత్రాత్మక ఘట్టం %-% మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు.సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దూరదృష్టి ఫలితమే ఈ గొప్ప ఒప్పందం జరిగిందని కొనియాడారు.గూగుల్ డేటా సెంటర్తో ఉత్తరాంధ్రలో అభివృద్ధి నూతన యుగం ప్రారంభమైందన్నారు.ప్రపంచ పటంలో విశాఖకు కొత్త గుర్తింపు దక్కిందని మంత్రి చెప్పారు. దీనివల్ల1.88 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి అన్నారు. టెక్నాలజీ, ఉద్యోగాలు, అభివృద్ధి కేంద్రంగా విశాఖ రూపుదిద్దుకోనుంది దీనివల్ల ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందుతుందని మంత్రి చెప్పారు. సీఎం చంద్రబాబు సాంకేతిక దృష్టితోనే ఏపీకి గూగుల్ లాంటి మహా సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. రియల్ టైమ్, హిస్టారికల్ డేటాతో వేగంగా నిర్ణయాలు తీసుకునే కొత్త యుగం ప్రారంభమైంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఆలోచనతోనే అభివృద్ధి కొత్త దిశలోకి అడుగుపెట్టాం అని మంత్రి చెప్పారు . వచ్చే ఫిబ్రవరిలో గ్లోబల్ ఏకైక కాన్ఫరెన్స్ నిర్వహణకు సీఎం చంద్రబాబు ఆలోచన ప్రగతిశీలం గా అద్దం పడుతోందన్నారు. టెక్నాలజీ అందిపుచ్చుకోవటంలో భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందిప్రతి కుటుంబానికి ఏఐ సాంకేతికతను చేరవేయాలన్న సీఎం చంద్రబాబు సంకల్పం ప్రశంసనీయం అని చెప్పారు. నేడు ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణమైన రోజు ఇది అని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.

## శబరిమల బంగారం మాయం కేసులో సంచలన విషయాలు




- స్వర్ణ తాపడం చేయించేందుకు ముందుకు వచ్చిన దాత కు స్థిరమైన ఆదాయమే లేదట
- దాతల పేర్లను కప్పిపెట్టి తానే విరాళమిచ్చినట్లు ప్రచారం
- స్వామి వారికి చెందిన 4.5 కిలోల బంగారం మాయం

శబరిమల ఆలయంలో బంగారం చోరీ వ్యవహారంలో సంచలన విషయాలు బయటపడుతున్నాయి. ఆలయ సన్నిధానంలో గర్భగుడి, ద్వార పాలక విగ్రహాలకు బంగారు తాపడం పనులలో ఏకంగా 4.5 కిలోల బంగారం మాయం కావడం దేశవ్యాప్తంగా అయ్యప్ప భక్తులను కలవరపరిచింది. దీంతో కేరళ హైకోర్టు స్పందించి సిట్ విచారణకు ఆదేశించింది. బంగారు తాపడం పనుల బాధ్యత తీసుకున్న దాత ఉన్నికృష్ణన్ ను విచారించిన అధికారులు.. అతడికి స్థిరమైన ఆదాయమే లేదని తేల్చారు.బెంగళూరుకు చెందిన ఉన్నికృష్ణన్ గతేడాది ఐటీ శాఖకు సమర్పించిన ఆదాయ వివరాలను పరిశీలించడంతో ఈ విషయం బయటపడింది. ఇతర దాతలు, కంపెనీలు ఆలయానికి ఇచ్చిన విరాళాలను ఉన్నికృష్ణన్ తానే ఇచ్చినట్లు ప్రచారం చేసుకున్నట్లు అధికారుల విచారణలో తేలింది. శబరిమల ఆలయ వ్యవహారాలను పర్యవేక్షించే ట్రావెన్ కోర్ దేవోసం బోర్డు (టీడీబీ) విజిలెన్స్ విభాగం నివేదికలోనూ ఇదే విషయం వెల్లడించింది.సామాజిక సేవ కోసం కామాక్షి ఎంటర్ప్రైజెస్ సంస్థ ఉన్నికృష్ణన్ బ్యాంకు అకౌంట్లో రూ.10.85 లక్షలు జమ చేసిందని అధికారులు గుర్తించారు. అదేవిధంగా, శబరిమల గుడిలో స్వర్ణ తాపడం పనులకు బళ్లారికి చెందిన వ్యాపారి గోవర్ధన్ నిధులు అందజేసినట్లు విచారణలో బయటపడింది. శ్రీకోవెలకు గుమ్మం తానే ఇచ్చానని ఉన్నికృష్ణన్ చెప్పుకున్నా.. బెంగళూరుకు చెందిన వ్యాపారి అజికుమార్ దానిని అందజేయడం గమనార్హం. ఈ ఏడాది అన్నదాన మండప నిర్మాణానికి రూ.10 లక్షలు, అన్నదానం కోసం రూ.6 లక్షలు ఉన్నికృష్ణన్ అందించారు.2017లోనూ అన్నదానం కోసం రూ.8.20 లక్షల నగదుతో పాటు 17 టన్నుల బియ్యం, 30 టన్నుల కూరగాయలు ఇచ్చినట్టు విజిలెన్స్ నివేదిక తెలిపింది. ఈ విరాళాలను పరిశీలించి గర్భగుడి స్వర్ణ తాపడం పనులను ఉన్నికృష్ణన్ కు అప్పజెప్పినట్లు తెలుస్తోంది. అయితే, స్వర్ణ తాపడం పనులు పూర్తయిన తర్వాత స్వామి వారికి చెందిన బంగారంలో 4.5 కిలోలు మాయమైనట్లు తేలడంతో గందరగోళం నెలకొంది. ఈ కేసులో ఉన్నికృష్ణన్ ను ఏ1 నిందితుడిగా పేర్కొన్న సిట్.. టీడీబీకి చెందిన పలువురు అధికారులను ఇతర నిందితులుగా చేర్చింది.

**అసలేం జరిగిందంటే..**

2019లో శబరిమల అయ్యప్ప గర్భగుడికి టీడీబీ స్వర్ణ తాపడం చేయించింది. స్వామి వారికి భక్తులు సమర్పించిన బంగారాన్ని ఇందుకోసం వెచ్చించింది. ఈ స్వర్ణ తాపడానికి అయ్యే ఖర్చును భరించి, పనులు చేయించే బాధ్యతను ఉన్నికృష్ణన్ కు టీడీబీ అప్పగించింది. పనులు పూర్తయ్యాక స్వర్ణ తాపడం కోసం అప్పగించిన బంగారం లెక్కల్లో తేడా వచ్చింది. ప్రాథమిక విచారణలో మొత్తం 4.5 కిలోల బంగారం మాయమైనట్లు తేలింది.

## రేపు కర్నూలులో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ సభ

- ముఖ్య అతిథిగా రానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
- సభ విజయవంతం చేసేందుకు టీడీపీ ప్రణాళికలు
- డోన్ నియోజకవర్గ కోర్డినేటర్‌గా దామచర్ల నియామకం
- ఎమ్మెల్యే కోట్ల జైసూర్య ప్రకాష్ రెడ్డి నేతృత్వంలో కార్యాచరణ




డోన్ : 16 వ తేదీన కర్నూల్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సందర్భంగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ని డోన్ నియోజకవర్గ కోర్డినేటర్ గా నియమించడం జరిగినది. ఈ సందర్భంగా ఈరోజు ఉదయం డోన్ శాసనసభ్యులు కోట్ల జైసూర్య ప్రకాష్ రెడ్డి కార్యాలయం నందు వారి అధ్యక్షతన నియోజకవర్గ కార్యకర్తలు సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం ఉద్దేశించి ఒంగోలు శాసనసభ్యులు జనార్దన్ రావు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీగారి బహిరంగ సభకు ప్రతి గ్రామం నుండి అందరూ తరిలిరావాలి అన్ని, మీ గ్రామాలకు బస్సు లు, భోజన ఏర్పాట్లు చేయడం జరుగుతున్నది అన్ని తెలియజేసారు. నియోజకవర్గం నుండి 10,000 మందికి తగ్గకుండా ఏర్పాట్లు చేసారు కనుక ప్రతి ఒక్క కార్యకర్త మరియు నాయకులు భాదత్యగా తీసుకోని ఈ సభను విజయవంతం చేయాలి అన్ని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పరిశీలుకులు కెసీ హరి గారు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జి లు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నడం జరిగినది.

## ఏపీ బ్రాండ్ పునరుద్ధరణతోనే భారీ పెట్టుబడులు



- విశాఖలో గూగుల్ డాటా సెంటర్ దేశానికే తలమానికం
- గూగుల్ పెట్టుబడుల వెనుక ఐటీ మంత్రి లోకేష్ కీలక పాత్ర
- అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ సంస్థను సంప్రదించారు
- ఏఐ డాటా సెంటర్తో విద్య, వైద్యం, వ్యవసాయం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు
- గూగుల్ ఇన్వెస్టిమెంట్‌పై శుభాకాంక్షలు తెలిపిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో సీఎం చంద్రబాబు

అమరావతి :- ఏపీ బ్రాండ్ పునరుద్ధరణతోనే 16 నెలల్లో భారీ పెట్టుబడులు సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటు ఏపీ చరిత్రలోనే కాకుండా...దేశ ఐటీ చరిత్రలోనే ఇదొక పెద్ద మలుపు కానుందని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ దశ దిశ నాడు మైక్రోసాఫ్ట్ మారిందని....నేడు ఏపీలో గూగుల్ డాటా సెంటర్ ఆ పాత్ర పోషిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీకి గూగుల్ డాటా సెంటర్ రావడంలో ఐటీ మంత్రి లోకేష్ కీలక పాత్ర పోషించారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ సంస్థను సంప్రదించి...నిరంతరం ఫాలో అప్ చేయడం వల్లే లక్ష్యాన్ని చేరుకున్నామని సీఎం అన్నారు. ఢిల్లీలో గూగుల్ సంస్థ నిర్వహించిన భారత్ ఏఐ శక్తి సదస్సులో పాల్గొన్న అనంతరం అమరావతికి చేరుకున్న సీఎం చంద్రబాబుకు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు శుభాకాంక్షలతో స్వాగతం పలికారు. థాంక్యూ సీఎం సార్, గూగుల్ కమ్స్ టు ఏపీ అంటూ సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలతో సీఎం చంద్రబాబు కొద్దిసేపు ముచ్చటించారు. లిఏఐ డాటా సెంటర్తో విద్య, వైద్యం, వ్యవసాయంలో కీలక మార్పులులి ఏఐ డాటా సెంటర్ ఏర్పాటుతో విద్య, వైద్యం, వ్యవసాయం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు వస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. ఇటువంటి సంస్థల రాకతో కలిగే మేలును ప్రజలకు వివరించాలని నేతలకు సూచించారు. సామాన్యులకు సైతం డేటా సెంటర్ ప్రయోజనాలేంటో తెలిసేలా అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రానికి వచ్చిన ఈ భారీ పెట్టుబడి తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. '30 ఏళ్ల క్రితం ఐటీని ప్రోత్సహించినప్పుడు నాడు సమాజంలో ఆ రంగంపై ఇంత అవగాహన, చర్చ, పోటీ లేదు. కానీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగానికి ఉన్న అవకాశాలను నాడు ఊహించి ప్రణాళికలు అమలు చేశాం. దీనికోసం అనేక విమర్శలను కూడా ఎదుర్కొన్నాం. నాడు ముఖ్యమంత్రులు కంపెనీల కోసం విదేశాలకు వెళ్లి పెట్టుబడులు ఆకర్షించిన సందర్భాలు లేవు. అయితే విదేశాల్లో తిరిగి, దావోస్ పెట్టుబడుల సదస్సులకు వెళ్లి పరిశ్రమలు తెచ్చేందుకు పయత్నాలు చేశాం. అనేక ప్రయత్నాలతోనే హైదరాబాద్కు మైక్రోసాఫ్ట్ సహా అనేక కంపెనీలను తెచ్చి ఐటీకి పునాది వేశాం. నాడు మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ ముఖచిత్రాన్ని మార్చేసింది. అనేక కంపెనీలు రావడానికి నాడు మైక్రోసాఫ్ట్ కారణం అయ్యింది. నేడు విశాఖకు వస్తున్న గూగుల్ ఏఐ డాటా సెంటర్ పెట్టుబడి కూడా అంతే ప్రభావాన్ని చూపుతుంది. విశాఖను ఐటీ హబ్గా చేసేందుకు మనం చేస్తున్న ప్రయత్నాల్లో ఇదో పెద్ద ముందడుగు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం రాష్ట్రానికి శుభ పరిణామం

**హోం మంత్రి వంగలపూడి అనిత**



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్,అక్టోబర్ 14 : గూగుల్ డేటా సెంటర్ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని గూగుల్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం ఎంతో గర్వకారణమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలవనుందన్నారు. గూగుల్ డేటా సెంటర్ రాకతో ఉత్తరాంధ్ర ప్రాంతం ప్రపంచ పటంలో గుర్తింపు పొందబోతోందని, ఈ కేంద్రం ద్వారా సుమారు 1.88 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి అని పేర్కొన్నారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైదరాబాద్లో హైటెక్ సిటీ అభివృద్ధికి బాటలు వేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ సమయంలో మైక్రోసాఫ్ట్ను హైదరాబాద్కు తీసుకువచ్చారు. ఇప్పుడు విశాఖను ఐటీ హబ్గా అభివృద్ధి చేయడంలో చంద్రబాబు దూరదృష్టి స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. గూగుల్ను విశాఖకు తీసుకురావడం పెద్ద విజయం అని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర వాసిగా ఎంతో గర్వంగా, సంతోషంగా ఉందని, విశాఖను ఐటీ హబ్గా మార్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు మంత్రి అనిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మహిళల గౌరవాన్ని దెబ్బ తీసే ప్రతీ వ్యాఖ్యను తీవ్రంగా పరిగణన లోకి తీసుకుంటాం

## మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు వ్యాఖ్యలపై ఖండన

- మహిళలకు క్షమాపణలు చెప్పకుంటే తీవ్రంగా పరిగణిస్తాం
- హెచ్చరించిన కమిషన్ ఛైర్ పర్సన్ డా. రాయపాటి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మహిళలను కించపరిచే విధంగా వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వ్యాఖ్యలు చేయడాన్ని 'రాష్ట్ర మహిళా కమిషన' తీవ్రంగా ఖండిస్తున్నట్లు కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ చెప్పారు. "ఆడవాళ్ళంతా తాగుబోతులు" అన్న మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వ్యాఖ్యలపై మంగళవారం మీడియా కథనాలు దుమారం రేగాయి. ఈ వ్యవహారంపై మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ మీడియాతో మాట్లాడి తీవ్రంగా స్పందించారు. మహిళలను అవమానపరుస్తూ చేసిన ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి మచ్చగా చెప్పారు. అలాగే, ఆయన దిగజారుడు మాటల్ని బట్టి బొల్లా బ్రహ్మనాయుడుకి మహిళల పట్ల ఉన్న చులకన భావం అర్థమవుతుందన్నారు. మహిళలను అగౌరవపరిచినందుకు బహిరంగ క్షమాపణలు చెప్పాల్సిన నైతిక బాధ్యత బ్రహ్మనాయుడు పై ఉందన్నారు. అలా చేయకుంటే మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణిస్తుందని రాయపాటి శైలజ హెచ్చరించారు. ప్రజాప్రతినిధుల మాటలు ప్రజలు ఆదర్శవంతంగా స్వీకరించేలా ఉండాలి తప్ప అసహ్యించుకునేలా ఉండరాదని హితవు చెప్పారు. సంస్కారవంతులెవరూ బొల్లా బ్రహ్మనాయుడు మాదిరిగా మాట్లాడరని చెప్పారు. మహిళలను అవమానించే నాయకులు ప్రజాసేవకు అనర్హులని రాయపాటి శైలజ అన్నారు. ఒక మహిళపై ఎవరైనా వ్యాఖ్యలు చేసే ముందు వారింట్లో తల్లి, చెల్లి, భార్య, నిత్యం పూజించే దేవత కూడా మహిళనే అనేది గుర్తుపెట్టుకోవాలన్నారు. మహిళల గౌరవాన్ని దెబ్బ తీసే ప్రతీ వ్యాఖ్యను కూడా కమిషన్ తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటుందని తెలిపారు. మహిళల్ని తూలనాడుతూ వ్యాఖ్యలకు పాల్పడే రాజకీయ నేతలపై నిఘాపెట్టి .

## ఏ ఒక్కరినీ వదిలిపెట్టం

- కారు కూతలు కూస్తే జోగి తోలు తీస్తాం
- సురక్ష యాప్ అమలు పరిశీలించిన మంత్రి కొల్లు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి కల్తీ మద్యం అంటూ కుట్రకు తెరలేపిన ఏ ఒక్కరినీ వదలమని మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్ ఇచ్చారు. కుట్రకు పాల్పడ్డ నిందితులు ఎక్కడ దాక్కున్నా పట్టుకొచ్చి శిక్షిస్తామన్నారు. శవరాజకీయాల్లో ఆరితేరిన జగన్ కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. విజయవాడలో మద్యం దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు మంత్రి కొల్లు రవీంద్ర. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ అమలును మంత్రి స్వయంగా పరిశీలించారు. యాప్ ఉపయోగాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో జోగి రమేష్.. చంద్రబాబు ఇంటికి వచ్చినందుకే వైసీపీ నేతలు డిపాజిట్లు కోల్పోయి పార్టీ అడ్రెస్ గల్లంతైందన్నారు. మళ్లీ చంద్రబాబు ఇంటికొస్తా అంటున్న జోగిరమేష్ కారు కూతలు కూస్తే తోలు తీస్తామని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర పన్నారని జనార్దన రావు స్పష్టమైన వాంగ్మూలం ఇచ్చారన్నారు. బందరు పిచ్చోడు పేర్ని నాని రాత్రులు ఆంబోతులా రంకెలు వేసి ఉదయం అదే పోలీసుస్టేషన్కు వెళ్లి గడ్డాలు పట్టుకోవటం చూశామన్నారు.కల్తీ మద్యం అంటూ కుట్రకు తెరలేపిన ఏ ఒక్కరినీ వదలమని వార్నింగ్ ఇచ్చారు.

కుట్రకు పాల్పడ్డ నిందితులు ఎక్కడ దాక్కున్నా పట్టుకొచ్చి శిక్షిస్తామన్నారు. శవరాజకీయాల్లో ఆరితేరిన జగన్ కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వంపై కుట్రలు పన్నుతూ వైసీపీ నకిలీ మద్యం అంటూ ప్రజల్ని భయపెట్టాలని చూస్తోందన్నారు. వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలపై వాస్తవాలు అన్నీ బహిర్గతం చేస్తున్నామని తతెలిపారు. ఇప్పటి వరకూ 19వేల మంది యాప్ డౌన్లోడ్ చేసుకున్నారని.. ఎక్సైజ్ విధానాన్ని ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన వ్యవస్థను గాడిలో పెట్టామని.. శాఖాపరంగా ఎవరు తప్పు చేసినా వదిలి పెట్టమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## ప్రధాని పర్యటన విజయవంతం చేద్దాం

- మోదీ సభను చరిత్రలో నిలిపేలా కర్నూలు ప్రజలు సిద్ధంగా ఉండాలి
- రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేసే మహాసభగా మారనుంది



ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ముఖ్య నేతల సమావేశంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, పొంగూరు నారాయణ, మండిపల్లి, బీసీ జనార్దన్ రెడ్డి సూర్య ప్రతినిధి, ఒంగోలు : ప్రధాని పర్యటన విజయవంతం చేద్దాం అని మంత్రులు గొట్టిపాటి రవికుమార్, పొంగూరు నారాయణ, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 16వ తేదీన కర్నూలులో జరగనున్న సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ పేరుతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను చారిత్రాత్మకంగా మార్చేందుకు ఏర్పాట్లుపై మంగళవారం సాయంత్రం కర్నూలు స్టేట్ గెస్ట్ హౌస్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలతో సమావేశం జరిగింది. సభ వేదిక, భద్రత, ప్రజా రవాణా, సమన్వయ వ్యవస్థలపై విస్తృతంగా చర్చించి, బాధ్యతలను విభజించారు.ఈ సందర్భంగా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, పొంగూరు నారాయణ, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ సభ రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా నిలవాలి. దేశ నాయకుడు వస్తున్న వేళ కర్నూలు ప్రజలు ఏకతాటిపైకి వచ్చి ఘన స్వాగతం పలకాలి.సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతుందన్నారు. ఈ సభ రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కొత్త దారిని చూపిస్తుంది అని అన్నారు. సభ విజయవంతం చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు కొత్త ఉత్సాహాన్ని నింపుదాం. కూటమి





బలం, ప్రజా శక్తి కలిసినప్పుడు మార్పు అనివార్యం అవుతుంది అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలుసభ వేదిక, భద్రత, ప్రజా రవాణా, సమన్వయ వ్యవస్థలపై విస్తృతంగా చర్చించి, బాధ్యతలను విభజించారు.ఈ సందర్భంగా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, పొంగూరు నారాయణ, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్



రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ దామచర్ల జనార్దన్ రావు, ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.


VIJAYAWADA MUNICIPAL CORPORATION (VMC)

**`E' Procurement short Tender Notice**

**No.EE-1/VMC/PD-II(Ele.)/2025-26**

**Dt. 14-10-2025**

S/d and Fixing of CC Cameras in VMC -2025 (3 Works) 2nd Call. Rs. 113.57 Lakhs. Contact: Executive Engineer PD-II(Ele.), Jawaharlal Nehru Building, Vijayawada-520001. Further details can be seen @'e'procurement market place @www.apeprocurement.gov.in. Download of bid documents starts from: 15-10-2025 at 04.00 PM. Last date/Time for receipt of Tender: 22-10-2025 upto 04.30 PM.

Sd/- for **Commissioner**



## మానవాళికి బహు ప్రయోజన కర్తలు

# నోబెల్ విజేతలు

### విశ్వంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి పురస్కారాలు
### డిసెంబర్ 10వ తేదీన నోబెల్ బహుమతుల ప్రదానం

**ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతి అవార్డులను మానవాళికి గొప్ప ప్రయోజనం చేకూర్చే వ్యక్తులకు ప్రదానం చేస్తారు. ఈ బహుమతిని స్వీడిష్ శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం 1901 నుంచి ప్రతి ఏటా ప్రదానం చేస్తున్నారు. శాంతి, సాహిత్యం, వైద్యశాస్త్రం, రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం, ఆర్థిక శాస్త్రం వంటి ఆరు కేటగిరీల్లో ఈ బహుమతిని అందజేస్తారు. ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నోబెల్ బహుమతులను ప్రకటిస్తున్నారు. వీరందరికీ డిసెంబర్ 10వ తేదీన పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. కేటగిరీ ప్రకారం, నోబెల్ బహుమతి 2025 విజేతల జాబితాను పరిశీలిద్దాం.**

నోబెల్ వెబ్సైట్లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. స్వీడన్కు చెందిన సైంటిస్ట్ ఆల్ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ప్రతీ సంవత్సరం ఈ నోబెల్ పురస్కారాలను ప్రదానం చేస్తున్నారు. 1896లో ఆల్ఫ్రెడ్ నోబెల్ మ-రణించారు. ఆయన జ్ఞపకార్థం ఆల్ఫ్రెడ్ నోబెల్ ట్రస్ట్ ద్వారా 1901 నుంచి ఈ నోబెల్ బహుమతులను ప్రకటించి అందిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మానవజాతి కోసం విశేష కృషి చేసిన వ్యక్తులు, సంస్థలను ఈ నోబెల్ పురస్కారంతో సత్కరిస్తు న్నారు. ఇక ఈ నోబెల్ పురస్కారం దక్కించుకున్న గ్రహీతలకు 11 లక్షల స్వీడిష్ క్రోనర్ (10 లక్షల డాలర్లు అంటే మన భారత కరెన్సీలో సుమారు రూ. 8.33 కోట్లు )నగదు అందుతుంది.

ఆల్ఫ్రెడ్ నోబెల్ తన ఆస్తిలో ఎక్కువ భాగాన్ని అంటే అప్పట్లోనే 31 మిలియన్ల స్వీడిష్ క్రోనర్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 29 కోట్లను సురక్షితమైన సెక్యూరిటీల్లో పెట్టుబడి పెట్టాలని వీలునామా రాశారు. దీని విలువ ఇప్పుడు 2.2 బిలియన్ స్వీడిష్ క్రోనర్లు అంటే మన కరెన్సీలో రూ. 2 వేల కోట్లకుపైనే ఉంటుంది. ఆ పెట్టుబడుల నుంచి వచ్చే ఆదాయాన్ని ఏటా ఈ నోబెల్ బహుమతులుగా ఇవ్వాలని ఆల్ఫ్రెడ్ నోబెల్ వెల్లడించారు. ఇక ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతికి 244 మంది వ్యక్తులు.. 94 సంస్థలతో సహా మొత్తం 338 నామినేషన్లు రాగా.. వెనెజులా ఎంపీ, హక్కుల కార్యకర్త మరియా కొరినా మచాడోకు అదృష్టం వరించింది.

**మెడిసిన్‌లో నోబెల్ బహుమతి విజేతలు 2025**





పరిధీయ రోగనిరోధక సహనానికి సంబంధించిన వారి ఆవిష్కరణల కారణంగా 2025 సంవత్సరానికి ఫిజియాలజీ లేదా మెడిసిన్లో నోబెల్ బహుమతి అక్టోబర్ 6న మేరీ ఇ బ్రంకో, ఫ్రెడ్ రామ్స్డెల్ మరియు షిమోన్ సకాగుచిలకు ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ పురస్కారాల ప్రకటన ప్రారంభమైంది. వీరిలో మేరీ ఇ బ్రున్కో, ఫ్రెడ్ రామ్స్డెల్.. ఇద్దరు శాస్త్రవేత్తలు అమెరికాకు చెందిన వారు కాగా.. షిమన్ సకాగుచీ జపాన్కు చెందిన శాస్త్రవేత్త. రోగనిరోధక వ్యవస్థను ఎలా అదుపులో ఉంచుతారనే దానిపై పరిశోధన చేసినందుకు ఈ ముగ్గురికీ నోబెల్ బహుమతి వరించినట్లు నోబెల్ జ్యూరీ వెల్లడించింది. ఈ ముగ్గురు చేసిన ఆవిష్కరణలు కొత్త పరిశోధన రంగానికి పునాది వేశాయని.. క్యాన్సర్ సహా ఆటో ఇమ్యూన్ వ్యాధులకు కొత్త చికిత్సలను డెవలప్ చేసేందుకు ఉపయోగపడ్డాయని తెలిపింది.

రోగనిరోధక వ్యవస్థ సమతుల్యతను కాపాడటం ద్వారా ఆటో ఇమ్యూన్ అనారోగ్యాలను నివారించడంలో నియంత్రణ టి కణాలు (ట్రెగ్స్) పోషించిన పాత్రను వారి ఆవిష్కరణలు హైలైట్ చేశాయి. ఈ ప్రభావవంతమైన పరిశోధన టైప్ 1 డయాబెటిస్, మల్టిపుల్ స్క్లెరోసిస్ మరియు రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి వ్యాధులకు కొత్త చికిత్సలకు తలుపులు తెరిచింది. స్టాక్హోమ్లోని కరోలిన్స్కా ఇన్స్టిట్యూట్లో నోబెల్ అసెంబ్లీ ఈ అవార్డును అందించింది.

## మొత్తం 6 రంగాల్లో విజేతలు



నోబెల్ బహుమతులను మొత్తం ఆరు విభాగాల్లో ప్రకటిస్తున్నారు. లమెడిసిన్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, లిటరేచర్, శాంతి, ఎకనామిక్స్ రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా అద్భుత కృషి చేసిన వారికి ఏటా ఈ బహుమతులను ప్రదానం చేస్తున్నారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి రోజున అంటే డిసెంబర్ 10వ తేదీన విజేతలకు ఈ నోబెల్ పురస్కారాలను అందజేస్తారు. నోబెల్ బహుమతులు గెలుచుకున్న వారికి పురస్కారంతోపాటు బంగారు పతకం, డిప్లొమా సర్టిఫికెట్ను కూడా అందజేస్తారు.

ఇక నోబెల్ శాంతి బహుమతి పతకాన్ని నార్వేజియన్ శిల్పి గుస్తాన్ విజెలాండఖ.. స్వీడిష్కి చెందిన ఎరిక్ లిండ్బర్గ్ సహకారంతో తయారు చేశారు. దీన్ని మొట్టమొదటిసారిగా 1902లో అవార్డు ప్రదానోత్సవానికి ఉపయోగించారు. మొదట ఈ ప తకాన్ని 23 క్యారెట్ల బంగారం తో తయారు చేసేవారు. దాని బరువు 192 గ్రాములుగా ఉండేది. కానీ ఆ తర్వాత.. 1980లో దానికి కొన్ని మార్పులు చేశారు. 18 క్యారెట్ల బంగారంతో పతకాన్ని తయారు చేయడం ప్రారంభించారు. ఇక దాని బరువును 192 గ్రాముల నుంచి 196 గ్రాములకు పెంచారు. దాని వ్యాసం 6.6 సెంటీమీటర్లుగా ఉంటుంది. ఇక ఆ పతకం ముందు భాగంలో ఆల్ఫ్రెడ్ నోబెల్ బొమ్మను చెక్కి ఉంచుతారు. ఆ బొమ్మ చుట్టూ నోబెల్ పేరు.. ఇతర వివరాలను పొందుపరుస్తారు. ఇక దాని వెనుక భాగంలో ముగ్గురు వ్యక్తులు హగ్ చేసుకుంటున్నట్లు ఉంటుంది.

**ఫిజిక్స్ లో నోబెల్ బహుమతి విజేతలు 2025**





అక్టోబర్ 7న, ఎలక్ట్రిక్ సర్క్యూట్లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్ మరియు ఎనర్జీ క్వాంటైజేషన్ను కనుగొన్నందుకు జాన్ క్లార్క్, మైఖేల్ హెచ్ డెవోరెట్ మరియు జాన్ ఎం మార్టినిస్ భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని పొందారు. వారి ప్రయోగాలు టన్నెలింగ్ మరియు వివిక్త శక్తి స్థితుల వంటి క్వాంటం ప్రభావాలను పెద్ద పరిమాణంలోని సూపర్ కండక్టింగ్ సర్క్యూట్లలో గమనించవచ్చని చూపించాయి, ఈ ఆవిష్కరణ క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం సెన్సార్లు మరియు క్వాంటం క్రిప్టోగ్రఫీ రంగాన్ని ముందుకు నడిపించింది. రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వారి పని క్వాంటం టెక్నాలజీలో కొత్త క్షితిజాలను సృష్టించిందని నొక్కి చెప్పింది.
2025 సంవత్సరానికి గాను ఫిజిక్స్లో ప్రతిభ చూపిన వారికి ఇవాళ నోబెల్ ప్రైజ్లు ప్రకటించారు. అమెరికాకు చెందిన ముగ్గురికి భౌతికశాస్త్రంలో నోబెల్ పురస్కారాలు లభించాయి. జాన్ క్లార్క్, మైఖేల్ డెవోరెట్, జాన్ ఎం.మార్టినిస్ లను ఈ ఏడాది నోబెల్ బహుమతి వరించింది. క్వాంటమ్ మెకానిక్స్ అండ్ ఎలక్ట్రిక్ సర్క్యూట్స్లో పరిశోధనలకు గాను వీరికి నోబెల్ పురస్కారం దక్కింది.

**రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి విజేతలు 2025:**





అక్టోబర్ 8న, రసాయన శాస్త్రంలో 2025 నోబెల్ బహుమతిని సుసుము కిటగావా, రిచర్డ్ రాబ్సన్ మరియు ఒమర్ ఎం యాఘి "లోహ-సేంద్రీయ చట్రాల అభివృద్ధి కోసం" పొందారు. అవార్డు గ్రహీతలు కొత్త రకమైన పరమాణు నిర్మాణాన్ని సృష్టించారు. వారు నిర్మించిన నిర్మాణాలు లోహ-సేంద్రీయ చట్రాలపై ఆధారపడి ఉంటాయి, ఇవి అణువులు వచ్చి వెళ్ళగల విస్తృత కుహరాలను కలిగి ఉంటాయి. శాస్త్రవేత్తలు ఎడారి గాలి నుండి నీటిని సేకరించడానికి, నీటి నుండి కాలుష్య కారకాలను తొలగించడానికి, కార్బన్ డయాక్సైడ్ను ట్రాప్ చేయడానికి మరియు హైడ్రోజన్ను నిల్వ చేయడానికి వాటిని ఉపయోగించారు. . వీరు కొత్తరకం మాలిక్యూలర్ ఆర్కిటెక్చర్ అభివృద్ధి చేసినట్లు తెలిపింది.
గతేడాది ముగ్గురికి ఈ అవార్డు దక్కింది. ప్రొటీన్లపై విశేష పరిశోధనలు చేసిన డేవిడ్ బేకర్, డెమిస్ హసాబిస్, జాన్ జంపర్లు ఈ పురస్కారం అందుకున్నారు. మొత్తంగా 1901-2024 మధ్యకాలంలో 116 సార్లు రసాయన శాస్త్రంలో నోబెల్ను ప్రకటించగా ఇప్పటివరకు 195 మంది దీనిని అందుకున్నారు. వీరిలో జాన్ బీ గూడ్ఎనఫ్ 97 ఏళ్ల వయసులో కెమిస్ట్రీలో పురస్కారం అందుకున్న వృద్ధుడిగా నిలువగా.. ఫ్రెడెరిక్ జొలియట్ 35ఏళ్ల వయసులో నోబెల్ అందుకున్న అతిపిన్న వయస్కుడిగా నిలిచారు. ఇక ఫ్రెడరిక్ సాంగెర్, బ్యారీ షార్ప్లెస్లు రసాయన శాస్త్రంలో రెండుసార్లు నోబెల్ అందుకోవడం విశేషం.

**2025 ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి**



ఆర్థిక శాస్త్రంలో మేటి పరిశోధనలకు అత్యున్నత గౌరవమిచ్చే నోబెల్ బహుమతుల ప్రకటనను నోబెల్ ఫౌండేషన్ ప్రకటించింది. కాగా, ప్రపంచ ఆర్థిక శాస్త్రవేత్తలందరి దృష్టి 'స్వీడిష్ రిక్స్బ్యాంక్ ప్రైజ్ ఇన్ ఎకనామిక్ సైన్సెస్ ఇన్ మెమరీ ఆఫ్ ఆల్ఫ్రెడ్ నోబెల్'పైనే ఉంది. ఆరు రంగాల్లో విశిష్టమైన సేవలందించినందుకు గాను నోబెల్ ఫౌండేషన్ ప్రకటించే నోబెల్ బహుమతుల్లో ఆర్థిక శాస్త్రంలో పొందే నోబెల్ బహుమతికి అత్యంత అరుదైన గౌరవంగా భావిస్తున్నారు.


**– బి.వి. రమణ**
**94407 40015**


## నోబెల్ శాంతి బహుమతి గ్రహీత



అక్టోబర్ 10న, 2025 నోబెల్ శాంతి బహుమతిని మరియా కొరినా మచాడో, "వెనిజులా ప్రజల ప్రజాస్వామ్య హక్కులను ప్రోత్సహించడంలో ఆమె అవిశ్రాంత కృషికి మరియు నియంతృత్వం నుండి ప్రజాస్వామ్యానికి న్యాయమైన మరియు శాంతియుత పరివర్తనను సాధించడానికి ఆమె చేసిన పోరాటానికి" అందుకున్నారు. నోబెల్ శాంతి బహుమతి పొందిన ఆమెకు ఎంత నగదు వస్తుంది, ఇతర ప్రత్యేక సదుపాయాలు ఏమి ఉ ంటాయనే విషయాలను తెలుసుకునేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్న వ్యక్తికి బంగారు మెడల్, డిప్లొమా సహా దాదాపు 1 1 మిలియన్ స్వీడిష్ క్రోనర్ (భారత కరెన్సీలో రూ. 8.5 కోట్లు) నగదు బహుమతిగా ఇస్తారు. ఈ ఏడాది నోబెల్ పతకాన్ని గుస్తావ్ విగెలాండ్ రూపొందించారు. నోబెల్ శాంతి బహుమతి నార్వే రాజధాని ఒస్లోలో ప్రదానం చేయబడుతుంది. మిగతా బహుమతులను స్వీడన్లోని స్టాక్హోమ్ లో గ్రహితలకు అందజేస్తారు. నోబెల్ శాంతి బహుమతిని ప్రపంచ శాంతి, విజ్ఞాన ప్రగతి, మానవ సంక్షేమానికి, అభివృద్ధికి అపారమైన కృషి చేసిన వారికి అందిస్తుంటారు. అందుకే ఈ ప్రైజ్ ప్రపంచవ్యాప్తంగా ప్రతిభ, మానవతా విలువల ప్రతీకగా నిలుస్తుంది.

ఈ అత్యున్నత పురస్కారం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక ప్రయత్నాలు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయనకు ఆశించిన ఫలితం దక్కలేదు. ఈ ఏడాది మొత్తం 338 మంది నోబెల్ శాంతి పురస్కారానికి నామినేట్ అవ్వగా.. నోబెల్ కమిటీ మెంబర్స్.. మరియా వైపు మొగ్గుచూపారు. నోబెల్ శాంతి బహుమతిని 1901 నుంచి 105 సార్లు ప్రకటించారు. ఇందులో 111 మంది వ్యక్తులు, 31 సంస్థలు ఇప్పటివరకు ఈ పురస్కారాన్ని అందుకున్నాయి.

## 2025 సాహిత్యంలో నోబెల్ బహుమతి గ్రహీత



ఈ సంవత్సరం, హంగేరీకి చెందిన లాస్లో క్రాస్జ్నాహోర్కైకి సాహిత్యంలో నోబెల్ బహుమతి లభించింది. ఈ అవార్డును అత్యుత్తమ పుస్తకాలు, కవితలు రాయడం ద్వారా సాహిత్యానికి గణనీయమైన కృషి చేసిన రచయితలకు ఇస్తారు. తన నవల హెర్ష్ 07769 కి 2025 సాహిత్య నోబెల్ బహుమతిని అందుకోబో తున్నారు. ఇది సమకాలీన జర్మనీ సామాజిక అశాంతిని, హింస, ఆధ్యాత్మిక సమిళితంతో రూపొందిన నవలగా గుర్తింపు లభించింది.
లాస్లో క్రాస్జ్నాహోర్కై విజయం యూరప్లోని అత్యంత ముఖ్యమైన సమకాలీన నవలా రచయితలలో అతని స్థానాన్ని సుస్థిరం చేస్తుంది. క్రాస్జ్నాహోర్కై తన 1985 తొలి చిత్రం స్టైంటాంగో (సాటాంటాంగో)తో అంతర్జాతీయ ప్రశంసలు పొందారు. ఇది కూలిపోతున్న హంగేరియన్ గ్రామంలో జీవితాన్ని ప్రతిబింబించే దిగాలుగా ఉన్నప్పటికీ సాహిత్యపరంగా ఉంటుంది. తన దశాబ్దాల కెరీర్లో తూర్పు ఆసియా తత్వశాస్త్రం, ప్రకృతి దృశ్యాల నుండి ప్రేరణ పొందారు. అశాశ్వతం, అందం, సృష్టి ఆలోచనాత్మక ఇతివృత్తాలను కలుపుతూ రచనలు సాగించారు.
2003లో ఆయన రాసిన నవల "ఎ మౌంటైన్ టు ది నార్త్, ఎ లేక్ టు ది సౌత్, పాత్స్ టు ది వెస్ట్, ఎ రివర్ టు ది ఈస్ట్" క్యోటో సమీపంలో ఆధ్యాత్మిక అన్వేషణపై ఒక సాహిత్య ధ్యానంగా మారిపోయింది. ఆ రచన తర్వాత సీయోబో దేర్ బిలో (2008), ఫైబొనాక్సీ క్రమంలో అమర్చిన పదిహేడు పరస్పరం అనుసంధానించిన కథల సంకలనం, కళాత్మక భక్తిని తెలియజేస్తుంది.
నోబెల్ ప్రైజ్ ద్వారా 11 మిలియన్ స్వీడిష్ క్రోనార్ (రూ. 10.3 కోట్లు), బంగారు పతకం, సర్టిఫికేట్ అందుతాయి. ఒకటి కంటే ఎక్కువ మంది విజేతలు గెలిస్తే, బహుమతి డబ్బును వారి మధ్య విభజించుకుంటారు. డిసెంబర్ 10న స్టాక్హోమ్లో అవార్డులను ప్రదానం చేస్తారు. నోబెల్ అకాడమీ ఇప్పటివరకు భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వైద్యం, సాహిత్యానికి బహుమతులను ప్రకటించింది



## విండీస్‌తో రెండో టెస్టులో

# భారత్ ఘన విజయం

## 7 వికెట్ల తేడాతో గెలుపు - 2-0తో సిరీస్ క్లీన్‌స్వీప్



విండీస్తో జరిగిన రెండో టెస్టులో టీమ్ఇండియా ఘన విజయం సాధించి, సిరీస్ను 2-0తో క్లీన్స్వీప్ చేసింది. కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్ సహా బ్యాట్స్మెన్లు అద్భుత ప్రదర్శన చూపించారు. అలాగే, కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా బౌలింగ్లో చెలరేగడంతో విండీస్పై ప్రభంజనం సృష్టించారు. 121 పరుగుల లక్ష్యఛేదనలో 63/1తో ఐదో రోజు ఆటను ప్రారంభించిన భారత్ మరో రెండు వికెట్లు కోల్పోయి విజయ లక్ష్యాన్ని సులభంగా చేరుకుంది. కేఎల్ రాహుల్ (58 నాటౌట్‌బీ 108 బంతుల్లో ఓవర్నైట్ స్కోరు 25) అద్భుత హాఫ్ సెంచరీతో మెరిశాడు. సాయి సుదర్శన్ (39బీ 76 బంతుల్లో %-% ఓవర్నైట్ స్కోరు 30) మంచి భాగస్వామ్యాన్ని అందించాడు. శుభ్మన్ గిల్ (13) త్వరగానే వెనుదిరిగాడు. యశస్వి జైస్వాల్ (8) నాలుగో రోజు ఔటయ్యారు. ఇక విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ రెండు, జోమెల్ వారికన్ ఒక వికెట్ తీశారు.

**తొలి ఇన్నింగ్స్లో భారత్**

అంతకుముందు తొలి ఇన్నింగ్స్లో భారత్ బ్యాటింగ్, బౌలింగ్లో అదరగొట్టింది. టాస్ నెగ్గి బ్యాటింగ్కు దిగిన టీమ్ఇండియా 518 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (175 పరుగులు), కెప్టెన్ శుభ్మన్ గిల్ (129 పరుగులు) సూపర్ సెంచరీలతో రాణించారు. జైస్వాల్ డబుల్ సెంచరీ సాధిస్తాడని అనుకుండగా, గిల్తో సమన్వయం కోల్పోయి రనౌట్గా పెవిలియన్ చేరాడు. సాయి సుదర్శన్ (87 పరుగులు), ధ్రువ్ జురెల్ (44 పరుగులు), నితీశ్ రెడ్డి (43 పరుగులు) ఆకట్టుకున్నారు. వెస్టిండీస్ బౌలర్లలో వారికన్ 3, రోస్టన్ ఛేజ్ 1 వికెట్ పడగొట్టారు. ఆ తరువాత బ్యాటింగ్కు దిగిన వెస్టిండిస్ను బౌలర్లు ముప్పు తిప్పలు పెట్టారు. కుల్దీప్ యాదవ్ (5/82), రవీంద్ర జడేజా (3/46) చెలరేగడంతో విండీస్ తొలి ఇన్నింగ్స్లో 248 పరుగులకే ఆలౌటై, ఫాలో ఆన్లో పడింది. రెండో ఇన్నింగ్స్లో మాత్రం కరేబియన్ జట్టు పోరాటాన్ని చూపించింది. జాన్ కాంప్బెల్ (115), షై హోప్ (103) సెంచరీలతో మెరిశారు. జస్టిన్ గ్రీవ్స్ (50 నాటౌట్), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) కూడా రాణించడంతో విండీస్ 390 పరుగులకే ఆలౌటైంది. ఇలా బ్యాట్స్మెన్, బౌలర్లు సమన్వయంగా రాణించడంతో టీమ్ఇండియా మరోసారి క్లీన్స్వీప్తో సిరీస్ను సొంతం చేసుకుంది.

# వెస్టిండీస్‌ను క్లీన్ స్వీప్ చేసినా..

## ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలో పెరగని భారత్




రెండు టెస్ట సిరీస్లో వెస్టిండీస్ను భారత్ క్లీన్ స్వీప్ చేసింది. మొదట అహ్మదాబాద్ టెస్టు ఇన్నింగ్స్, 140 పరుగుల తేడాతో గెలుచుకున్నారు. ఇప్పుడు ఢిల్లీ టెస్టో 7 వికెట్ల తేడాతో అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. అయితే, ఈ రెండు విజయాలు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ పాయింట్ల పట్టికలో భారత జట్టుకు ప్రయోజనం చేకూర్చలేదు. మొదటి రెండు స్థానాలకు వెలుపల ఉంది. వెస్టిండీస్తో సిరీస్ ప్రారంభానికి ముందు ఉన్న స్థితిలోనే ఉంది. కానీ, సిరీస్ తర్వాత పరిస్థితి ఏమాత్రం మారలేదు.

**డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ జట్టుకు మొండిచేయి..**

వెస్టిండీస్తో సిరీస్ ప్రారంభానికి ముందు భారత జట్టు %ఔజ% పాయింట్ల పట్టికలో మూడవ స్థానంలో ఉంది. సిరీస్ ముగిసిన తర్వాత కూడా ఆ స్థానంలోనే ఉన్నారు. విజయ శాతం ఖచ్చితంగా పెరిగింది. వెస్టిండీస్తో సిరీస్కు ముందు 46.67గా ఉన్న విజయ శాతం ఇప్పుడు సిరీస్ ముగిసిన తర్వాత 61.90కి పెరిగింది. ప్రస్తుత %ఔజ% సీజన్లో భారత జట్టు ఏడు మ్యాచ్లు ఆడి, నాలుగు గెలిచి, రెండు ఓడిపోయింది, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది.

**టాప్ 2 నుంచి బయటపడిన భారత జట్టు..**

ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ 2025-27 పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా, శ్రీలంక మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. రెండు జట్లకు భారత జట్టు కంటే మెరుగైన విజయ శాతం ఉంది. ఆస్ట్రేలియా 100 శాతం విజయ శాతం కలిగి ఉంది. శ్రీలంక 66.67 విజయ శాతంతో రెండవ స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా ఇప్పటివరకు మూడు మ్యాచ్లు ఆడి అన్నింటిలోనూ గెలిచింది. శ్రీలంక తన రెండు మ్యాచ్లలో ఒక మ్యాచ్ను గెలిచి ఒక మ్యాచ్ను డ్రా చేసుకుంది. ఆస్ట్రేలియా, శ్రీలంక మెరుగైన రికార్డు కారణంగా భారత జట్టు మొదటి రెండు స్థానాల్లో లేదు.

**WTC పాయింట్ల పట్టికలో వెస్టిండీస్ పరిస్థితి చాలా దారుణంగా..**

వెస్టిండీస్ గురించి చెప్పాలంటే ఇంకా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ పాయింట్ల పట్టికలో తమ ఖాతాను తెరవలేదు. ఇప్పటివరకు ఐదు టెస్టులు ఆడి అన్నింటిలోనూ ఓడిపోయింది. పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉంది. అదే సమయంలో, ఇంగ్లాండ్ 43.33 విజయ శాతంతో నాల్గవ స్థానంలో ఉంది.

ఐదు మ్యాచ్లలో రెండింటిలో గెలిచి, రెండింటిలో ఓడిపోయింది. అదే సమయంలో బంగ్లాదేశ్ రెండు మ్యాచ్లు ఆడకుండా ఐదవ స్థానంలో ఉంది.

## కోహ్లీ, రోహిత్ డొమెస్టిక్ టోర్నమెంట్

# ఆడాల్సిందే..

### పార్థివ్ పటేల్ అభ్యర్థన



భారత జట్టు మాజీ వికెట్ కీపర్-బ్యాట్స్మెన్ పార్థివ్ పటేల్ భారత క్రికెట్ దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు కీలకమైన సలహా ఇచ్చారు. రాబోయే అంతర్జాతీయ టోర్నమెంట్లకు తమ మ్యాచ్ ఫిట్నెస్ను కాపాడుకోవడం కోసం, వారు దేశీయ వన్డే టోర్నమెంట్ అయిన విజయ్ హజారే ట్రోఫీ ఆడాలని ఆయన కోరారు. పటేల్ ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. భారత జట్టులోని ఇద్దరు సీనియర్ స్టార్లకు నిలకడగా మ్యాచ్లు ఆడటం ఎంత ముఖ్యమో పార్థివ్ పటేల్ వివరించారు. "రెండేళ్ల సమయం చాలా ఎక్కువ, పైగా ఈ రోజుల్లో వన్డే మ్యాచ్లు కూడా పెద్దగా లేవు" అని పటేల్ అన్నారు. గతంలో ఆటగాళ్లు సంవత్సరానికి 20-25 మ్యాచ్లు ఆడేవారు కాబట్టి, ఫామ్లో ఉండటం సులభమయ్యేది. కానీ ఇప్పుడు అంతగా అవకాశాలు లేని కారణంగా, మ్యాచ్ ఫిట్గా ఉండటం ఒక కొత్త సవాలుగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు.

భారతదేశపు ప్రధాన దేశీయ వన్డే టోర్నమెంట్ అయిన విజయ్ హజారే ట్రోఫీలో ఆడటం వల్ల కోహ్లీ, రోహిత్లకు అవసరమైన కాంపిటేటివ్ రిథమ్ లభిస్తుందని పటేల్ బలంగా నమ్ముతున్నాడు. "వారు ఉదాహరణగా ఉండాలని నేను చెప్పడం లేదు. విజయ్ హజారే ట్రోఫీలో ఆడటం వారి ఆటకే సహాయపడుతుంది. లాస్టుకు దీని వల్ల భారత క్రికెట్ జట్టుకు ప్రయోజనం కలుగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. టీమిండియాలో కెప్టెన్సీ మార్పుల గురించి కూడా పార్థివ్ పటేల్ మాట్లాడారు. యువ ఆటగాడు శుభ్మన్ గిల్ అన్ని ఫార్మాట్లకు కెప్టెన్గా ఎదుగుతున్న నేపథ్యంలో కోహ్లీ, రోహిత్ వంటి సీనియర్ ఆటగాళ్లను గిల్ ఎలా నడిపిస్తాడనే ఆందోళన అవసరం లేదని పటేల్ అన్నారు. "విరాట్, రోహిత్ ఎలాంటి వ్యక్తులు అనే దానిపై నాకు ఎలాంటి సమస్య ఉంటుందని అనుకోవడం లేదు" అని పటేల్ తెలిపారు. "ఎంఎస్ ధోనీ ఆడుతున్నప్పుడే విరాట్ కెప్టెన్ అయ్యాడు, కాబట్టి కొత్త కెప్టెన్లను ప్రోత్సహించడంలో సీనియర్ల పాత్ర గురించి విరాట్కు తెలుసు. అదేవిధంగా, రోహిత్ కూడా ఇదే దశను అనుభవించాడు. భారత క్రికెట్ మంచికోసం తీసుకునే నిర్ణయాలను ఈ ఇద్దరూ పరిణతి చెందిన ఆటగాళ్లుగా అర్థం చేసుకుంటారు. వారిని మేనేజ్ చేయడానికి శుభ్మన్ శక్తిని వృథా చేయాల్సిన అవసరం లేదు." అని చెప్పారు.

ఐపీఎల్లో గుజరాత్ టైటాన్స్ జట్టుకు బ్యాటింగ్ కోచ్గా పనిచేసినప్పుడు గిల్ను దగ్గరగా చూసిన పార్థివ్ పటేల్, యువ కెప్టెన్ నాయకత్వ లక్షణాలను ప్రశంసించారు. "శుభ్మన్ బాగా రెడీ అవుతాడు, నిర్ణయాలు తీసుకోవడంలో క్లారిటీ ఉంటుంది. అతనికి యస్ ఆర్ నో అనే విధానం ఉంది. బహుశా అనే మాట ఉండదు" అని పటేల్ చెప్పారు. "అతను పరిస్థితులకు అనుగుణంగా మారతాడు. సలహాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉంటాడు %-% ఇవే ఒక కెప్టెన్లో మీరు కోరుకునే లక్షణాలు." భారత జట్టు సీనియర్లు, కొత్త నాయకత్వం మధ్య సమన్వయం సాధిస్తూ ముందుకు సాగుతున్న ఈ తరుణంలో పార్థివ్ పటేల్ సలహా చాలా విలువైనది.

## క్రికెట్ చరిత్రలో

# గొప్ప లెగ్ స్పిన్నర్ షేన్ వార్న్

### 'బాల్ ఆఫ్ ది సెంచరీ'గా వార్న్ బంతి

### నెక్స్ట 'షేన్ వార్న్' యశస్వి జైస్వాలే




దివంగత ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్ షేన్ వార్న్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తన లెగ్ స్పిన్ మాయాజాలంతో మేటి బ్యాటర్లను కూడా ఇట్టే పెవిలియన్ చేర్చిన ఘనత అతడి సొంతం. వార్న్ లెగ్ స్పిన్ బౌలింగ్ను తిరిగి ప్రాచుర్యంలోకి తెచ్చాడనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. బంతిని అద్భుతంగా తిప్పగలడు, అతడి బంతి గమనాన్ని ఊహించడం కష్టతరం అని ఎందరో పేర్కొన్నారు. 1993లో మైక్ గాటింగ్ను బౌల్డ్ చేసిన బంతి 'బాల్ ఆఫ్ ది సెంచరీ'గా ఉండడం అతడి బౌలింగ్ నైపుణ్యానికి ఒక ఉదాహరణ. టెస్టుల్లో అత్యధిక వికెట్స్ (708) పడగొట్టిన రెండో బౌలర్గా రికార్డుల్లో ఉన్నాడు.

క్రికెట్ చరిత్రలో గొప్ప లెగ్ స్పిన్నర్లలో ఒకరిగా పేరుగాంచిన షేన్ వార్న్ బౌలింగ్ యాక్షన్ చాలా బిన్నంగా ఉంటుంది. అలాంటి యాక్షన్ను ఇప్పటివరకు ఎవరూ వేయలేదు. టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ దాదాపుగా వార్న్ లాగే బౌలింగ్ చేస్తున్నాడు. యశస్వి బౌలింగ్ తీరు వార్న్ యాక్షన్ను పోలి ఉంటుంది. యశస్వి గతంలో టెస్ట్, టీ20 అంతర్జాతీయ మ్యాచ్లలో భారతదేశం తరపున బౌలింగ్ చేశాడు. తాజాగా న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో వెస్టిండీస్తో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్లో యశస్వి బౌలింగ్ చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్ సందర్భంగా యశస్వి జైస్వాల్ బౌలింగ్ చేశాడు. 49వ ఓవర్ బౌలింగ్ చేసి మూడు రన్స్ ఇచ్చాడు. ఆ సమయంలో జాన్ కాంప్బెల్, షాయ్ హోప్ క్రీజులో ఉన్నారు. యశస్వి బౌలింగ్ వీడియో నెట్టింట వైరల్ కాగా.. ఫాన్స్ లైకుల, కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. నెక్ట్స షేన్ వార్న్ యశస్వి జైస్వాలే, యశస్వి బౌలింగ్ యాక్షన్ షేన్ వార్న్ లాగే ఉంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కుడిచేతి వాటం లెగ్ బ్రేక్ బౌలర్ అయిన యశస్వి లిస్ట్ ఎలో 7 వికెట్లు పడగొట్టాడు. ఇక రెండో టెస్టులో భారత్ విజయం సాధించింది.

# సూర్య సినిమా

## 'తెలుసు కదా'లో నా క్యారెక్టర్ షాకింగ్‌గా ఉంటుంది

మిరాయ్ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్-ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తెలుసు కదా అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**నీరజ ఈ కథ ఎప్పుడు చెప్పారు?**

ఏడాదిన్నర క్రితమే చెప్పారు. నాకు చాలా నచ్చింది. చాలా ఎక్సైట్ అయ్యాను. అయితే క్యారెక్టరైజేషన్ మీద ఇంకా వర్క్ చేద్దాము అని చెప్పాను. టిల్లు స్క్వేర్ చేసిన తర్వాత అనుకుంటున్న సినిమా కాబట్టి క్యారెక్టరైజేషన్ స్ట్రాంగ్‌గా వుండాలని భావించాం. క్యారెక్టరైజేషన్ చాలా సినిమాలు ముందుకు తీసుకెళ్తుంది. అలా స్టోరీ లాక్ చేసుకున్న తర్వాత అనౌన్స్ చేసాము.

**తెలుసు కదాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో నా క్యారెక్టర్ చాలా స్ట్రాంగ్‌గా ఉండబోతుంది. కచ్చితంగా ఆడియన్స్ ని షాక్ చేస్తుందని నమ్ముతున్నాను. ఇందులో మంచి హ్యూమర్ కూడా ఉంటుంది. ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత సినిమా మీద అద్భుతమైన బజ్ వచ్చింది. మేమేదైతే చూసి ఎక్సైట్ అయ్యామో ఆడియన్స్ కూడా ఎక్సయిట్ అవుతారని నమ్ముతున్నాను. ఇందులో వరుణ్ క్యారెక్టర్ ఒక ఎక్స్పీరియన్స్‌ని క్రియేట్ చేస్తుంది. తను మామూలుగా ఉన్నప్పటికీ తన ఆలోచనలు చాలా రాడికల్ గా ఉంటాయి. ఖచ్చితంగా ఆడియన్స్ కి ఆ క్యారెక్టర్ చాలా కొత్త ఎక్స్పీరియన్స్ ఇస్తుందని నమ్మకం ఉంది.

**ట్రైలర్ చూసిన తర్వాత బోల్డ్ కంటెంట్ అనిపించింది. సినిమా ఎలా ఉండబోతుంది?**

ఇది ఒరిజినల్ ఫిల్మ్. ఇందులో మీరు 80% కొత్త సీన్స్ ఉంటాయి. ఇంతకుముందు చూసిన సీన్స్ లాగ ఉండవు. లవ్ స్టోరీ లవ్ మ్యారేజ్ ఫ్యామిలీ రిలేషన్ షిప్ గురించి డిస్కషన్ ఉంటుంది. కానీ ప్రతి సీను చాలా కొత్తగా ఉంటుంది. నీరజ గారు చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్స్ తో వచ్చారు. రాశి శ్రీనిధి క్యారెక్టర్స్ స్ట్రాంగ్ ఉంటాయి. వాళ్ళకి మించిన స్ట్రాంగ్ క్యారెక్టర్ హీరో.ది చాలా న్యూ ఫిలిం. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత దీనికంటూ ఒక జానెర్ ఏర్పడుతుందని అనిపిస్తుంది. నీరజ ఐడియా చాలా కొత్తగా ఉంది. నాకు నచ్చింది. అయితే క్యారెక్టర్ కుదిరితేనే షూటింగ్ కి వస్తానని తనకు ముందుగానే చెప్పాను. అలాంటి క్యారెక్టర్ కుదిరిన తర్వాతే షూట్ స్టార్ట్ చేశాము. ఈ క్యారెక్టర్ ఒక ఎడ్జ్ మీద ఉంటుంది. సినిమాలో లవ్, లైఫ్ గురించి డైలాగ్స్ చాలా హార్డ్ హిట్టింగ్‌గా వుంటాయి.

**ట్రైలర్‌లో ఉన్న కంటెంట్ సినిమాలో ఉండదని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది?**

ట్రైలర్ లో ఉన్న ప్రతి సీన్ సినిమాలో ఉంటుంది. ట్రైలర్ లో చివర్లో వైవా హర్ష సీన్ తప్పితే మిగతా అన్ని సీన్లు సినిమాలో వుంటాయి.

**టిల్లు సక్సెస్ అంచనాలు పెరిగాయి కదా.. అంచనాలు అందుకోవడానికి అందుకే క్యారెక్టర్జేషన్ మీద ఎక్కువ వర్క్ చేయాల్సి వచ్చిందా?**

నాకే నా మీద ఎక్కువ ఎక్స్పెక్టేషన్ ఉంది. ఏ సినిమా చేసిన అందుకే చివరి క్షణం వరకు వదలకుండా కూర్చుంటాను, ఒక క్రేజీ క్యారెక్టర్ చేస్తున్నామని మనకి అనిపించాలి కదా. ఇప్పుడు డిటిఎస్ చూసి వచ్చిన తర్వాత చాలా ఎక్సట్ అవుతున్నా. ఇదే ఆడియన్స్ కూడా ఫీల్ అవుతారని భావిస్తాను.

**ఈ సినిమాలో ఒక యూనిక్ పాయింట్ ఉందని డైరెక్ట్ గా చెప్పారు మీరు ఒప్పుకోవడానికి కారణం కూడా అదేనా?**

అవునండి. తను చెప్పిన కథ లో ఒక యూనిక్ నెస్ ఉంది. తనకి తొలి రోజు నుంచి అదే విషయం చెప్పాను. కథ చాలా బాగుంది. దానికి తగ్గట్టు క్యారెక్టర్జేషన్ డెవలప్ అయితేనే చేద్దామని చెప్పాను. అలాంటి యూనిక్ క్యారెక్టర్ ఇందులో కుదిరింది.

## రానా దగ్గుపాటి విడుదల చేసిన బైసన్ ట్రైలర్

నీలం స్టూడియోస్, అప్లాజ్ ఎంటర్టైన్మెంట్ నిర్మాణంలో, ప్రముఖ దర్శకుడు పా రంజిత్ సమర్పణలో మారి సెల్వరాజ్ దర్శకుడుగా ధృవ్ విక్రమ్ హీరోగా నటిస్తున్న చిత్రం బైసన్. ఈ చిత్రాన్ని అక్టోబర్ 24న జగదంబే ఫిలిమ్స్ ప్రొడ్యూసర్ బాలాజీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ ను హీరో దగ్గుబాటి రానా రిలీజ్ చేసి టీమ్ కు బెస్ట్ విషెస్ అందించారు. 1990 బ్యాక్ డ్రాప్ పీరియాడిక్ నేపథ్యంలో కబడ్డీ ఆట కథాంశంతో వచ్చిన ఈ ట్రైలర్ రా అండ్ రస్టిక్‌గా ఇంట్రెస్టింగ్‌గా సాగింది. తమ గ్రామంలో ముందు కబడ్డీ పిచ్చి పుట్టాకే మనిషి పుడతాడు అని కాన్సెప్ట్ ను తెలియజేసేలా ఉంది ట్రైలర్. ఓ వైపు ఆట కోసం తను కన్న కల, మరోవైపు తీరని పగతో పాటు తండ్రీ కొడుకుల రిలేషన్ తో సాగిన ట్రైలర్ ఆకట్టుకుంది. అలాగే రాజకీయ పరమైన అంశాలు, కుటుంబాల



ఎమోషన్ వంటి అన్ని రకాల ఎలిమెంట్స్‌తో కంప్లీట్ యాక్షన్ డ్రామా గా ట్రైలర్ ను కట్ చేశారు . ఫస్ట్ షాట్ లో ఆంబోతు పుర్రెను చూపించడం, చివరిలో అదే పుర్రెను హీరో తండ్రి నీళ్లలో పడేయడం వంటి సీన్స్ సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేశాయి. ఒకప్పుడు తన కొడుకు కలలకు వ్యతిరేకంగా ఉన్న తండ్రి తర్వాత అతడిని విజయ శిఖరాలకు తీసుకెళ్లేలా ప్రోత్సహించే సీన్ హృదయానికి హత్తుకునేలా ఉంది. రియలిస్టిక్ విజువల్స్, అదిరిపోయే బ్యాగ్రౌండ్ మ్యూజిక్ తో పాటు హృదయన్ని హత్తుకునేలా ఉన్న ఎమోషన్ సీన్స్‌తో సాగిన ఈ ట్రైలర్ ధృవ్ కెరీర్లో మరో మైలు రాయిగా నిలుస్తుంది. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్‌తో లవ్ ట్రాక్ ఆకట్టుకుంది. మరో హీరోయిన్‌గా రెజిషా విజయన్ ఇంపార్టెంట్ రోల్ లో కనిపించింది. పశుపతి, కలైయరసన్, హరికృష్ణన్, అళగమ్ పెరుమాళ్, అరువి మదన్ ప్రధాన పాత్రలు పోషించారు. సమీర్ నాయర్, దీపక్ సెగల్, పా రంజిత్, అదితి ఆనంద్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి నివాస్ కే ప్రసన్న సంగీత దర్శకుడుగా వ్యవహరిస్తున్నారు. ట్రైలర్ రిలీజ్ సందర్భంగా జగదాంబే ఫిలిమ్స్ ప్రొడ్యూసర్ బాలాజీ మాట్లాడుతూ.."ఈ చిత్ర ట్రైలర్ ఆసక్తికరంగా ఉంటూనే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో అందర్నీ ఆకట్టుకుంటుంది. ఈ ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వస్తుంది. ధృవ్ తనదైన యాక్షన్ పర్ఫామెన్స్ తో ఆకట్టుకున్నారు. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ సినిమాలకు తెలుగులో మంచి ఆదరణ దక్కుతుంది. అలాగే ఇప్పుడు కబడ్డీ బ్యాక్ గ్రౌండ్ లో రాబోతున్న ఈ సినిమా కూడా తెలుగులో మంచి విజయాన్ని అందుకుంటుందని నమ్ముతున్నా. ఈ చిత్రాన్ని నాకు తెలుగులో విడుదల చేసే అవకాశాన్నిచ్చిన నీలం స్టూడియోస్, అప్లాజ్ ఎంటర్టైన్మెంట్ సంస్థలకు ధన్యవాదాలు" అని అన్నారు.

## 'మన శంకరవరప్రసాద్ గారు' నుంచి మీసాల పిల్ల

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు ఫస్ట్ సింగిల్ ప్రోమోకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ వీడియో రికార్డ్ వ్యూస్‌ను సాధించింది, ఇప్పటికే లెక్కలేనన్ని ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ తో సంచలనం సృష్టించింది. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నయనతార కథానాయిక. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను శ్రీమతి అర్చన గర్వంగా సమర్పిస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మీసాల పిల్ల లిరికల్ వీడియో విడుదలైంది. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ ట్రాక్ పవర్ ఫుల్ ఎలక్ట్రానిక్ బీట్స్, పంచ్ బాస్ లైన్స్, మెలోడీలతో అదిరిపో యింది. భాస్కరభట్ల సాహిత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉదిత్ నారాయణ్ చాలా కాలం తర్వాత మెగాస్టార్ సినిమా కోసం పాడటానికి తిరిగి రావడం బిగ్గెస్ట్ హైలైట్‌లలో ఒకటి. నోస్టాల్జిక్ వాయిస్ మరింత వైబ్ యాడ్ చేసింది. శ్వేతా మోహన్ వోకల్స్ మరింత బ్యూటీని యాడ్ చేసింది. చిరంజీవి చార్మింగ్, స్టైలిష్ సూట్‌లో కనిపిస్తూ తన ట్రేడ్‌మార్క్ మెగా గ్రేస్‌ను స్టైలిష్ డ్యాన్స్ మూవ్స్‌తో అదరగొట్టారు. విజయ్ పోలాకి అందించిన కొరియోగ్రఫీ ఫ్యాన్స్‌కు విజువల్ ట్రీట్‌లా మారింది. చిరంజీవి వింటేజ్ డ్యాన్స్ స్టైల్ ప్రేక్షకులుని అద్భుతంగా అలరించ్చింది. నయనతార అందమైన చీరలో మెరిసింది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ మ్యాజికల్ గా వుంది. మ్యూజిక్ కంపోజిషన్, లిరిక్స్, కొరియోగ్రఫీ, లీడ్ పెయిర్ కెమిస్ట్రీ.. ఇవన్నీ కలిసి కలర్ ఫుల్ సెట్‌ల మధ్య అద్భుతమైన వైబ్ క్రియేట్ చేశాయి. మీసాల పిల్ల పాట ఇన్‌స్టంట్ చార్ట్‌బస్టర్‌గా నిలుస్తోంది.'మన శంకర వర ప్రసాద్ గారు' చిత్రానికి స్ట్రాంగ్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా, తమ్మిరాజు ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ సహ రచయితలు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా పనిచేస్తున్నారు.



## 'మిత్ర మండలి'ని మైండ్‌తో కాకుండా హార్ట్‌తో చూడండి- శ్రీ విష్ణు

బడ్డీ కామెడీగా ఆద్యంతం నవ్వించేలా బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీలో ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమాకు విజయేందర్ దర్శకత్వం వహించారు. బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, సత్య, విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, విటివి గణేష్ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని అక్టోబర్ 16న విడుదల చేస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఇక రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న క్రమంలో సోమవారం (అక్టోబర్



13) నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ హీరో శ్రీ విష్ణు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. శ్రీ విష్ణు మాట్లాడుతూలి .. "తిప్పరామీసం' టైంలో విజయ్ ఏడీగా పని చేశారు. 'మిత్ర మండలి' పెద్ద హిట్ అవుతుంది. విజయ్ కోసం ఫ్రెండ్స్ అందరూ ఇలా వచ్చి సపోర్ట్ చేయడం ఆనందంగా ఉంది. రాగ్ మయూర్, విష్ణు, ప్రసాద్ ఇలా అందరూ నాకు ఇష్టం. ప్రియదర్శి ఎప్పుడూ ఎనర్జీగానే ఉంటాడు. ఆయన మంచి కథల్ని ఎంచుకుంటూ ఉంటాడు. ఇలానే ఎప్పుడూ మంచి కథలు, సినిమాల్ని చేస్తూ వెళ్లాలి. నిహారిక రీల్స్ నేను చూస్తుండేవాడిని. తెలుగులో ఆమె ఇంకా ఎన్నో చిత్రాలు చేయాలి. ఈ చిత్రంలో పాటలు బాగున్నాయి. నిర్మాతలైన కళ్యాణ్, భాను, సోము, విజేందర్ అందరూ కూడా నాకు స్నేహితులు. బన్నీ వాస్ గారు నెలకి ఒక సూపర్ హిట్ మూవీని అందిస్తున్నారు. ఆయన ఉన్నారంటే సినిమా హిట్ గ్యారెంటీ. అంత నమ్మకంగా ఉన్నారు కాబట్టే అక్టోబర్ 15న ప్రీమియర్లు వేస్తున్నారు. ఈ మూవీని మైండ్‌తో కాకుండా, మనసుతో చూడండి. అందరినీ నవ్విస్తుంది. నేను ఈ చిత్రాన్ని చూశాను. చాలా సీక్వెన్స్‌లు అదిరిపోయాయి. 'మిత్ర మండలి' ఫుల్లుగా ఎంటర్టైన్ చేసి థియేటర్ నుంచి బయటకు పంపించేస్తుంది' అని అన్నారు.

## ఆర్యన్ నుంచి ఐయామ్ ది గాయ్

తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడైన హీరో విష్ణు విశాల్, విష్ణు విశాల్ స్టూడియోస్, శుభ్ర %ద% ఆర్యన్ రమేష్‌లతో కలిసి నిర్మించిన 'ఆర్యన్' అనే గ్రిప్పింగ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ తో వస్తున్నారు. ఈ చిత్రానికి ప్రవీణ్ కె దర్శకత్వం వహించారు. మేకర్స్ ఇటీవల టీజర్ ను విడుదల చేశారు. దీనికి అద్భుతమైన స్పందన వచ్చింది. మేకర్స్ ఐయామ్ ది గాయ్ సాంగ్ రిలీజ్ చేశారు. జిబ్రాన్ స్వరపరిచిన ఈ పాటనకు సామ్రాట్ సాహిత్యం అందించారు. జిబ్రాన్, శ్రీకాంత్ హరిహరన్ అద్భుతంగా పాడారు. ఈ సాంగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.



ఆర్యన్ చిత్రం అక్టోబర్ 31న విడుదల కానుంది. హీరో నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి ఈ చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా విడుదల చేయనున్నారు. అనేక బ్లాక్ బస్టర్లను అందించిన ప్రొడక్షన్ , డిస్ట్రిబ్యూషన్ బ్యానర్ మద్దతుతో ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్ గా విడుదల కానుంది. శ్రేష్ఠ్ మూవీస్ గతంలో విక్రమ్, అమరన్, థగ్ లైఫ్ వంటి చిత్రాలను విడుదల చేశారు. సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో విష్ణు విశాల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. సాయి రోనక్, తారక్ పొన్నప్ప, మాల పార్వతి, అవినాష్, అభిషేక్ జోసెఫ్ జార్జ్ సహాయక పాత్రల్లో నటిస్తున్నారు.

## "కె-ర్యాంప్" అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "కె-ర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేశ్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. "కె-ర్యాంప్" సిని మాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ రోజు జరిగిన



ఇంటర్వ్యూలో ఈ సినిమాలోని హైలైట్స్ తెలిపారు ప్రొడ్యూసర్స్ రాజేశ్ దండ, శివ బొమ్మకు.

**ప్రొడ్యూసర్ రాజేశ్ దండ మాట్లాడుతూ....**

కిరణ్ అబ్బవరంతో నేను ఒక సినిమా చేయాలి. రూల్స్ రంజన్ తర్వాత మా కాంబోలో ఒక సినిమా చేయాలని నిర్ణయించాం. దర్శకుడు జైన్స్ నాని కిరణ్ గారితో ఏడాదిన్నరగా ట్రావెల్ చేస్తున్నారు. ఆయన చెప్పిన కథ నచ్చి నా దగ్గరకు పంపించారు. కథ వినగానే నాకూ నచ్చింది. ఇందులో హీరో పాత్ర పేరు కుమార్. ఆ క్యారెక్టరైజేషన్ ఆకట్టుకుంది. ముందుగా ఈ చిత్రానికి కుమార్ ర్యాంప్ అనే టైటిల్ అనుకున్నాం. అయితే అది కాస్త లెంగ్తీగా ఉందని "కె-ర్యాంప్" అని పెట్టాం. "కె-ర్యాంప్" అనే టైటిల్ కొందరికి బూతులా అనిపించవచ్చు. అది వారి దృష్టి కోణం. కుమార్ అనే పేరున్న హీరో క్యారెక్టరైజేషన్ నేపథ్యంగా "కె-ర్యాంప్" అని పెట్టాం. కిరణ్ గారి గత సినిమా క సినిమా కూడా కె అనే అక్షరంతో ఉంది కాబట్టి అది కూడా సెంటిమెంట్‌గా భావించాం.

## సురేశ్ ప్రొడక్షన్స్ నుంచి గోదావరి సిరీస్ "ఆనందలహరి"



సురేశ్ ప్రొడక్షన్స్ మినీ సగర్వంగా ప్రజెంట్ చేస్తున్న "ఆనందలహరి" తూర్పు, పశ్చిమ గోదావరి నేపథ్యంలో సాగే హార్ట్ టచ్చింగ్ ఫ్యామిలీ రొమాంటిక్ కామెడీ. ప్రేమ, నవ్వులు కలిపిన ఈ సిరీస్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించబోతోంది. ఈ సిరీస్‌ను 13వ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత సాయి వనపల్లి రచన, దర్శకత్వం వహించగా, ప్రవీణ్ ధర్మపురి నిర్మించారు. ఈ అద్భుతమైన ప్రాజెక్ట్ ని విజనరీ సురేశ్ దగ్గుబాటి బ్యానర్‌పై సమర్పిస్తున్నారు. ఎస్.పి.మినీ ద్వారా యువ దర్శకులు, రచయితలు, టెక్నీషియన్లకు తమ కథలు, ఆలోచనలను అత్యుత్తమ నాణ్యతతో రూపొందించడానికి అవకాశం కల్పించడం సురేశ్ బాబు లక్ష్యం. రామానాయుడు స్టూడియోస్ లో ఆధునిక సదుపాయాలతో ఈ కలను నిజం చేస్తోంది ఎస్.పి.మినీ. ఆనందలహరిలో అభిషేక్ బొడ్డేపల్లి, బ్రమరాంబికా టుటిక ప్రధాన పాత్రల్లో నటించారు, జాయ్ సోలమన్ సంగీతాన్ని అందించారు. ఈ ట్రైలర్ ఇప్పటికే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది.

## "అరి" కు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది



ఆర్వీ సినిమాస్ పతాకంపై రామిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ( ఆర్ వీ రెడ్డి ) సమర్పణలో శ్రీనివాస్ రామిరెడ్డి, డి, శేషురెడ్డి మారంరెడ్డి, డా. తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, బీరం సుధాకర్ రెడ్డి నిర్మించిన సినిమా "అరి". లింగ గుణపనేని కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. వినోద్ వర్మ, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటించారు. "పేపర్ బాయ్" చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది. "అరి" సినిమా ఏషియన్ సురేష్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ నెల 10వ తేదీన వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చి ప్రేక్షాకదరణతో మంచి వసూళ్లు సాధిస్తోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ రామానాయుడు స్టుడియోలో సినిమా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు జయశంకర్ మాట్లాడుతూ – "అరి" సినిమాను సక్సెస్ చేసిన ప్రేక్షకులకు, మంచి రివ్యూస్, రేటింగ్స్ ఇచ్చిన మీడియా వారికి థ్యాంక్స్. మూవీకి స్లోగా ఓపెనింగ్స్ వచ్చి పికప్ అవుతుందని ముందే అనుకున్నాం. అయితే రెండో రోజునే శ్రీకాంత్ అయ్యంగార్ ఇష్యూ వల్ల మా సినిమా పోస్టర్స్‌ను థియేటర్స్ దగ్గర చించివేయడం చూసి బాధగా అనిపించింది. ఎంతో కష్టపడి చేసిన సినిమాకు ఇలా జరుగుతుందేంటని ఇబ్బందిపడ్డాం. ఆ తర్వాత ఆ వివాదం సద్దుమణిగింది. థర్డ్ డే నుంచి అరి సినిమా థియేటర్స్ లో ప్రేక్షకుల సందడి కనిపించింది. అరిషడ్వర్గాల గురించి ఎంతోమంది గొప్పవాళ్లు చెబుతూ వచ్చారు గానీ వాటికి పరిష్కారం చూపించలేదు. ఈ ఆలోచనతోనే అరి చిత్రాన్ని రూపొందించాను.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044